జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

కృష్ణ | బుధవారం 9 సెప్టెంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :237 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఉత్తరాంధ్రలో వైఎస్సార్సీపీకి
# బిగ్‌షాక్



- టీడీపీలో చేరిన బొత్స మేనల్లుడు
- వైఎస్సార్సీపీకి బొత్స మేనల్లుడు చిన్న శ్రీను రాజీనామా
- రాజీనామా లేఖను జగన్‌కు పంపిన చిన్న శ్రీను
- చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన బొత్స మేనల్లుడు చిన్న శ్రీను

**అమరావతి**

స్థానిక ఎన్నికల ముందు ఉత్తరాంధ్రలో వైఎస్సార్సీపీకి బిగ్ షాక్ తగిలింది. మాజీ మంత్రి, శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మేనల్లుడు, విజయనగరం జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్?మోహన్ రెడ్డికి పంపారు. విజయనగరం జడ్పీ ఛైర్మన్, భీమిలి పార్టీ ఇంఛార్జ్?గానూ చిన్న శ్రీను పనిచేస్తున్నారు. వైఎస్సార్సీపీ సభ్యత్వంతో పాటు విజయనగరం జిల్లా అధ్యక్ష పదవి, భీమిలి ఇంఛార్జ్? పదవికీ స్వస్తి పలుకుతున్నట్లు ప్రకటించారు. అనంతరం చిన్న శ్రీను టీడీపీ చేరారు. పార్టీ అధినేత, - మిగతా3లో



## నా వడోదరా
# అద్భుతం

- ప్రధాని మోదీ భావోద్వేగం
- వడోదరా ప్రజలు చేపట్టిన స్వచ్ఛతా కార్యక్రమంపై ప్రధాని ప్రశంసలు
- అలకపాన్పు ఎక్కిన మేనమామకు ఇప్పుడు పని దొరికింది
- విపక్షాలపై మోదీ సెటైర్లు
- వడోదరలో రూ.35 వేల కోట్లకుపైగా ప్రాజెక్టులకు శ్రీకారం
- 2,800 కి.మీ. డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ పూర్తి
- 250కుపైగా ట్రక్కుల సరుకును ఒకే రైలులో తరలించిన ఘనత
- స్వచ్ఛతను పండగల స్ఫూర్తితో కొనసాగించాలని ప్రజలకు పిలుపు

## అభివృద్ధితో ఓటు బ్యాంక్‌ను
# పెంచుకుందాం

- మంగళగిరిలో రెండవ రోజు టీడీపీ నాయకత్వ సదస్సు
- అభివృద్ధి ద్వారానే ఓటు బ్యాంకు పెంచుకోవాలని చంద్రబాబు పిలుపు
- రాబోయే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులన్న సీఎం
- ఎల్‌నినో దెబ్బకు రాష్ట్రంలో నీటి సంక్షోభం ముంచుకొస్తోంది
- అప్రమత్తంగా ఉండి పరిస్థితిని సమర్థంగా ఎదుర్కోవాలి
- గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాలను టీం స్పిరిట్‌తో ఆధార సహితంగా తిప్పికొట్టాలి



**అమరావతి**

అభివృద్ధి ద్వారా ఓటు బ్యాంక్‌ను పెంచుకుందామని, ఓటేయని వారినీ మెప్పిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సక్సెస్ స్టోరీలు సృష్టించి ప్రతీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాలను టీం స్పిరిట్‌తో ఆధార సహితంగా తిప్పికొట్టాలని పార్టీ నేతలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. మంగళగిరి టీడీపీ కార్యాలయంలో నాయకత్వ సదస్సులో రెండోరోజు సుస్థిరాభివృద్ధిపై చర్చించారు. రాష్ట్ర స్థూల అభివృద్ధితో నియోజకవర్గాల అభివృద్ధిని అనుసంధానం చేసి ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెంచాలని నేతలకు చంద్రబాబు సూచించారు. వచ్చే మూడేళ్లలో రూ.35,000ల కోట్లతో 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు. - మిగతా3లో

## వాయు కాలుష్యంపై కేంద్రం సర్వే..



- లక్నో టాప్, హైదరాబాద్ 19, విశాఖ 21
- స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2026 ర్యాంకుల్లో లక్నోకు అగ్రస్థానం
- 10 లక్షల జనాభా నగరాల కేటగిరీలో ఢిల్లీకి 21వ ర్యాంక్
- విశాఖతో కలిసి 21వ ర్యాంక్ పంచుకున్న దేశ రాజధాని నగరం
- గాలి నాణ్యతతో కాకుండా కాలుష్య నియంత్రణ చర్యల ఆధారంగా ఈ ర్యాంకులు
- హైదరాబాద్‌కు 19వ స్థానం, ముంబైకి 28వ ర్యాంక్

## బ్రిక్స్ సదస్సు వేళ ప్రధాని మోదీ, పుతిన్ భేటీ



- ద్వైపాక్షిక వాణిజ్యం, రక్షణ, ఆర్థిక సహకారంపై చర్చ!
- సెప్టెంబర్ 11న భేటీ కానున్న మోదీ, పుతిన్
- అజెండాలో ఎస్‌యూ-57 విమానాల డీల్
- వెల్లడించిన క్రెమ్లిన్ అధికార ప్రతినిధి



## వచ్చే ఏడాదే బుల్లెట్ రైలు పరుగులు

- రైల్వే మంత్రి కీలక ప్రకటన
- వచ్చే ఏడాది మే, జూన్‌లో బుల్లెట్ రైలు ట్రయల్స్
- 2 నుంచి 4 నెలల తర్వాత అధికారికంగా ప్రారంభం
- తొలి బాడీ ఫ్రేమ్ ఇప్పటికే సిద్ధమైందన్న అశ్వినీ వైష్ణవ్
- సూరత్-వాపి మార్గం డిసెంబరులో పూర్తయ్యే అవకాశం
- గంటన్నరలో ముంబై నుంచి వడోదరకు

## 13 రంగాలతో ఇండస్ట్రియల్
# కారిడార్లు



- అమరావతి అభివృద్ధికి సీఆర్డీఏ కీలక అడుగులు
- ఆ ప్రాంతాల్లో డెవలప్‌మెంట్ కారిడార్లు
- బాహ్య, అంతర వలయ రహదారుల మధ్య అభివృద్ధికి ప్రణాళికలు
- తాడికొండ, తుళ్లూరు, అమరావతి మండలాల్లో వేగవంతమైన భూసమీకరణ
- ఐఆర్‌ఆర్‌కు 26 రాజధాని గ్రిడ్ రోడ్ల అనుసంధానం

**అమరావతి**

ప్రజా రాజధాని అమరావతి అభివృద్ధిని పరుగులు పెట్టించే దిశగా సీఆర్డీఏ కీలక అడుగులు వేస్తోంది. బాహ్య వలయ రహదారి, అంతర వలయ రహదారి, రైల్వే లైన్ మధ్య ఉన్న ప్రాంతాన్ని 'అభివృద్ధి కారిడార్లు'గా తీర్చిదిద్దేందుకు బృహత్తర ప్రణాళికలు రూపొందిస్తోంది. ఐఆర్ఆర్, రైల్వే లైన్ లోపల ఉన్న రాజధాని సరిహద్దు ప్రాంతం వరకు భూసమీకరణ ద్వారా భూములను సేకరిస్తోంది. ఐఆర్ఆర్‌కు రాజధాని గ్రిడ్ రోడ్లను అనుసంధానించడం ద్వారా రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేయనుంది. సీఆర్డీఏ రెండో విడతలో భాగంగా భూసమీకరణ ప్రక్రియను వేగవంతం చేసింది. - మిగతా3లో

## అరాచకాలను అరికట్టేందుకు అమిత్ షా శాఖ ఏం చేస్తోంది?

- దిల్లీలో మణిపురి సంగీతకారుడి కొట్టిచంపిన ఘటనపై రాహుల్‌గాంధీ స్పందన
- ఈశాన్య రాష్ట్రాల ప్రజలకు దిల్లీలో భద్రత ఉందా అంటూ ప్రశ్న
- కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, దిల్లీ పోలీసుల తీరుపై విమర్శలు



## సెప్టెంబర్‌లోనూ వర్షాల లోటే

- సెప్టెంబర్‌లో దక్షిణ ద్వీపకల్పంలో వర్షాల పరిస్థితి బలహీనంగానే ఉండే అవకాశం
- ఏపీలో 45 శాతం, కేరళలో 24 శాతం వర్షపాతం లోటు
- తెలంగాణలో 8 నుంచి 10 వరకు అక్కడక్కడా వర్షాలు



## అమరావతికి
# పెట్టుబడుల వెల్లువ

- క్వాంటమ్ నుంచి సౌర విద్యుత్ వరకు - అమరావతికి భారీ పెట్టుబడుల వెల్లువ
- అమరావతి క్వాంటమ్ వ్యాలీలో పెట్టుబడులు పెట్టడానికి తరలివస్తున్న కంపెనీలు
- సృష్టి క్వాంటమ్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 2,700 కోట్ల పెట్టుబడి



**అమరావతి**

అమరావతి క్వాంటమ్ వ్యాలీలో పెట్టుబడులు పెట్టడానికి కంపెనీలు తరలివస్తున్నాయి. సృష్టి క్వాంటమ్ ప్రైవేట్ లిమిటెడ్, రూ. 2,700 కోట్ల పెట్టుబడితో అమరావతి క్వాంటమ్ వ్యాలీలో క్వాంటమ్ కంప్యూటింగ్ హార్డ్‌వేర్ కోసం ఒక డీప్-టెక్ పరిశోధన, అభివృద్ధి, అధునాతన తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ఒక ప్రతిపాదనను సమర్పించింది. దీని ద్వారా 3 వేల మందికి ఉపాధి లభిస్తుందని ఆ కంపెనీ పేర్కొంది. దీంతో పాటు విద్యుత్, ఐటీ, క్వాంటమ్, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, వాణిజ్య శాఖల ద్వారా అందిన రూ.22,351.15 కోట్ల పెట్టుబడుల - మిగతా3లో

# నా వడోదరా అద్భుతం

అభివృద్ధి పనులను ప్రశ్నించే వారిపై ప్రధాని నరేంద్ర మోదీ తనదైన శైలిలో సెటైర్లు వేశారు. డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ వల్ల ట్రక్కు డ్రైవర్ల పరిస్థితి ఏంటని ప్రశ్నించే నారాజ్ ఫూఫా (అలకపాన్పు ఎక్కిన మేనమామ) ఒకరు ఉంటారని వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఆ నారాజ్ ఫూఫాకు కూడా పని దొరికిందంటూ చురకలు అంటించారు. గుజరాత్‌లోని వడోదరలో రూ.35 వేల కోట్లకుపైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన మోదీ, 2047 నాటికి భారత్‌ను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.



**'నారాజ్ ఫూఫాకు పని దొరికింది**

డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ మోదీ ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. ఈ కారిడార్ వల్ల ట్రక్కుల అవసరం తగ్గితే ట్రక్కు డ్రైవర్ల పరిస్థితి ఏంటని కొందరు ప్రశ్నిస్తారని అన్నారు. అలాంటి వారిని నారాజ్ ఫూఫాగా అభివర్ణించారు. 'ట్రక్ డ్రైవర్ల పరిస్థితి ఏంటి? ట్రక్కులు ఎక్కడికి వెళ్తాయి? ట్రక్కులు కొనుగోలు చేసిన వారి పరిస్థితి ఏంటి?' అంటూ వారు ప్రశ్నిస్తారని మోదీ అన్నారు. ఇప్పుడు ఆ నారాజ్ ఫూఫాకు కూడా పని దొరికిందని చమత్కరించారు. ఎవరి పేరును ప్రస్తావించకుండానే ఈ వ్యాఖ్యలు చేశారు.

**250 ట్రక్కుల సరుకు ఒకే రైలులో!**

డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ సామర్థ్యాన్ని వివరించేందుకు మోదీ ఓ ఉదాహరణ చెప్పారు. ఇటీవల ముంబైలోని జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ నుంచి వడోదరకు డబుల్‌స్టాక్ కంటైనర్ రైలు నడిచిందని తెలిపారు. ఒకే రైలులో రెండు వరుసల్లో కంటైనర్లను తరలించినట్లు చెప్పారు. ఈ ఒక్క రైలు ప్రయాణంలో తరలించిన సరుకు 250కుపైగా ట్రక్కులు మోసే సామర్థ్యానికి సమానమని వివరించారు. ఇలాంటి రైళ్లతో సరుకు రవాణా వేగంగా జరగడంతో పాటు ఇంధనం, సమయం, రవాణా ఖర్చులు కూడా ఆదా అవుతాయని చెప్పారు.

**2,800 కి.మీ. ఫ్రైట్ కారిడార్ పూర్తి**

దేశంలో సరుకు రవాణా వ్యవస్థలో కీలక మార్పునకు కారణమవుతున్న డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ పనులు పూర్తయ్యాయని ప్రధాని ప్రకటించారు. తూర్పు, పశ్చిమ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్లు కలిపి మొత్తం 2,800 కిలోమీటర్ల పొడవు ఉన్నాయని తెలిపారు. దేశ వాణిజ్యం, సరుకు రవాణాకు ఈ కారిడార్లు వెన్నెముకగా మారుతున్నాయని మోదీ అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్‌కు ఇవి లైఫ్‌లైన్‌లా పనిచేస్తున్నాయని చెప్పారు. గతంలో ప్రయాణికుల రైళ్లు, సరుకు రైళ్లు ఒకే ట్రాక్‌పై నడిచేవని, దీంతో ప్రయాణికుల రైళ్ల వేగంతో పాటు సరుకు రవాణా కూడా నెమ్మదించేదని తెలిపారు. ప్రత్యేకంగా సరుకు రైళ్ల కోసం ఏర్పాటు చేసిన కారిడార్ అందుబాటులోకి రావడంతో ఈ సమస్య పరిష్కారమైందన్నారు.

**100 కి.మీ. ప్రయాణం- సగం సమయంలోనే!**

ఫ్రైట్ కారిడార్ వల్ల సరుకు రవాణా వేగం గణనీయంగా పెరిగిందని మోదీ చెప్పారు. గతంలో సరుకు రైలు 100 కిలోమీటర్లు ప్రయాణించడానికి సుమారు 6.5 గంటలు పట్టేదని, ఇప్పుడు అదే దూరాన్ని సగం కంటే తక్కువ సమయంలో చేరుకుంటోందన్నారు. ట్రక్కులో సాధారణంగా 30 గంటలు పట్టే సరుకు రవాణా, ఫ్రైట్ కారిడార్ ద్వారా 10 నుంచి 12 గంటల్లో పూర్తవుతోందని వివరించారు. దీనివల్ల ఇంధన వినియోగం తగ్గుతుందని, రవాణా ఖర్చులు ఆదా అవుతాయని, సమయం కూడా మిగులుతుందని చెప్పారు. పర్యావరణానికి కూడా ఇది మేలు చేస్తుందని పేర్కొన్నారు.

ప్రస్తుతం తూర్పు, పశ్చిమ ఫ్రైట్ కారిడార్లపై రోజుకు 430కుపైగా సరుకు రైళ్లు నడుస్తున్నాయని మోదీ తెలిపారు.

**2014కు ముందు ఫైళ్లు తిరిగాయ్!**

డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ ప్రాజెక్టుపై గత ప్రభుత్వాన్ని కూడా మోదీ విమర్శించారు. ఈ ప్రాజెక్టు ఆలోచన 2004లో ప్రారంభమైందని, 2006లో పనుల కోసం ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసినా 2014 వరకు ప్రాజెక్టు పనులు ముందుకు సాగలేదని అన్నారు. ఏళ్ల తరబడి ఫైళ్లు ఒక కార్యాలయం నుంచి మరో కార్యాలయానికి తిరుగుతూనే ఉండేవని ఎద్దేవా చేశారు. 2014 తర్వాత కేంద్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రాజెక్టు పనులను వేగవంతం చేశామని చెప్పారు. గుజరాత్‌లో తనకు లభించిన అనుభవం, అక్కడి ప్రజల నుంచి నేర్చుకున్న పాఠాలను ఢిల్లీకి తీసుకెళ్లానని మోదీ తెలిపారు. ఆ అనుభవంతో దేశవ్యాప్తంగా అభివృద్ధి పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లామని చెప్పారు.

**రూ.35 వేల కోట్ల పనులు**

వడోదరలో నిర్వహించిన నమో ఫర్ వికసిత్ భారత్ కార్యక్రమంలో మోదీ రూ.35 వేల కోట్లకుపైగా విలువైన పలు ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. వీటిలో పశ్చిమ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్‌కు సంబంధించిన మూడు కీలక విభాగాలు, రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారి పనులు, గుజరాత్ ప్రభుత్వానికి సంబంధించిన అభివృద్ధి ప్రాజెక్టులు ఉన్నాయి. న్యూ సనంద్, న్యూ మకర్‌పురా, న్యూ ఉంబర్‌గావ్, న్యూ జేఎన్‌పీటీ నుంచి సరుకు రైళ్లను మోదీ ప్రారంభించారు. టాండా రోడ్-వడోదర మధ్య ప్రయాణికుల రైలు సేవలను కూడా ప్రారంభించారు.

**గతిశక్తికి పెద్దపీట**

దేశ అభివృద్ధిలో కనెక్టివిటీ, మౌలిక వసతులకు అత్యంత ప్రాధాన్యం ఉందని ప్రధాని చెప్పారు. పంద్రాగస్టు సందర్భంగా ఎర్రకోట నుంచి చేసిన ప్రసంగంలో ప్రస్తావించిన సప్తధార సంకల్పంలో గతిశక్తి కూడా ఒకటని గుర్తు చేశారు. దేశంలోని వివిధ రవాణా మార్గాలను సమన్వయం చేయడం, సరుకు రవాణాను వేగవంతం చేయడం, లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గించడం ద్వారా గతిశక్తి ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై కోచింగ్ ఖర్చుల భారం తగ్గించేందుకు కేంద్రం మరో కీలక అడుగు వేస్తోందని మోదీ తెలిపారు. దేశంలోని అత్యుత్తమ ఉపాధ్యాయులతో విద్యార్థులకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందించే వ్యవస్థను తీసుకురావాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ప్రతి ఏడాది పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే పిల్లల కోచింగ్ కోసం మధ్యతరగతి కుటుంబాలు పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు చేస్తున్నాయని చెప్పారు. అలాంటి కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు.

**ఏఐలో యువత నిపుణులు కావాలి**

ప్రపంచం వేగంగా మారుతోందని దానికి అనుగుణంగా విద్య, ఉద్యోగాలు, నైపుణ్యాల అవసరాలు కూడా మారుతున్నాయని ప్రధాని అన్నారు. గతంలో డిగ్రీలకు మాత్రమే ప్రాధాన్యం ఉండేదని, ఇప్పుడు నైపుణ్యాలు కూడా అంతే ముఖ్యమని చెప్పారు. ప్రత్యేకంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో భారత యువత నైపుణ్యాలు పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఏఐలో భారత యువత ప్రపంచస్థాయిలో నిపుణులుగా ఎదగాలని ఆకాంక్షించారు. 2047 నాటికి దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని మోదీ మరోసారి స్పష్టం చేశారు. రవాణా నుంచి విద్య, నైపుణ్యాల వరకు అన్ని రంగాల్లో ఆధునిక మార్పులు తీసుకురావడమే వికసిత్ భారత్ దిశలో కీలకమని పేర్కొన్నారు.

**నా వడోదరా అద్భుతం.. ప్రధాని మోదీ భావోద్వేగం**

గుజరాత్‌లోని వడోదరా నగరవాసులపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. తన పర్యటనకు స్వాగతంగా ప్రజలందరూ ఏకమై నగరాన్ని శుభ్రం చేయడానికి చేపట్టిన 'స్వచ్ఛతతో స్వాగతం' కార్యక్రమాన్ని చూసి తన హృదయం గర్వంతో ఉప్పొంగిపోయిందని ఆయన అన్నారు. నేడు మహారాజా సయాజీరావ్ యూనివర్సిటీలో జరిగిన 'నమో 4 వికసిత్ భారత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. "నిన్న నేను ఒక వీడియో చూశాను. నా వడోదరాను చూసి నా ఛాతీ గర్వంతో ఉప్పొంగిపోయింది. అద్భుతం!" అంటూ నగర ప్రజల భాగస్వామ్యాన్ని కొనియాడారు. తన పర్యటనకు ముందు నగరం మొత్తం ఒక ప్రజా ఉద్యమంలా మారి శుభ్రత కార్యక్రమాలు చేపట్టడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం వడోదరాలోని ప్రతి కుటుంబంలో స్వచ్ఛతపై సరికొత్త వాతావరణాన్ని సృష్టించిందని పేర్కొన్నారు. ఈ స్వచ్ఛతా స్ఫూర్తిని రాబోయే పండుగలైన గణేశ్ చతుర్థి, నవరాత్రి, దీపావళి వరకు కొనసాగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. "ఈసారి గణపతి వచ్చినప్పుడు, ఆయన ఆశీస్సులన్నీ వడోదరాపైనే కురుస్తాయని నేను భావిస్తున్నాను" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ పరిశుభ్రతా కార్యక్రమాన్ని కేవలం తాత్కాలికంగా కాకుండా, శాశ్వత పౌర నిబద్ధతగా మార్చుకోవాలని సూచించారు.

"ఇప్పుడు మనం ఒక సంకల్పం తీసుకుందాం. వడోదరాను మళ్లీ అపరిశుభ్రంగా మారకుండా చూసుకుందాం" అని గుజరాతీలో ప్రజలను కోరారు. ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా రూ.35,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో వెస్టర్న్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ (డబ్ల్యూడీఎఫ్‌సీ), కొత్త రైల్వే సేవలు, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, గృహ నిర్మాణం, నీటి సరఫరా వంటివి ఉన్నాయి. వడోదరా మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ స్వచ్ఛతా కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, పౌరులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, ఎన్జీవోలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో భాగంగా 20 లక్షల మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కాగా, మోదీ కార్యక్రమానికి 'బుక్‌మైషో' ద్వారా ఉచిత రిజిస్ట్రేషన్లు నిర్వహించగా, గంటలోనే అందుబాటులో ఉన్న సీట్లన్నీ నిండిపోవడం, మరో 42,000 మందికి పైగా వెయిటింగ్ లిస్ట్‌లో ఉండటం విశేషం.

# అరాచకాలను అరికట్టేందుకు అమిత్ షా శాఖ ఏం చేస్తోంది?

ఢిల్లీలో మణిపుర్‌కి చెందిన సంగీత కళాకారుడిని కొట్టి చంపిన ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ రాజధానిలోనే ఇంటి బయట ఓ తండ్రిని కొట్టి చంపడం ఆందోళనకరమని పేర్కొన్నారు. పెరుగుతున్న ఈ అరాచకాలను అరికట్టడానికి అమిత్? షా హోం మంత్రిత్వ శాఖ ఏం చేస్తోందని ప్రశ్నించారు. ఈ ఘటనపై వెంటనే దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. అలాగే ఈశాన్య రాష్ట్రాలకు చెందిన ప్రజల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ఇంటి బయట శబ్దం తగ్గించమని చెప్పేందుకు కిందికి వెళ్లిన ప్రముఖ మణిపురి సంగీతకారుడిని కొట్టి చంపారు. దేశ రాజధానిలో తన ఇంటి బయటే ఓ తండ్రి హత్యకు గురయ్యారు. ఇలాంటి ఘటనలు వరుసగా జరుగుతున్న నేపథ్యంలో ఢిల్లీలో నివసిస్తున్న ప్రతి ఈశాన్య ప్రాంతాల కుటుంబం ఒకే ప్రశ్న అడుగుతోంది. ఇక్క మేం సురక్షితంగా ఉన్నామా? ముఖ్యంగా ఈశాన్య ప్రాంతాలకు చెందిన ప్రజలపై జరుగుతున్న ఘటనలను అరికట్టేందుకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, ఢిల్లీ పోలీసులు ఏం చేస్తున్నారు. పెరుగుతున్న అరాచకాన్ని నియంత్రించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలి. త్వరిగతిన దర్యాప్తు జరిపి, దోషులను న్యాయ స్థానం ముందు నిలబెట్టాలి' అని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

**ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణం : పవన్ ఖేడా**

మరోవైపు ఈ ఘటనపై కాంగ్రెస్ నేత, రాజ్యసభ ఎంపీ పవన్ ఖేడా కూడా తీవ్రంగా స్పందించారు. సంగీతకారుడి మృతి చుట్టు నెలకొన్న పరిస్థితులకు దారి తీసిన సంస్కృతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సృష్టించాయని ఆరోపించారు. 'దీనిని మద్యం మత్తులో జరిగిన హింసాత్మక ఘటనగా కొట్టిపారేయవచ్చు. కానీ దీని వెనక ఇంకా చాలా ఉంది. గత కొన్నేళ్లుగా బహిరంగ ప్రదేశాల్లో భారీ డీజేలు, రచ్చ చేయడం, నిబంధనలను బేఖాతరు చేయడాన్ని ప్రభుత్వం అలవాటుగా మార్చింది. చట్టాన్ని కఠినంగా అమలు చేయాల్సింది పోయి, అధికారంలో ఉన్నవారు కళ్లు మూసుకోవడం వల్లే నేరస్థుల్లో భయం లేకుండా పోయింది. ఈ దారుణానికి దారితీసిన వాతావరణాన్ని సృష్టించిన బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పించుకోలేదు' అని పవన్? ఖేడా అన్నారు. ఈ ఘటనపై ఈశాన్య భారత (నార్త్ ఈస్ట్) కమ్యూనిటీ ప్రతినిధి సంగీతా దేవి కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. విక్రమ్ సింగ్ కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని, ఆయన కుటుంబ భవిష్యత్తును ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

**ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి**

పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, మణిపుర్?కు చెందిన సంగీతకారుడు చోంగ్తామ్ విక్ర సింగ్ (54) ఢిల్లీలోని కిలోక్రి గ్రామంలో కొన్నేళ్లుగా నివసిస్తున్నారు. సోమవారం తెల్లవారుజామున ఆయన ఇంటి సమీపంలో కొందరు ధాబా, డెలవరీ సిబ్బంది మద్యం సేవిస్తూ గట్టిగా అరుస్తున్నారు. దీంతో సింగ్ బయటకు వచ్చి శబ్దం తగ్గించాలని కోరారు. ఇరువురి మధ్య వివాదం తలెత్తడంతో వారు విక్రమ్? సింగ్?పై పిడిగుద్దులు, దెబ్బలతో దాడి చేసినట్లు పోలీసులు వెల్లడించారు. తీవ్రసంగా గాయపడిన విక్రమ్?ను ఆయన కుమారుడు వెంటనే హోలీ ఫ్యామిలీ ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. అయితే చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారని తెలిపారు. ఈ ఘటనపై సన్?లైట్? కాలనీ పోలీస్? స్టేషన్ పీసీఆర్? కాల్ రావడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారని పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని, దాడికి దారితీసిన పరిస్థితులు, విక్రమ్ మృతికి కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు.

**ఏడుగురు అరెస్ట్**

ఘటనకు సంబంధించి పోలీసులు ఏడుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. అలాగే ఓ బాలుడిని కూడా అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై తదుపరి చర్యలు కొనసాగుతున్నాయి. దాడి వెనుక ఉన్న పూర్తి కారణాలను తెలుసుకునేందుకు పోలీసులు విచారణ చేపట్టారు. విక్రమ్ సింగ్ మృతికి ఈశాన్య విద్యార్థి సంఘం కూడా సంతాపం తెలిపింది. ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన నార్త్ ఈస్ట్ స్టూడెంట్స్ సొసైటీ ఆయనను గౌరవనీయమైన మణిపురి సంగీతకారుడిగా పేర్కొంది.

## బ్రిక్స్ సదస్సు వేళ ప్రధాని మోదీ, పుతిన్ భేటీ

బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి ముందు, సెప్టెంబర్? 11న ఢిల్లీలో భారత ప్రధాని నరేంద్ర మోదీతో, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భేటీ కానున్నారు. ఈ విషయాన్ని రష్యా అధికార ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ మంగళవారం వెల్లడించారు. తాము కొత్త అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటుపై భారత్‌తో చర్చల కోసం ఎదురుచూస్తున్నామని పెస్కోవ్? చెప్పారు. తమ ఎజెండాలో భారత్‌కు ఎస్‌యూ-57 విమానాల విక్రయం కూడా ఉందని ఆయన తెలిపారు. "భారతదేశం మా వ్యూహాత్మక భాగస్వామి. మేము భారత్?ను అత్యంత ముఖ్యమైన మిత్రదేశంగా పరిగణిస్తాం. ఇరుదేశాల నాయకుల మధ్య సత్సంబంధాలు ఉన్నాయి. ఇరుదేశాల మధ్య వాణిజ్య చెల్లింపుల్లో అధిక భాగం సొంత కరెన్సీల్లోనే జరుగుతోంది. ఇది క్రమంగా ఇంకా పెరుగుతోంది. రక్షణ, ఇంధనం, రవాణా, శాస్త్ర, సాంకేతిక, అంతరిక్ష రంగాల్లో ఇరుదేశాల మధ్య సహకారం విస్తరిస్తోంది" అని పెస్కోవ్ పేర్కొన్నారు.

**మోదీ, పుతిన్ చాలా సన్నిహితులు**

ఢిల్లీలో సెప్టెంబర్ 12 నుంచి బ్రిక్స్ సదస్సు ప్రారంభం కానుంది. ఇందులో పాల్గొనేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌కు రానున్నారు. ఈ నేపథ్యంలో క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు. రష్యా, ఉక్రెయిన్? వివాదానికి శాంతియుత పరిష్కారాన్ని కనుగొనే ప్రయత్నాల్లో తన వంతు సహకారాన్ని అందించడానికి భారతదేశం చూపుతున్న సుముఖతను మాస్కో స్వాగతిస్తున్నట్లు ఆయన తెలిపారు. "మరో రెండు రోజుల్లో అధ్యక్షుడు పుతిన్? తన భారత పర్యటనను ప్రారంభిస్తారు. మోదీ, పుతిన్?లు వ్యక్తిగతంగా సన్నిహితులు అనే విషయం మీకు తెలుసు. వారు తమ సంబంధాల విషయంలో ఎంతో ఆచరణాత్మకంగా వ్యవహరిస్తారు. మన ఉమ్మడి ఎజెండాలోని, ద్వైపాక్షిక సంబంధాల్లోని అత్యంత సున్నితమైన అంశాలను కూడా బహిరంగంగా, నిర్మాణాత్మకంగా చర్చించగలిగేంత నిజాయితీ, నమ్మకం వారి మధ్య ఉన్నాయి. ఇది కచ్చితంగా మన మధ్య సహకారానికి సరికొత్త అవకాశాలను తెరుస్తుంది" అని పెస్కోవ్ అన్నారు. భారతదేశంలో కొత్త అణు విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడంపై చర్చల కోసం రష్యా ఎదురుచూస్తోందని పెస్కోవ్ తెలిపారు. భారతదేశానికి సుఖోయ్?-57 యుద్ధవిమానాల విక్రయం కూడా తమ ఎజెండాలో ఉందని ఆయన వెల్లడించారు. కొన్ని దేశాలు తమ కరెన్సీలను రాజకీయ అణచివేతకు ఒక సాధనంగా వాడుకుంటున్నాయని ఆయన ఆరోపించారు.

## సెప్టెంబర్‌లోనూ వర్షాల లోటే

సెప్టెంబర్ నెలలో వర్షాలు దేశవ్యాప్తంగా ఒకేలా ఉండే పరిస్థితి కనిపించడం లేదు. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండగా, దక్షిణ భారతదేశంలో పలు ప్రాంతాల్లో మాత్రం వర్షాల తీవ్రత తక్కువగానే ఉంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, కేరళలో ఇప్పటికే వర్షపాత లోటు కనిపిస్తోంది. మరోవైపు తెలంగాణలో రానున్న రోజుల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. తాజా అంచనాల ప్రకారం దక్షిణ ద్వీపకల్పంలో రాబోయే రోజుల్లో వర్షాల పరిస్థితి ప్రాంతాల వారీగా మారనుంది.

**ఏపీలో 45 శాతం వర్షపాతం లోటు**

జూన్ 1 నుంచి సెప్టెంబర్ 7 వరకు నమోదైన వర్షపాతాన్ని పరిశీలిస్తే, ఆంధ్రప్రదేశ్‌లో సాధారణం కంటే 45 శాతం తక్కువ వర్షం నమోదైంది. దేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అధిక వర్షపాత లోటు ఉన్న ప్రాంతాల్లో ఏపీ కూడా ఉంది. రానున్న రోజుల్లో కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉన్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా విస్తారమైన వర్షాలు కురిసే పరిస్థితి ప్రస్తుతానికి లేదు. అయితే వాతావరణ పరిస్థితుల్లో కీలక మార్పు చోటుచేసుకునే అవకాశం ఉంది. సెప్టెంబర్ 11 ప్రాంతంలో వాయవ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతం, ఉత్తర ఆంధ్రప్రదేశ్-- దక్షిణ ఒడిశా తీరాల సమీపంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.

**తెలంగాణకు వరుసగా వర్ష సూచన**

తెలంగాణలో రానున్న రోజుల్లో వర్షాల అవకాశాలు క్రమంగా పెరగనున్నాయి. ఐఎండీ తాజా బులెటిన్ ప్రకారం సెప్టెంబర్ 8, 9 తేదీల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. సెప్టెంబర్ 10, 11 తేదీల్లో కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశముంది. ఆ తర్వాత 12 నుంచి 14 వరకు రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అంటే తెలంగాణలో వెంటనే భారీ వర్షాల పరిస్థితి కాకుండా, రానున్న రోజుల్లో వర్షాల విస్తృతి పెరిగే అవకాశం కనిపిస్తోంది.

**తమిళనాడుకు భారీ వర్ష సూచన**

దక్షిణాదిలో మరో ముఖ్యమైన మార్పు తమిళనాడులో కనిపించనుంది. సెప్టెంబర్ 8 నుంచి 14 వరకు తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్‌లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా సెప్టెంబర్ 11, 12 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. రాయలసీమలో కూడా సెప్టెంబర్ 8 నుంచి 12 వరకు అక్కడక్కడా వర్షాలు పడే అవకాశం ఉంది. కోస్తాంధ్రలో సెప్టెంబర్ 8 నుంచి 14 వరకు చెదురుమదురు నుంచి కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**కేరళలోనూ లోటు**

కేరళలో జూన్ నుంచి సెప్టెంబర్ 7 వరకు 24 శాతం వర్షపాతం లోటు నమోదైంది. రాబోయే రోజుల్లో మాత్రం కేరళ, మాహే ప్రాంతాల్లో కొన్ని దశల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. సెప్టెంబర్ 8, 9 తేదీలతో పాటు 13, 14 తేదీల్లోనూ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. అయితే కేరళలో కొన్ని ప్రాంతాల్లో వేడి, ఉక్కపోత పరిస్థితులు కూడా కొనసాగుతున్నాయి. అందువల్ల రాష్ట్రంలో వాతావరణం ప్రాంతాల వారీగా మారే అవకాశం ఉంది.

**కర్ణాటకలోనూ మారనున్న వాతావరణం**

ఉత్తర కర్ణాటకలో సెప్టెంబర్ 8 నుంచి 14 వరకు అక్కడక్కడా వర్షాలు పడే అవకాశం ఉంది. దక్షిణ కర్ణాటకలో సెప్టెంబర్ 10, 11 తేదీల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు, గరిష్ఠంగా 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. సెప్టెంబర్ 12 నుంచి 14 మధ్య దక్షిణ కర్ణాటకలోనూ వర్షాల విస్తృతి పెరగొచ్చని ఐఎండీ తెలిపింది. ప్రస్తుతం దేశంలోని వాతావరణ పరిస్థితులు ఒకే విధంగా లేవు. ఉత్తర, తూర్పు, ఈశాన్య ప్రాంతాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలకు అవకాశం ఉండగా, దక్షిణ ద్వీపకల్పంలో మాత్రం వర్షాలు ప్రాంతాల వారీగా మారుతున్నాయి. అందుకే వర్షపాతం లోటు ఉన్న రాష్ట్రాల్లో ఒక్కసారిగా భారీ వర్షాలు కురిసినా మొత్తం లోటు వెంటనే పూడిపోదు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 45 శాతం లోటు ఇందుకు ఉదాహరణ. తెలంగాణలో రాబోయే రోజుల్లో వర్షాల విస్తృతి పెరిగే అవకాశం ఉన్నా, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఒకే స్థాయిలో వర్షాలు పడతాయని చెప్పలేం.

## వచ్చే ఏడాదే బుల్లెట్ రైలు పరుగులు..

భారత్ సొంతంగా అభివృద్ధి చేస్తున్న తొలి బుల్లెట్ రైలు త్వరలో పట్టాలెక్కనుంది. వచ్చే ఏడాది మే లేదా జూన్‌లో ఈ రైలు ట్రయల్ రన్స్ ప్రారంభమవుతాయని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పరీక్షలు పూర్తైన రెండు నుంచి నాలుగు నెలల్లో వాణిజ్య సేవలు ప్రారంభించే అవకాశం ఉందన్నారు. వడోదరలో నిర్వహించిన 'నమో ఫర్ వికసిత్ భారత్' కార్యక్రమంలో మంత్రి ఈ వివరాలు వెల్లడించారు. దేశీయంగా తయారవుతున్న హైస్పీడ్ రైలు తొలి బాడీ ఫ్రేమ్ ఇటీవలే పూర్తయిందని చెప్పారు. ప్రస్తుతం దానిపై స్ట్రెజ్ టెస్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "వచ్చే ఏడాది మే లేదా జూన్ నాటికి మన సొంత బుల్లెట్ రైలు ట్రయల్స్ కోసం పట్టాలపైకి వస్తుంది. రెండు నుంచి నాలుగు నెలల పరీక్షల తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రైలును ప్రారంభిస్తారు" అని వైష్ణవ్ చెప్పారు. ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు కారిడార్ పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. సూరత్-వాపి మార్గం ఈ ఏడాది డిసెంబరు నాటికి పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. ఈ రైలు అందుబాటులోకి వస్తే వడోదర నుంచి ముంబైకి ప్రయాణ సమయం కేవలం గంటన్నర మాత్రమే ఉంటుందని చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా దేశీయ బుల్లెట్ రైలు ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రైల్వే రంగంలో ఆపరేటింగ్, రిజర్వేషన్ వ్యవస్థలతో పాటు నిర్మాణ విధానాలను ఆధునికీకరిస్తున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా 280 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేసినట్లు వైష్ణవ్ తెలిపారు. కొత్తగా 36 వేల కిలోమీటర్ల రైల్వే ట్రాక్‌లు వేశామని చెప్పారు. వందే భారత్ సాంకేతికతతో కార్గో రైళ్లను కూడా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. చినాబ్ వంతెన, మిజోరాంను జాతీయ రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానించే ప్రాజెక్టు వంటి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తయ్యాయని తెలిపారు. కొవిడ్ సవాళ్లు ఉన్నప్పటికీ రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి వేగం పెరిగిందన్నారు.

## వాయు కాలుష్యంపై కేంద్రం సర్వే..

దేశవ్యాప్తంగా తీవ్ర వాయు కాలుష్యంతో సతమతమవుతున్న ఢిల్లీ, కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన 'స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2026' ర్యాంకుల్లో ఆసక్తికరమైన ఫలితాన్ని సాధించింది. 10 లక్షలకు పైగా జనాభా ఉన్న నగరాల కేటగిరీలో ఢిల్లీ 21వ స్థానంలో నిలిచింది. తీవ్ర శీతాకాలపు పొగమంచు, విషపూరిత గాలి ఉన్నప్పటికీ.. బెంగళూరు (32వ ర్యాంక్), శ్రీనగర్ (26వ ర్యాంక్) వంటి నగరాలను ఢిల్లీ వెనక్కి నెట్టడం గమనార్హం. అయితే, ఈ ర్యాంకులు నగరాల్లోని గాలి నాణ్యతకు ప్రతిబింబం కాదు. కాలుష్య నియంత్రణకు నగరాలు తీసుకుంటున్న చర్యల ఆధారంగానే ఈ సర్వేను నిర్వహించారు. ఈ కేటగిరీలో 198 పాయింట్లతో లక్నో అగ్రస్థానంలో నిలవగా, ఇండోర్ రెండో స్థానంలో, జబల్‌పూర్ (195 పాయింట్లు) మూడో స్థానంలో నిలిచాయి. ఢిల్లీ 172 పాయింట్లతో విశాఖపట్నంతో కలిసి 21వ స్థానాన్ని పంచుకుంది. గతేడాది 32వ స్థానంతో పోలిస్తే ఢిల్లీ తన ర్యాంకును మెరుగుపరుచుకోవడం విశేషం. ఇతర ప్రధాన నగరాలైన హైదరాబాద్ 19వ స్థానంలో, పాట్నా 16, ముంబై 28, చెన్నై 35, కోల్‌కతా 38వ స్థానాల్లో నిలిచాయి. జాతీయ స్వచ్ఛమైన గాలి కార్యక్రమం కింద కేంద్రం ఈ సర్వేను నిర్వహిస్తోంది. కేవలం గాలి నాణ్యత స్థాయిలను కాకుండా, కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను ఈ సర్వే మదింపు చేస్తుంది. రోడ్ల పై దుమ్ము నిర్వహణ, ఘన వ్యర్థాల తొలగింపు, వాహన, పారిశ్రామిక ఉద్గారాల తగ్గింపు, నిర్మాణ వ్యర్థాల నిర్వహణ, ప్రజల్లో అవగాహన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. అందువల్ల, గాలి నాణ్యత తక్కువగా ఉన్న నగరం సైతం.. నియంత్రణ చర్యలను బలంగా అమలు చేస్తే మెరుగైన ర్యాంకు సాధించే అవకాశం ఉంటుంది. ఢిల్లీ విషయంలో ఇదే జరిగింది.

**ఢిల్లీలో వాస్తవ పరిస్థితి**

ర్యాంకు మెరుగైనప్పటికీ, ఢిల్లీలో కాలుష్య స్థాయిలు ప్రమాదకరంగానే ఉన్నాయి. 2025లో పీఎం10 కణాలు జాతీయ సగటు (60 స్త్ర/ఏట) కంటే చాలా ఎక్కువగా 198 స్త్ర/ఏటగా నమోదయ్యాయి. అలాగే పీఎం2.5 కణాలు కూడా నిర్దేశిత పరిమితి (40 స్త్ర/ఏట) కంటే రెట్టింపునకు పైగా 97 స్త్ర/ఏటగా రికార్డయ్యాయి. 2026 జనవరిలో గాలి నాణ్యత అత్యంత ప్రమాదకర స్థాయికి పడిపోవడంతో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్ ×ఎ ఆంక్షలను కూడా విధించారు. మొత్తం 130 నగరాల్లో ఈ సర్వే నిర్వహించగా, 3-10 లక్షల జనాభా కేటగిరీలో రవుర్కెలా, 3 లక్షల లోపు జనాభా కేటగిరీలో కళింగ నగర్ ప్రథమ స్థానాల్లో నిలిచాయి.

# అమరావతికి భారీ పెట్టుబడుల వెల్లువ

-మొదటిపేజీ తరువాయి

ప్రతిపాదనలను రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ (ఎస్ఐపీసీ) పరిశీలించింది. వాటి ద్వారా 15,816 మందికి ఉపాధి కల్పించనున్నట్లు సంస్థలు పేర్కొన్నాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ అధ్యక్షతన ఎస్ఐపీసీ సోమవారం సమావేశమై పెట్టుబడుల ప్రతిపాదనలపై చర్చించింది. వాటిని రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) ఆమోదం కోసం పంపాలని నిర్ణయించింది.



ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో రూ.3,078 కోట్లతో 675 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఎం.వెంకటరావు ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతిపాదన. 1,300 మందికి ఉపాధి కల్పిస్తామని వెల్లడి. ప్రాజెక్టు ఏర్పాటుకు 3,037 ఎకరాలు కేటాయించాలని కోరిన సంస్థ.

వైఎస్సార్ కడప జిల్లాలో సింహాద్రిపురం మండలంలో రూ.950 కోట్లతో 118.80 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుకు క్లీన్ రెన్యువబుల్ ఎనర్జీ హైబ్రిడ్ సిక్స్ ప్రై.లి. ప్రతిపాదన. 800 ఎకరాలు అవసరమని వినతి.

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలంలో రూ.980 కోట్ల పెట్టుబడితో 100 మెగావాట్ల సౌర, పవన హైబ్రిడ్ విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తామన్న రిసాల్వెన్ టూ ఎనర్జీ ప్రై.లి ప్రత్యక్షంగా, పరోక్షంగా 250 మందికి ఉపాధి కల్పిస్తామని 470 ఎకరాలు కేటాయించాలని ప్రతిపాదన.

రూ.254 కోట్ల పెట్టుబడితో 350 మందికి ఉపాధినిచ్చేలా ఫుడ్‌ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు శ్రీ వసుధ ఫుడ్స్ ప్రై.లి. ప్రతిపాదన.

ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలో రూ.222.63 కోట్ల పెట్టుబడితో 300 మందికి ఉపాధి కల్పించేలా ఎగ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు వైభవ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ ప్రై.లి. ప్రతిపాదన.

చిత్తూరు జిల్లా కుప్పంలో రూ.989 కోట్లతో అగ్రి ఫుడ్ ఇన్నోవేషన్ జోన్ రెండు దశల్లో ఏర్పాటుకు రెడ్‌బెర్రీ ఫుడ్ లాజిస్టిక్స్ ప్రై.లి. ప్రతిపాదన. 450 మందికి ఉపాధి కల్పిస్తామని వెల్లడి. 200 ఎకరాల్లో ఫుల్లీ ఇంటిగ్రేటెడ్ ఆగ్రో ఇండస్ట్రియల్ మెటా–ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రతిపాదన.

చిత్తూరు జిల్లాలో రూ.1,388.14 కోట్ల పెట్టుబడితో మల్టీ కమోడిటీ ప్రాసెసింగ్ యూనిట్ల కోసం ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కు ఏర్పాటు చేస్తామన్న రవోక్స్ అగ్రిటెక్ ఇండియా ప్రై.లి. 1,000 మందికి ఉపాధి కల్పిస్తామని.. ఇందుకోసం బైరెడ్డిపల్లి మండలంలో 40.50 ఎకరాలు అవసరమని ప్రతిపాదన.

పల్నాడు జిల్లా దాచేపల్లి మండలంలో రూ.3 వేల కోట్ల పెట్టుబడితో, 2వేల మందికి ఉపాధినిచ్చేలా సిమెంట్ తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తామన్న మై హోం ఇండస్ట్రీస్ ప్రై.లి.

# ఫించన్ల పండుగకు బృహత్తర అడుగు

**ఒంగోలు :** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి మరో బృహత్తర అడుగు వేసింది. ఇప్పటికే ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా దేశంలోనే అత్యధికంగా 62 లక్షల మందికి ప్రతి నెలా ఒకటో తేదీనే సామాజిక భద్రత పింఛన్లు అందిస్తూ పేదల పండుగ ను నిర్వహిస్తున్న ప్రభుత్వం, తాజాగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాన్ని విస్తరించాలని నిర్ణయించింది. సాంకేతిక , ఇతర కారణాల వల్ల ఇప్పటివరకు పింఛను అందుకోలేకపోయిన పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు , ఇతర వృత్తుల వారికోసం సెప్టెంబర్ 7 నుంచి 16వ తేదీ వరకు కొత్త దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కేంద్రాల్లో అందుబాటులో ఉండే నిర్దేశిత ఫారాల ద్వారా అర్హులందరూ తమ పత్రాలను సమర్పించవచ్చని అధికార యంత్రాంగం వెల్లడించింది.అర్హుల ఎంపికలో ఎలాంటి జాప్యానికి, అవకతవకలకు తావులేకుండా ప్రభుత్వం అత్యంత పారదర్శకమైన, స్పష్టమైన సమయ పట్టికను ఖరారు చేసింది. సెప్టెంబర్ 7?16 మధ్య ఈ–కేవైసీ, ఆన్‌లైన్ నమోదు పూర్తయ్యాక, సెప్టెంబర్ 17?21 వరకు సాధారణ అర్హత పరిశీలన చేపడతారు. అనంతరం సెప్టెంబర్ 22?24 తేదీలలో భౌతిక , శాఖాపరమైన క్షేత్రస్థాయి ధృవీకరణ పూర్తి చేసి, సెప్టెంబర్ 25?26 తేదీల్లో సెర్ప్ ద్వారా బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వ ఆమోదానికి పంపుతారు. ఈ ప్రక్రియ ముగిశాక అర్హులైన అందరికీ దశలవారీగా కొత్త పింఛన్లను మంజూరు చేయనున్నారు. వివిధ కేటగిరీలకు అవసరమైన ఆధార్, రైస్ కార్డ్, సదరమ్ , ఆయా సంబంధిత శాఖల ధృవపత్రాలను జతచేసి అక్నాలెడ్జ్‌మెంట్ పొందే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చారు.ప్రస్తుతం ప్రతి నెలా రూ.2,694 కోట్ల వ్యయంతో జనాభాలో 12.88 శాతం మందికి నెలకు రూ.4,000 నుంచి గరిష్టంగా రూ.15,000 వరకు భరోసా అందిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 2026 సెప్టెంబర్ 1 వరకు కేవలం పింఛన్ల కోసమే ఏకంగా రూ.73,508 కోట్లు ఖర్చు చేయడం, సంక్షేమం పట్ల ప్రభుత్వానికున్న చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలుస్తోంది. వృద్ధులు, దివ్యాంగులతో పాటు చేనేత, మత్స్యకార, కల్లుగీత కార్మికులు, ట్రాన్స్‌జెండర్లు, ఒంటరి మహిళలు సహా దాదాపు 28 రకాల ప్రత్యేక కేటగిరీలకు పింఛన్లు ఇస్తూ ఆర్థిక వెసులుబాటు కల్పిస్తున్నారు.గతంలో పింఛను పొందాలంటే సచివాలయాల చుట్టూ తిరగాల్సి రావడం, ఊహాజనిత కారణాలతో కోతలు విధించడం వంటి పరిణామాలు ఉండేవి. అయితే, ప్రస్తుత ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా, అర్హతే ప్రమాణంగా ముందుకు సాగుతోంది. కొత్త దరఖాస్తుల స్వీకరణ ద్వారా క్షేత్రస్థాయిలో అసలైన నిరుపేదలకు, బాధితులకు 100 శాతం సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుంది.




### సర్కార్ శుభవార్త

కొత్త ఫించన్ల కోసం ఎదురుచూస్తున్న వారికి ఏపీ సర్కార్ శుభవార్త చెప్పింది. ఎన్టీఆర్ భరోసా పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ఫించన్లు అందించేందు సిద్ధమైంది. ఈమేరకు ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలను ప్రకటించింది. నేటి నుంచి వారం రోజుల పాటు గ్రామ వార్డు, సచివాలయాల్లో కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులను తీసుకోనుంది. మీ ఈ ఫించన్ ఎవరికి వస్తుంది. దీనికి అర్హులు ఎవరి, ఎలా దరఖాస్తు చేసుకోవాలి, దరఖాస్తు చేయడానికి ఏం ఏం పత్రాలు కావాలో ఇక్కడ తెలుసుకుందాం.కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. నేటి నుంచి వారం రోజుల పాటు కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు తీసుకుంటున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. గత ప్రభుత్వంలో జారీ చేసిన జీవో 174 ప్రకారమే లబ్ధిదారుల అర్హతను గుర్తించనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. లబ్ధిదారుల నుంచి వచ్చిన దరఖాస్తున్నలు పూర్తిగా పరిశీలించి అర్హులైన వారికి కేటగిరీల వారీగా ఫించన్లు పంపిణీ చేయనున్నట్టు తెలిపింది. ఈ దరఖాస్తు ప్రక్రియను నేటి నుంచి స్టార్ట్ చేసి 20 రోజుల్లో పూర్తి చేయనున్నారు. ఆ తర్వాత అర్హులైన వారికి వచ్చే నెల ఒకటి నుంచి ఫించన్లు అందించనున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో ఈ దరఖాస్తు ప్రక్రియ కొనసాగనున్నట్టు అధికారులు తెలిపారు. అలాగే ఔఊచి వెబ్‌సైట్, ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు తమ దరఖాస్తు పత్రాన్ని సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్, వార్డు ఎడ్యుకేషన్, డేటా ప్రాసెసింగ్ కార్యదర్శికి ఇవ్వాలి.. అతను మీ అప్లికేసన్‌లో అన్‌లైన్‌లో ఎంట్రీ చేసి తర్వాత మీరు మళ్లీ ఓ రసీదు ఇస్తారు. తర్వాత మీ అప్లికేషన్లోని వివరాలను ఈకేవైసీ డేటాతో మ్యాచ్ అయితే మీ అప్లికేషన్ తర్వాత దశకు వెళ్తోంది. అలేదంటే మీ దరఖాస్తున్న ఉన్న సమస్యను తెలియజేసి సరైన డాక్యుమెంట్స్‌ను మళ్లీ సబ్‌మిట్ చేయాలని చెప్తారు.

మీరు ఫించన్‌ను అప్ల చేయాలంటే కావాల్సిన పత్రాలు
ఆధార్, రేషన్ కార్డు, ఇన్‌కమ్ సర్టిఫికెట్
వితంతు ఫించన్ కోసమైతే.. లబ్ధిదారు భర్త డెత్ సర్టిఫికెట్, భర్త ఆధార్ కార్డు ఉండాలి
ఒంటరి మహిళ పింఛను కోసమైతే పెళ్లైన వారికి కోర్టు జారీ చేసి విడాకుల పత్రం ఉండాలి,
పెళ్లికాని వారికి మ్యారేజ్ అవ్వనట్టు ఓఖీూ జారీ చేసిన ధ్రువీకరణ పత్రం కావాలి.
దివ్యాంగుల పింఛను కోసం అయితే.. 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న సదరమ్ సర్టిఫికెట్ కావాలి.
హిజ్రాల పింఛన్ కోసం జిల్లా మెడికల్ బోర్డు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం అవసరం

# రెండేళ్ల పాలనకు రెఫరెండమేనా

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలు శరవేగంగా సాగుతుండటంతో, ఈ ఎన్నికల ఫలితాలు కూటమి ప్రభుత్వం సాధించిన రెండేళ్ల పాలనకు రెఫరెండం అవుతాయా అనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. సర్వే ఏజెన్సీలు ఇచ్చే ప్రైవేటు సర్వేలు, ఒపీనియన్ పోల్స్ ఎన్ని వచ్చినా.. గ్రామ , నగర స్థాయిలో ఓటర్లు నేరుగా తమ ఓటు హక్కును వినియోగించుకునే ఈ ఎన్నికలే అసలైన ప్రజాభిప్రాయానికి నిలువెత్తు అద్దమని నమ్మడంలో సందేహం లేదు. అయితే, ఈ ఎన్నికలను బహిరంగంగా రెఫరెండం గా అంగీకరించేందుకు రాజకీయ పార్టీలు, ముఖ్యంగా అధికార పక్షం ముందుకు వస్తుందా లేదా అనేది అసలైన ప్రశ్న.సాధారణంగా ఏ రాష్ట్రంలోనైనా అధికారంలో ఉన్న పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలను తమ ప్రభుత్వ పాలనపై రెఫరెండం అని అధికారికంగా ప్రకటించడానికి ఇష్టపడవు. స్థానిక ఎన్నికల్లో కేవలం రాష్ట్రస్థాయి విధానాలు లేదా సంక్షేమ పథకాలే కాకుండా, స్థానిక అభ్యర్థి ఇమేజ్, కుల సమీకరణాలు, వ్యక్తిగత సంబంధాలు, ధనప్రవాహం వంటి అనేక హైపర్–లోకల్ అంశాలు ప్రభావం చూపుతాయి. ప్రభుత్వంపై ఎంత పాజిటివ్ వేవ్ ఉన్నప్పటికీ, స్థానికంగా ఎంపీటీసీ, సర్పంచ్ , కార్పొరేటర్ అభ్యర్థులపై ఉండే అసంతృప్తి వల్ల కూడా కొన్ని స్థానాలు చేజారే ప్రమాదం ఉంటుంది. అందుకే, అధికార కూటమి ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేసినప్పటికీ, దీనికి రెఫరెండం ముద్ర వేసి అనవసర రాజకీయ ప్రమాదాన్ని కొనితెచ్చుకోదు.మరోవైపు, ప్రైవేటు సర్వేల ను పక్కన పెడితే.. స్థానిక పోరులో వచ్చే ఫలితాలే అసలైన గ్రౌండ్ రియాలిటీని సూచిస్తాయి. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన సంచలనాత్మక తీర్పు తర్వాత, కూటమి అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీలు, పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాలు , అమరావతి అభివృద్ధి వంటి పరిణామాలు ప్రజల్లో ఎంతవరకు సానుకూలతను నింపాయో ఈ ఎన్నికల ద్వారా స్పష్టమవుతుంది. గ్రామీణ ,పట్టణ ఓటర్లు కూటమి పాలన పట్ల సంతృప్తిగా ఉన్నారా లేదా అనేది బ్యాలెట్ బాక్సుల ద్వారా నిరూపితమవుతుంది. ఇక ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపీ ఈ రెఫరెండం వాదనను ఒక రాజకీయ ఆయుధంగా మార్చుకోవడానికి ప్రయత్నిస్తోంది. కూటమి ప్రభుత్వ వైఫల్యాలకు, హామీల నెరవేర్పులో జరుగుతున్న జాప్యానికి ఈ ఎన్నికలే కొలమానం అని ప్రచారం చేయడం ద్వారా ఓటర్లను తమవైపు తిప్పుకోవచ్చని భావిస్తోంది. అయితే, జగన్ పార్టీ నిజంగా ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని, అధికార పార్టీకి కౌంటర్ ఇవ్వాలంటే కేవలం విమర్శలకే పరిమితం కాకుండా, ప్రతీ స్థానంలోనూ గట్టి పోటీని ఇచ్చి ఓటర్లలో నమ్మకాన్ని పునరుద్ధరించాల్సి ఉంటుంది. ఇక అధికారంలో ఉన్న టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి పరంగా చూస్తే, ఈ ఎన్నికలు కేవలం గెలుపోటములకే పరిమితం కాకుండా, మిత్రపక్షాల మధ్య సమన్వయం ఎంతవరకు బలపడిందో తేల్చే వేదికగా మారనున్నాయి. క్షేత్రస్థాయిలో వార్డులు, పంచాయతీల స్థాయిలో టిక్కెట్ల కేటాయింపులో పార్టీల మధ్య ఘర్షణలు రాకుండా చూసుకోవడం కూటమి పెద్దలకు సవాలుగా మారనుంది.కూటమి నేతలు స్వేచ్ఛగా, పారదర్శకంగా ఎన్నికలు జరిపి భారీ విజయాన్ని సాధిస్తే, అది వైఎస్ఆర్‌సీపీ నైతిక ధైర్యాన్ని దెబ్బతీయడమే కాకుండా, కూటమి పాలనకు ప్రజల ఆమోదముద్ర పడినట్లే అవుతుంది. సాంకేతికంగా లేదా అధికారికంగా ఏ పార్టీ కూడా ఈ స్థానిక పోరును పాలనా రెఫరెండం అని ఒప్పుకోకపోయినా, రాజకీయ విశ్లేషకుల దృష్టిలో మరియు ప్రజల ఆలోచనల్లో ఇది కచ్చితంగా కూటమి ప్రభుత్వ పనితీరుకు వేసే గ్రేడింగ్ మార్కులే. ఈ ఎన్నికల ఫలితాలు రాబోయే 2029 సార్వత్రిక ఎన్నికలకు స్పష్టమైన పొలిటికల్ రోడ్‌మ్యాప్‌ను, మూడ్‌ను నిర్దేశిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు

## ఉత్తరాంధ్రలో వైఎస్సార్సీపీకి బిగ్‌షాక్

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో అనుచరులతో కలిసి పసుపు కండువా కప్పుకొన్నారు. శ్రీను కుమార్తె సిరి సహస్ర, ఆమె అనుచరులు కూడా తెలుగుదేశం పార్టీ చేరారు. పార్టీలో చిన్న శ్రీను చేరిక కార్యక్రమానికి మంత్రులు అనిత, కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు కళా వెంకట్రావు, కొండ్రు మురళి, కోళ్ల లలితకుమారి తదితరులు హాజరయ్యారు.

అనంతరం చిన్న శ్రీను మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని ఆ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు టీడీపీలో చేరానని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ నాయకత్వం బలోపేతం కావాలని ఆకాక్షించారు. తనను టీడీపీలోకి ఆహ్వానించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. వైఎస్సార్సీపీ నుంచి టీడీపీలోకి వచ్చేవారు ఇంకా చాలామంది ఉన్నారని చిన్న శ్రీను వ్యాఖ్యానించారు.

చిన్న శ్రీను రాజీనామాకు వ్యక్తిగత కారణాలే కారణమని ఆయన పైకి చెప్తున్నప్పటికీ, అసలు కారణం పార్టీ అంతర్గత పోరు, కుటుంబ విభేదాలేనని జిల్లా రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గత కొంతకాలంగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు, చిన్న శ్రీనుకు మధ్య తీవ్ర స్థాయిలో 'కోల్డ్ వార్ ' నడుస్తోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. జిల్లాలో వైఎస్సార్సీపీ బలోపేతానికి, కేడర్‌ను నడిపించడంలో చిన్న శ్రీను కీలక పాత్ర పోషించారు.

అయితే గత కొంతకాలంగా పార్టీ కార్యకలాపాల్లో చిన్న శ్రీను ప్రాధాన్యతను తగ్గించేందుకు బొత్స వర్గం ప్రయత్నాలు చేస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా భీమిలి నియోజకవర్గ బాధ్యతలతో పాటు జిల్లా రాజకీయాల్లో చిన్న శ్రీను స్వతంత్రంగా వ్యవహరించడం బొత్సకు నచ్చలేదని, ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య తీవ్ర ఆధిపత్య పోరు నెలకొందని ప్రచారం సాగుతోంది. ప్రాధాన్యం తగ్గించే కుట్రలు సహించలేకే చిన్న శ్రీను వైఎస్సార్సీపీని వీడారని ఆయన అనుచర వర్గం స్పష్టం చేస్తోంది. చిన్న శ్రీను రాజీనామా ఉమ్మడి విజయనగరం జిల్లా వైసీపీ శ్రేణుల్లో తీవ్ర కలకలం రేపింది.

## అభివృద్ధితో ఓటు బ్యాంక్‌ను పెంచుకుందాం

-మొదటిపేజీ తరువాయి

అన్ని ప్రాజెక్టులు పూర్తయితే 1250 నుంచి 1400 టీఎంసీల నీరు నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. గూగుల్ వంటి డేటా సెంటర్లతో లక్షల మందికి ఉపాధి, ఉద్యోగాలు వస్తాయని, నీటి లభ్యత సమస్యే కాదని చంద్రబాబు స్పష్టం చేశారు. 'గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాలను టీం స్పిరిట్‌తో ఆధార సహితంగా తిప్పికొట్టాలి. కుప్పం వెళ్లి టీచర్లను బెదిరించే స్థాయికి వైఎస్సార్సీపీ అనుకూల మీడియా దిగజారింది. ఇలా బరితెగించేవారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. జెన్‌జీ ఆలోచనలను పరిగణనలోకి తీసుకుంటూ రియల్‌టైమ్ నిర్ణయాలతో ముందుకెళ్లాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా సక్సెస్ స్టోరీలు సృష్టించి ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని' చంద్రబాబు సూచించారు. ఉచిత ఇసుక విధానంపై కూడా సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలిచ్చారు. ప్రజలకు ఉచితంగా ఇసుక అందించేందుకు ప్రభఉత్వం ఏడాదికి రూ.1000 కోట్ల ఆదాయాన్ని వదులుకుంటోందని చెప్పారు. ఇతర రాష్ట్రాలకు ఇసుక అక్రమ తరలింపును అడ్డుకోవాలని ప్రతి ఇసుక రీచ్‌లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. మద్యం విక్రయాల్లో ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి అదనంగా వసూలు చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియోజకవర్గాల్లో దీర్ఘకాలిక సమస్యలను సుమోటోగా పరిష్కరిస్తే ఎమ్మెల్యేలకు మంచి బ్రాండ్ వస్తుందన్నారు.

ఎల్‌నినో దెబ్బకు రాష్ట్రంలో నీటి సంక్షోభం ముంచుకొస్తోందని, అప్రమత్తంగా ఉండి పరిస్థితిని సమర్థంగా ఎదుర్కోవాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. 54 శాతం వర్షపాత లోటు నమోదైన వేళ, రిజర్వాయర్లలో నీటి నిల్వలు 737 నుంచి 530 టీఎంసీలకు పడిపోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల రాబోయే రోజుల్లో మరిన్ని సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.

"జెన్?జీ ఆలోచనలు పరిగణనలోకి తీసుకుని, నిర్ణయాలు తీసుకోవాలి. రియల్‌టైమ్ నిర్ణయాలతో దూకుడుగా జెన్?జీ ఉంది. ఉచిత ఇసుక. ఇతర రాష్ట్రాలకు వెళ్తే అడ్డుకోవాలి. ఏటా రూ.వెయ్యి కోట్ల ఆదాయం వదులుకుని ఉచిత ఇసుక ఇస్తున్నాం. స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ మనమే గెలవాలి. సర్, రిజర్వేషన్లపై కొంతమంది కోర్టులకు వెళ్లారు. మేయర్లు, ఛైర్మన్లను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకోవాలని నిర్ణయించాం. ఎలాంటి అవకతవకలు లేకుండా చూడాలనే ఈ ప్రక్రియ చేపట్టాం."–చంద్రబాబు, ముఖ్యమంత్రి

## 13 రంగాలతో ఇండస్ట్రియల్ కారిడార్లు

-మొదటిపేజీ తరువాయి

తాడికొండ, తుళ్లూరు, అమరావతి మండలాల్లో గ్రామసభలు పూర్తి చేసి, చురుగ్గా భూములను సమీకరిస్తోంది. రాజధాని ప్రాంతంలో తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ ప్రాంతాలను కలుపుతూ మొత్తం 26 గ్రిడ్ రోడ్లను నిర్మిస్తున్నారు. ఈ రోడ్లను నేరుగా ఐఆర్ఆర్‌తో అనుసంధానం చేయనున్నారు. ఫలితంగా ఐఆర్ఆర్ నుంచి రాజధానిలో ఎక్కడికైనా సులభంగా రాకపోకలు సాగించే వీలు కలుగుతుంది.

### పర్యావరణ పరిరక్షణ

ఐఆర్ఆర్, ఓఆర్ఆర్ మధ్యలో టౌన్‌షిప్‌లు, అభివృద్ధి కారిడార్లు ఏర్పాటు చేయనున్నారు. అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు సైతం సీఆర్డీఏ పెద్దపీట వేస్తోంది. ఈ మేరకు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

ఐఆర్ఆర్, ఓఆర్ఆర్ మధ్య ఉన్న సారవంతమైన వ్యవసాయ భూములను రక్షిత ప్రాంతాలుగా గుర్తిస్తారు. చట్టబద్ధంగా వాటిని పట్టణీకరణ నుంచి కాపాడతారు.

తెనాలి, గుడివాడ ప్రాంతాల్లో భారీ లాజిస్టిక్ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు.

మురుగు నీటి శుద్ధి, మంచినీటి శుద్ధి ప్లాంట్ల కోసం ప్రత్యేకంగా స్థలాలు కేటాయిస్తారు.

నదులు, ఉప నదులు, కొండలను రక్షిత ప్రాంతాలుగా గుర్తించి ప్రత్యేక జోన్‌లుగా ప్రకటిస్తారు.

రాజధాని పరిధిలోని సాంస్కృతిక, వారసత్వ ప్రదేశాలను స్మారక చిహ్నాలుగా పరిరక్షిస్తారు. ప్రభుత్వం ఈ ప్రణాళికలను ఆమోదించిన వెంటనే తదుపరి ప్రక్రియ ప్రారంభమవుతుంది.

13 రంగాలతో ఇండస్ట్రియల్ కారిడార్లు : ఐఆర్ఆర్‌కు భూసమీకరణ కొలిక్కి వస్తుండటంతో, ఆ మార్గం వెంట చేపట్టాల్సిన అభివృద్ధి ప్రణాళికలపై సీఆర్డీఏ ప్రధానంగా దృష్టి సారించింది. మాస్టర్ ప్లాన్ ఆధారంగా, స్థానిక వనరులను వినియోగించుకుంటూ కారిడార్లను డిజైన్ చేస్తోంది. జాతీయ రహదారులతో ఐఆర్ఆర్ అనుసంధానమయ్యే ప్రాంతాలు ఇందులో కీలకం కానున్నాయి. మొత్తం 13 రంగాలకు చెందిన పరిశ్రమలతో అభివృద్ధి కారిడార్లను ఏర్పాటు చేయనున్నారు. ఆహార శుద్ధి (ఫుడ్ ప్రాసెసింగ్), టెక్స్‌టైల్స్, నాన్ మెటాలిక్ మినరల్స్, ఆటోమొబైల్, రబ్బర్ అండ్ ప్లాస్టిక్, ఫార్మా, ఎలక్ట్రానిక్స్, ఫ్యాబ్రికేటెడ్ మెటల్స్, పర్యాటకం, ఏరోస్పేస్, లాజిస్టిక్స్, ఐటీ, ఆక్వాకల్చర్ రంగాల పరిశ్రమలను ఇక్కడ భారీగా ప్రోత్సహించనున్నారు.

## స్టీల్ ప్లాంట్ ఆస్తులు వేలం

**విశాఖపట్టణం :** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ మిగులు భూముల్ని మరోసారి వేలం నిర్వహించబోతున్నారు. విశాఖపట్నంలోని హెచ్‌బీ కాలనీ, గాజువాక ఆటోనగర్ ప్రాంతం ఉన్న 459 ప్లాట్ల విక్రయానికి ఎన్ఎల్ఎంసీ (నేషనల్ ల్యాండ్ మానిటైజేషన్ కార్పొరేషన్) రూ.858.68 కోట్ల రిజర్వ్ ధరతో ఈ?ఆక్షన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. నిధుల సమీకరణ, అసెట్ మానిటైజేషన్‌లో భాగంగా వేలంపాటకు సిద్ధమైనట్లు పేర్కొన్నారు. విశాఖపట్నంలోని సీతమ్మధార పరిధిలో ఉన్న హెచ్‌బీ కాలనీలో 456 ప్లాట్లు 87,949.77 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్నాయి.. వాటిని రూ.838.93 కోట్ల రిజర్వ్ ధరతో వేలానికి సిద్ధమయ్యారు. అలాగే గాజువాక ఆటోనగర్‌లోని బ్లాక్? 2లో 2,728 చదరపు గజాలలో, మూడు బ్లాక్?3లోని 2894.44 చదరపు గజాల్లో ఉన్న రూ.19.75 కోట్లు విలువైన ప్లాట్లను వేలం వేయనున్నారు.ఈ ఏడాది అక్టోబర్ 12వతేదీన ఉదయం 11 గంటల నుంచి 243 ప్లాట్లకు.. 16వతేదీన ఉదయం 11 గంటల నుంచి 216 ప్లాట్లకు వేలం నిర్వహించనున్నారు. అక్టోబర్ 12న 243 ప్లాట్లకు సంబంధించి వేలంలో పాల్గొనేవారు అక్టోబర్ 8 సాయంత్రం 5 గంటలలోపు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అధికారులు సూచించారు. అక్టోబర్ 16న 216 ప్లాట్లకు సంబంధించి వేలంలో పాల్గొనేవారు అక్టోబర్ 14 సాయంత్రం 5 గంటలలోపు రిజిస్ట్రేషన్

# గుంతకల్లు మున్సిపల్ ఎన్నికలే వైస్సార్సీపీ లక్ష్యం







## వైఎస్సార్‌సీపీ శ్రేణులకు వైవీఆర్ దిశానిర్దేశం.

**గుంతకల్లు సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి):** రాబోయే మున్సిపల్ ఎన్నికలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని, ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ వై. వెంకటరామిరెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం వైవీఆర్ క్యాంప్ కార్యాల యంలో మున్సిపల్ ఎన్నిక ల సన్నద్ధతపై పార్టీ నాయకు లు, ఆశావహ అభ్యర్థులతో దిశానిర్దేశం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వై. వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని పార్టీ నాయకులు, కార్యకర్త లు క్షేత్రస్థాయిలో ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు. ప్రతి వార్డులో పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు, ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం నిరంతరం ప్రజల మధ్య ఉండాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేయాలను కునే అభ్యర్థులు ఇప్పటి నుంచే ప్రజలతో మమేకమై, వార్డు స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తే గుంతకల్లు మున్సిపాలిటీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ ఎన్నికల ఆశావహ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యూటీ పార్లర్ ప్రరంబించిన శ్రీమతి బీసీ ఇందిరారెడ్డి



**నంద్యాల:సెప్టెంబర్=08 ప్రజాజ్యోతి** మంత్రి శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి గారి వ్యక్తిగత గన్‌మెన్ శ్రీ ప్రసాద్ రెడ్డి గారి ఆహ్వానం మేరకు, నంద్యాల పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన లత బ్యూటీ పార్లర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, లత బ్యూటీ పార్లర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసి, వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## విద్యా రంగంలో అత్యంత స్ఫూర్తిని నింపుతోన్న స్మార్ట్ కిచెన్ వ్యవస్థ

నిర్వహణపై ప్రశంశల వర్షం కురిపించిన "జైకా" ప్రతినిధి యుమికో ఓనిషి,
నీతీ ఆయోగ్ ఆరోగ్యం పోషణ ప్రత్యేక నిపుణులు మోహిత్ సూద్




**చెన్నూరు ,సెప్టెంబర్ ,8,** చెన్నూరు మండలం కొండపేట జెడ్పి హైస్కూలులోని స్మార్ట్ కిచెన్ నిర్వహణ తీరును మంగళవారం పరిశీలించిన జైకా టీమ్ లీడర్ యుమికో ఓనిషి. నిర్వహణా తీరును ఒక్కొక్క విభాగం వారీగా జైకా, నీటీ ఆయోగ్ ప్రతినిధులకు క్షుణ్ణంగా వివరించిన కడపజిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.అనంతరం చెన్నూరు మండల కేంద్రంలోని చెన్నూరు జిల్లా పరిష బాలికల ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం అమలును పరిశీలించిన జైకా ప్రతినిధి యుమికో ఓనిషి స్మార్ట్ కిచెన్ ద్వారా సరఫరా చేయబడిన మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి స్వయంగా విద్యార్థులతో కలిసి విద్యార్థులతో కలిసి రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేసిన జైకా ప్రతినిధి యుమికో ఓనిషి విద్యార్థినులతో పాటు ముగ్గురు సహపంక్తి భోజనాన్ని చేసిన జైకా ప్రతినిధి యుమికో, నీతీ ఆయోగ్ ప్రతినిధి మోహిత్ సూద్, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి వారితోపాటు మధ్యాహ్న భోజనాన్ని పిల్లలతో కలిసి భోంచేసిన జేసీ డా. నిధిమీనా, సమగ్ర సర్వ శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏపీ సి అనురాధ డి ఆర్ డి ఏ తెలుగు పిడి రాజలక్ష్మి అధికారులు పిల్లలతో కలిసి భోజనం చేశారు, ఈ సందర్భంగా స్మార్ట్ కిచెన్ వ్యవస్థ, మధ్యాహ్న భోజనం పథకంపై పిల్లలు తయారీ చేసిన పోస్టర్లను చదివి వినిపించిన జిల్లా కలెక్టర్.విద్యార్థులు, స్టాఫ్ అందరితో ఫోటో షూట్ లో పాల్గొన్న అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడి.. స్మార్ట్ కిచెన్ వ్యవస్థ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన జైకా ప్రతినిధి యుమికో ఓనిషి మాట్లాడుతూ విద్యారంగంలో అత్యంత స్ఫూర్తిని నింపుతున్న స్మార్ట్ కిచెన్ వ్యవస్థ నిర్వహణపై ప్రశంసల వర్షం కురిపించారు, పిల్లలతో కలిసి సమిష్టి భోజనం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు, ఈ కార్యక్రమంలో డీఈవో శంషుద్దీన్, తాసిల్దార్ విజయకుమారి, మండల విద్యాశాఖ అధికారులు, సునీత 1 సునీత 2 వెలుగు ఏపిఎం వెంకటేష్ స్థానిక అధికారులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

## ప్రతి విద్యార్థి హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలి

**జాతీయ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సూచనలతో దిశా(డిస్ట్రిక్ట్ ఇంటిగ్రాటెడ్ స్ట్రాటెజీ ఫర్ హెచ్ఐవి/ఎయిడ్స్)కాకినాడ జిల్లా ఆధ్వర్యంలో మినర్వా కళాశాల నందు ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగినది.**



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ (సెప్టెంబర్ 8)** మినర్వా కాలేజి ఛైర్మన్ మురళీ కృష్ణ గారు అధ్యక్షతన ఈ కార్యక్రమంనకు ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం- ఐ.సి.టి.సి. కౌన్సిలర్ . రమణ విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి హెచ్.ఐ.వి.పై అవగాహన కలిగి సరైన మార్గంలో చికిత్స పొందినట్లాయిత ఆరోగ్యకరమైన జీవితం మన సొంత అని పిలుపునిచ్చారు.అనంతరం ఏపీసాక్స్ ముద్రించినటువంటి ఐ.ఈ.సి మెటీరియల్ ని విద్యార్థులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మినర్వా కాలేజి ప్రిన్సిపల్.హరిబాబు లాబ్ టెక్నీషియన్ . రాజ్ కుమార్ లింక్ వర్కర్ స్కీంసూపర్ సూపర్ వైజర్ రామక్రిష్ణ .. కుమారి విద్యార్దులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చేబ్రోలులో జిల్లా వ్యవసాయ అధికారి వి.టి. రామారావు సుడిగాలి పర్యటన

మల్బరీ తోటలు, ప్రత్తి పంటల పరిశీలన
జోన్ పద్ధతి సాగుతోనే సమస్యకు పరిష్కారం
రేపటి నుంచి కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులపై అవగాహన సదస్సులు





**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** జిల్లా వ్యవసాయ అధికారి వి.టి. రామారావు మంగళ వారం చేబ్రోలు గ్రామంలో సుడిగాలి పర్యటన చేశారు. గ్రామంలో సాగులో ఉన్న ప్రత్తి, మల్బరీ పంటలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ పర్యటనలో పట్టు రైతులు తమ సమస్యలను జిల్లా వ్యవసాయ అధికారి దృష్టికి తెచ్చారు. ప్రత్తి పంటకు కొట్టే పురుగుల మందుల వల్ల పట్టుపురుగులకు తీవ్ర హాని జరుగుతోందని, దీనివల్ల పట్టుగూడు కట్టడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై జిల్లా వ్యవసాయ అధికారి స్పందిస్తూ.. ప్రత్తి పంటకు, మల్బరీ తోటలకు 'జోన్ పద్ధతి' ద్వారా విడివిడిగా సాగు చేస్తేనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని అభిప్రాయపడ్డారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులకు త్వరలోనే సమగ్ర నివేదిక సమర్పిస్తామని రైతులకు హామీ ఇచ్చారు.అనంతరం కౌలు రైతుల బ్యాంకు రుణాలపై ఆయన సమీక్షించారు. రేపటి నుండి వారం రోజుల పాటు ప్రతి 'రైతు సేవా కేంద్రం' పరిధిలో కౌలు రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అవగాహన కల్పించడంతో పాటు, వారికి దగ్గరలో ఉన్న బ్యాంకుల ద్వారా రుణాలు అందేలా చొరవ చూపాలని సిబ్బందికి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు పి. స్వాతి, మండల వ్యవసాయ అధికారి కె.వి.వి. సత్యనారాయణ, సెరికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ బి. గీతా రాణి, పట్టు పరిశ్రమ శాస్త్రవేత్త ఇ. భువనేశ్వరి, రైతు సేవ కేంద్రం సిబ్బంది పైల రాజా, పుట్ట ఉదయ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

## సాటి రైతుకు మద్దతు- కంపెనీ -అధికారుల దౌర్జన్యం- అక్రమ అరెస్ట్

-ఉదయం పోలీసు అధికారులు అక్రమ అరెస్ట్
సొంత పూచీకత్ పై మధ్యాహ్నం విడుదల



ఒకటి కాదు, పది టవర్ల వేయండి, కానీ జాతీయ రూల్స్ ప్రకారం నడవలేని స్థితిలో ఉన్న ప్రైవేటు టవర్ల కంపెనీల ప్రతినిధులుదేశమంతా ఒకటి, అనంతపురం జిల్లా కు మాత్రమే ఒక రూల్,మొదటి నుంచి చెబుతున్నా కూడా ఈరోజు వరకు కూడా జిల్లా అధికారులు కానీ యంత్రాంగం గాని ఏమాత్రం స్పందించకుండా, వనేషన్-వన్ గ్రేడ్ అంటారు కానీ రూల్స్ చూస్తే అనేక లొసుగులు ఉన్నాయి, ఇవి అడిగినందుకు. ఉదయం పోలీసు అధికారులు అరెస్ట్ సొంత పూచీకత్ పై మధ్యాహ్నం విడుదల అందులో భాగంగా ఈరోజు నేషనల్ హైవే కి అనుకొని ఉన్నటువంటి ప్రైవేట్ పట్టా భూమిలో, ప్రైవేటు పవర్గ్రిడ్ వారు టవర్ వేస్తూ, సాటి రైతులను ఇబ్బంది పెడుతున్నారని తెలిసి, వారికి మద్దతుగా, సంఘీభాగంగా వెళ్లడం జరిగినది .కానీ కంపెనీ అధికారులతో చర్చించి, నేషనల్ గైడ్లైన్స్ ప్రకారం ఇవ్వండి లేదా ఇది నేషనల్ ప్రాజెక్ట్ అని మాత్రం ఎక్కడా చెప్పకండి. ఇది మీ ప్రైవేట్ ప్రాజెక్ట్ మాత్రమే అని చెప్పండి, ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క రేటు ఎలా సాధ్యమవుతుంది ఏమి జరుగుతోంది దీనిపై త్వరలోనే ఏసీబీ విచారణ జరగాలని కూడా రైతాంగం తరపున మేము కోరుకుంటున్నాము అని డాక్టర్ కోనంకి శ్రీధర్ చౌదరి తెలిపారు.

## కూడేరు నీటి సమస్యపై జిల్లా కలెక్టర్‌కు వినతి



**సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు:-** కూడేరు మండలంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యలను అనంతపురం జిల్లా కలెక్టర్ గారి దృష్టికి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త శ్రీ వై. విశ్వేశ్వర్ రెడ్డి గారు తీసుకెళ్లారు.ఎండిపోతున్న బోర్లు, పండ్ల తోటలు, తాగునీటి ఇబ్బందులను కలెక్టర్ గారికి వివరించి, ముద్దలాపురం, కరుట్లపల్లి, ఇప్పేరు, అరవకూరు, సీర్పి చెరువులను హంద్రీ-నీవా నీటితో తక్షణమే నింపాలని కోరారు రైతుల పంటలను, పండ్ల తోటలను కాపాడటంతో పాటు ప్రజలు, పశువుల తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ రాయలసీమ అధికార ప్రతినిధి రమణ,జిల్లా అధికార ప్రతినిధి సీపీ వీరన్న, కూడేరు మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల లో ఐ న్యూస్ ఛానల్ జర్నలిస్టుల అరెస్ట్‌పై నిరసన




**నంద్యాల:సెప్టెంబర్=08 ప్రజాజ్యోతి నంద్యాల:** ఐ న్యూస్ ఛానల్ రిపోర్టర్లపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ నంద్యాల జిల్లా జర్నలిస్టుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పాత్రికేయులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ముందుగా ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో బాధిత జర్నలిస్టుల కుటుంబ సభ్యులను కలిసి ఐక్య వేదిక ప్రతినిధులు ధైర్యం చెప్పారు. జర్నలిస్టుల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ నుంచి జిల్లా ఎస్పీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అర్ధరాత్రి సమయంలో జర్నలిస్టుల ఇళ్లకు వెళ్లి అరెస్ట్ చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ సునీల్ షరాన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

## ఘనంగా నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**ప్రజాజ్యోతి సెప్టెంబర్ 8**



ప్యాపిలి మండలం హుసేనాపురం గ్రామంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. త్రైత శాఖము-48లో భాగంగా, త్రిమత ఏకైక గురువు, త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో ఉ బ్యూటీ పార్లర్ ప్రరంబించిన శ్రీమతి బీసీ ఇందిరారెడ్డి

నంద్యాల:సెప్టెంబర్=08
ప్రజాజ్యోతి

మంత్రి శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి గారి వ్యక్తిగత గన్‌మెన్ శ్రీ ప్రసాద్ రెడ్డి గారి ఆహ్వానం మేరకు, నంద్యాల పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన లత బ్యూటీ పార్లర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, లత బ్యూటీ

## కట్టెలతో గొడ్డలితో దాడ్డి



**బనగానపల్లె=సెప్టెంబర్=08 ప్రజాజ్యోతి** బనగానపల్లె మండలం పసుపల తాండా గ్రామానికి చెందిన మూడావత్ నాగమ్మ భాయి (వయసు 65 సంవత్సరాలు) పై కళ్ళం విషయం పై టీడీపీ నాయకులు రాజు నాయక్,హర్షవర్ధన్ నాయక్ లు కట్టెలు,గొడ్డలితో దాడిదాడి ఘటన లో తీవ్రంగా గాయపడిన మహిళ... బాధితురాలి ని బనగానపల్లె ఏరియా ఆసుపత్రి కి తరలింపు. ఆసుపత్రిలో బాధితురాలిని పరామర్శించిన బనగానల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఉదయం సంఘటన జరిగిన ఇప్పటివరకు కేసు నమోదు చేయకపోవడం పోలీస్ లు గమనార్హం.... బనగానపల్లె మా జీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బాధితురాలిని పరామర్శించడానికి వస్తున్నాడని హుటాహుటిన ఆసుపత్రికి చేరుకొన్న పోలీస్ లు.పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నూలు కు తరలింపు....

## నిరుపేదల కల సహకారం అయ్యేవరకు సిపిఐ పోరాటం చేస్తాం

**సిపిఐ మండల కార్యదర్శి. శివయ్య**

**ఇల్లు లేని నిరుపేదలకు మూడు సెంట్ల స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు ఇవ్వాలి**



**పలుకూరు, సెప్టెంబర్ 8: ప్రజాజ్యోతి** పలుకూరు గ్రామ సచివాలయం 1 పరిధిలో ఇల్లు లేని నిరుపేదలకు మూడు సెంట్ల ఇంటి స్థలం మంజూరు చేసి, ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.4 లక్షలు ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ మంగళవారం గ్రామ సచివాలయం–1లో ఈవో గారికి వినతి పత్రం అందజేశారు.ఇల్లు లేని పేద కుటుంబాలు ఎన్నో సంవత్స రాలుగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్నాయని, ప్రభుత్వం వారికి ప్రాధాన్యతనిచ్చి అర్హులైన ప్రతి కుటుంబానికి మూడు సెంట్ల స్థలం కేటాయించాలని కోరారు. అలాగే ఇంటి నిర్మాణ సామగ్రి ధరలు పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం అందించే గృహ నిర్మాణ ఆర్థిక సహాయాన్ని రూ.4 లక్షలకు పెంచి, అర్హులైన లబ్ధిదారులకు త్వరగా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఇల్లు లేని నిరుపేదల నుంచి అర్జీలను స్వీకరించి, వారి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని ఈవో గారిని కోరారు. పలుకూరు గ్రామ నిరుపేదలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బనగానపల్లె మండల కార్యదర్శి శివయ్య సిపిఐ సీనియర్ సీనియర్ నాయకులు లక్ష్మయ్య చిన్నబాలి సుబ్బరాజు మహిళలు పాల్గొన్నారు

## 11న మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్

**గొల్లప్రోలు(ప్రజా జ్యోతి)** సెప్టెంబర్ 11వ తేదీ (శుక్రవారం) అనగా గొల్లప్రోలు మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు జనవిజ్ఞాన వేదిక మండల ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.గొల్లప్రోలు మెయిన్ రోడ్డులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఈ పరీక్షకు వేదిక కానుంది. ఈ మేరకు జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు ఏలేటి నాని బాబు, చెకుముకి కన్వీనర్ అనిశెట్టి సీతారామరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓ. పాపారావు సంయుక్తంగా వివరాలు వెల్లడించారు. పాఠశాల స్థాయి చెకుముకి పరీక్షల్లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులు మాత్రమే ఈ మండల స్థాయి పోటీలకు అర్హులు ఈ పోటీలను జూనియర్స్, సీనియర్స్ విభాగాలుగా నిర్వహిస్తారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 10:00 గంటలకల్లా పాఠశాలకు చేరుకుని తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.సరిగ్గా ఉదయం 10:30 గంటలకు టాలెంట్ టెస్ట్ ప్రారంభమవు తుంది.మండలంలోని అర్హులైన విద్యార్థులందరూ సకాలంలో పరీక్షకు హాజరయ్యేలా సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులు చొరవ చూపి, సహకరించాలని వారు కోరారు.

## 108 వాహనంలో ప్రసవం...

**బిడ్డను అప్పగిస్తున్న 108 ఈఎంటి వెంకటేశ్వర్ రెడ్డి ....**



**చాగలమర్రి , సెప్టెంబర్ 8( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండల పరిధిలోని ఒంటి గుడిసె తాండాకు చెందిన రేణుక భాయ్ అను నిండు గర్భిణీ ప్రసవ నొప్పులు రాగా మంగళవారం 108 వాహనంలో ఓ జి తండా నుంచి ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళుతుండగా మార్గమధ్యలో ఆడబిడ్డను ప్రసవించింది. అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి వెంకటేశ్వర్ రెడ్డి, పైలెట్ బ్రహ్మానంద రెడ్డి లు ఇంత జాగ్రత్తగా బిడ్డను అప్పగించడం జరిగింది. సురక్షితంగా వాహనంలో చేర్చినందుకు సిబ్బందిని పలువురు అభినందించారు.

## అర్హులైన లబ్ధిదారులు పింఛన్లకు అప్లై చేసుకోవాలి.......




**చాగలమర్రి , సెప్టెంబర్ 08( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రి టిడిపి కార్యాలయంలో నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ స్పోక్ పర్సన్ చల్లా నాగరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వం పెన్షన్ కు అర్హులైన అన్ని రకాల లబ్ధిదారులు అప్లై చేసుకొనుటకు ఈనెల 7వ తేదీ నుండి 16వ తేదీ వరకు గ్రామ సచివాలయాల్లో వారి సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఈ ప్రభుత్వంలో ఎన్నికల కంటే ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలే కాకుండా ప్రజల అభివృద్ధి కొరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు నిధులు తేవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా ఈ ప్రభుత్వంలో మెగా డీఎస్సీ, పోలవరం ప్రాజెక్టు, వెలిగొండ ప్రాజెక్టు, సోలార్ వ్యవస్థ, రాజధాని నిర్మాణం ఇలాంటివి చెప్పుకుంటూ పోతే అన్ని విధాలుగా రాష్ట్ర అభివృద్ధి ముందుకు సాగుతుందని అన్నారు. అంతేకాకుండా దేశంలో బెస్ట్ సీఎంగా చంద్రబాబునాయుడు గారు గుర్తింపు తెచ్చుకున్నారని ఈ సందర్భంగా ఆయనకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహుడు, వీరం రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, టైలర్ భాష, రామతీర్థం, బషీర్, కరిముల్లా, ఆవుల ప్రతాప్, ఆళ్లగడ్డ, నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కసినేని ఓబులేసు, బాల దస్తగిరి, కామిశెట్టి మధు, మహేంద్రచారి, దాదాపీర్, మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఈబీసీ కాలనీ రోడ్ల సమస్యపై కమిషనర్‌కు వినతి ప్రగతి పనులు జరుగుతున్నా... ఇంకా వేగం పెరగాలి




**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పురపాలక సంఘంలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నప్పటికీ, 20వ వార్డు ఈబీసీ కాలనీలో ఇంకా పరిష్కారం కావాల్సిన రోడ్ల సమస్యపై జనసేన, బీజేపీ నాయకులు కాలనీలో రోడ్లు పూర్తిగా దెబ్బతిని, గుంతలమ యంగా మారడంతో చిన్నపాటి వర్షానికే ప్రజలు పడుతున్న ఇబ్బందులను గొల్లప్రోలు మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి దృష్టికి తీసుకెళ్లారు.పట్టణంలో జరుగుతున్న ఇతర ప్రగతి పనుల తరహాలోనే, ఈబీసీ కాలనీలోని ప్రజల ఇబ్బందులను కూడా తొలగించేందుకు తక్షణమే నూతన రోడ్ల నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ జనసేన నాయకురాలు మేడిశెట్టి నాగమణి కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే పురపాలక సంఘం పరిధిలో పలు వార్డులు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని, అదే రీతిలో ఈ కాలనీని కూడా మరింత ఆధునీకరించాలని వారు కోరారు.ఈ సమస్యపై సానుకూలంగా స్పందించిన కమిషనర్, పట్టణ సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా పనులు చేస్తున్నామని చెప్తూ, ఈబీసీ కాలనీలో కూడా త్వరలోనే రోడ్ల అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకురాలు మేడిశెట్టి నాగమణి, జన సైనికురాలు సువర్ణ, బీజేపీ ఉపాధ్యక్షులు దొడ్డపట్ల జితేంద్ర, జాగు వేణు బాబు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలులో ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

**ప్రజలు, పర్యావరణం, సుసంపన్నత కోసం న్యాయ సాక్షరతపై అవగాహన సదస్సు**







**గొల్లప్రోలు, సెప్టెంబర్ 8: (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని "ప్రజలు, పర్యావరణము, సుసంపన్నత కోసం న్యాయ సాక్షరత" అనే అంశంపై మంగళవారం ఒక ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 12వ ఏడీజే కోర్టు ప్యానెల్ న్యాయవాది మర్రి సత్యవతి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ హక్కులతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత న్యాయ సేవల గురించి, వాటిని ఎలా వినియోగించుకోవాలో విద్యార్థులకు, ప్రజలకు సులభ శైలిలో వివరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఆమె మొక్కను నాటి, పర్యావరణ పరిరక్షణ యొక్క ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్యానెల్ లెవెల్ వాలంటీర్ మొండి సూరిబాబు మాట్లాడుతూ, పర్యావరణ హక్కులు మరియు ప్రజల బాధ్యతలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మండల విద్యాశాఖ అధికారి వెంకట శివప్రసాద్ మాట్లాడుతూ.. సమాజంలో ప్రజలు, కార్మికులు, బాలలు, వృద్ధులు మరియు వినియోగదారుల హక్కుల రక్షణకు ఉన్న న్యాయపరమైన రక్షణల గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు.ఈ సదస్సులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓరుగంటి పాపారావు, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, సీఆర్ఎంటీ ఆకుల రామకృష్ణ, పాఠశాల సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా అమలాపురపు హరికృష్ణ

**- నవ్యాంధ్రప్రదేశ్ అసోసియేషన్ ప్రతినిధులచే ఏకగ్రీవ ఎన్నిక**

**- నవ్యాంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గంలో కీలక బాధ్యత**



**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్:** నవ్యాంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ( రిజిస్ట్రేషన్ నెం : 309/2026 ) జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా అమలాపురపు హరికృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన అసోసియేషన్ ఏర్పాటు ,రాష్ట్ర స్థాయి కార్యవర్గ ఎన్నికల నేపథ్యంలో విజయవాడలో నిర్వహించి న సమావేశంలో సభ్యులు ప్రతినిధులు ఏకతాటిపైకి వచ్చి ఆయనను జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ వైద్య ,ఆరోగ్య శాఖ పరిధిలో పనిచేస్తు న్న అన్ని కేటగిరీల ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమం ,హక్కుల సాధన ,ఉద్యోగ భద్రత కోసం అసోసియేషన్ పక్షాన నిరంతరం కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న అసోసియేషన్ సభ్యులు, ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.మెడికల్ అండ్ హెల్త్ విభాగంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అందిస్తున్న సేవలు ఎంతో కీలకమైనవని, తమ సేవలను గుర్తించి ఉద్యోగుల సంక్షేమానికి మరింత ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.అసోసియేషన్‌ను బలోపేతం చేసేందుకు సభ్యులందరి సహకారంతో ముందుకు సాగుతానని హరికృష్ణ తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం పేర్కొన్నారు.

## ఆశ వర్కర్లు అవగాహన కల్పించాలి... డాక్టర్ ప్రత్యూష

**ఆశా డే సందర్భంగా**

**మాట్లాడుతున్న ప్రభుత్వ వైద్యులు ప్రత్యూష**



**చాగలమర్రి , సెప్టెంబర్ 8 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** అ క్రియేటెడ్ సోషల్ హెల్త్ యాక్టివిస్ట్ ( ఆశ ) కార్యకర్తలు ప్రజలకు పలు వ్యాధులపై అవగాహన కల్పించాల్సిన కీలకమైన ఆరోగ్య వారధులుగా పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రభుత్వ వైద్యశాల వైద్యులు డాక్టర్ ప్రత్యూష అన్నారు. మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలోని సమావేశ భవనంలో ఆరోగ్య, ఆశా వర్కర్లకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణలో భాగంగా పోషకాహారం వైద్య పరీక్షలు చేయించడం, సురక్షిత ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలన్నారు. రోగ నిరోధక టీకాలు, వ్యక్తిగత పరిసరాల పరిశు భ్రత పై అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ సేవలను సమన్వయపరిచే విధంగా ఉండాలన్నారు. వ్యాధుల నియంత్రణలో భాగంగా గ్రామీణ ప్రాంత ఆరోగ్య కమిటీలో సభ్యులుగా ఉంటూ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో హెల్త్ సూపర్వైజర్ రామలింగారెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి, హెల్త్ అసిస్టెంట్లు మనోహర్, ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్లతో పాటు సి ఇ ఆర్ డి ఎస్ ఆళ్లగడ్డ బ్రాంచ్ ఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించే ఏపీ సాక్స్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి-కాకినాడ ట్రాఫిక్ 1 సీఐ ఎన్ రమేష్

**--సిగ్నల్స్,హెల్మెట్,నంబర్ ప్లేట్లపై ట్రాఫిక్ పోలీసుల అవగాహన**




**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కాకినాడ ట్రాఫిక్–1 ఇన్‌స్పెక్టర్ ఎన్ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం నగరంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.ట్రాఫిక్ సిగ్నల్స్ నిబంధనలు పాటించాలని,ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.వాహనం నడుపుతూ సెల్‌ఫోన్‌లో మాట్లాడకూడదని,నిబంధనలకు అనుగుణమైన నంబర్ ప్లేట్లను మాత్రమే వినియోగించాలని తెలిపారు.ఫ్యాన్సీ,అక్రమ నంబర్ ప్లేట్లు వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు,జరిమానాలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్–1 ఇన్‌స్పెక్టర్ ఎన్ రమేష్,సిబ్బంది పాల్గొన్నారు.

## అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలి

**-ప్రత్తిపాడు న్యాయవాదులు**

**న్యాయవాదుల భద్రత, సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తక్షణమే అమలు చేయాలని డిమాండ్**

**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** న్యాయవాదుల రక్షణ కోసం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు నిరసన చేపట్టారు.ప్రత్తిపాడు జూనియర్ సివిల్ జడ్జి లంక గోపినాథ్‌కు వినతిపత్రం అందించి కోర్టు విధులను బహిష్కరించారు.బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజాల చిట్టిబాబు మాట్లాడుతూ న్యాయవాదులు వృత్తి విధులు నిర్వహించే సమయంలో ఎదుర్కొంటున్న దాడులు, బెదిరింపుల నుంచి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టం అత్యవసరమన్నారు. న్యాయవాదుల భద్రత,సంక్షేమం,వృత్తి గౌరవాన్ని కాపాడేందుకు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బార్ ట్రెజరర్ అవసరాల దేవి,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ మంచికంటి శ్రీనివాస భారతి,ఎగ్జిక్యూటివ్ సభ్యుడు రాయి అచ్యుత రామారావు,బార్ మాజీ అధ్యక్షులు చిట్టంశెట్టి పుల్లయ్య,బుగత వెంకట శివన్నారాయణ,సీనియర్ న్యాయవాదులు పలివెల నాగేంద్ర రాజు,కాపుశెట్టి శ్రీనివాసరావు,ఆకాశపు మల్లేశ్వరరావు,రెడ్నం వెంకటరెడ్డి,దాడి రవిచంద్ర, జోగా ప్రసాద్, అలమండ రాఘవ స్వామి,వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# భూకబ్జా యత్నాన్ని అడ్డుకుని న్యాయం చేయాలి

## నాగళ్ల సూరిబాబుపై చర్యలు తీసుకోవాలని

## నాగళ్ల సుబ్బలక్ష్మి విజ్ఞప్తి



**యు.కొత్తపల్లి: (ప్రజా జ్యోతి)** తమకు సంబంధించిన భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న నాగళ్ల సూరిబాబుపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు రక్షణ కల్పించాలని శ్రీరాంపురం గ్రామం రమణక్కపేటకు చెందిన నాగళ్ల అప్పన్న భార్య పంపమ్మ, కుమారుడు వెంకటరమణ భార్య నాగళ్ల సుబ్బలక్ష్మి అధికారులను, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను మీడియా ద్వారా కోరారు. ఈ సందర్భంగా నాగళ్ల సుబ్బలక్ష్మి మాట్లాడుతూ.. శ్రీరాంపురం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 85/3లో 6 ఎకరాల 20 సెంట్ల భూమి తమకు సంబంధించినదని తెలిపారు. అయితే ఇదే గ్రామానికి చెందిన నాగళ్ల సూరిబాబు సుమారు 70 మంది వ్యక్తులతో వచ్చి తనపై దాడికి ప్రయత్నించారని ఆరోపించారు. అంతేకాకుండా తమ భూమి చుట్టూ ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ప్రశ్నిస్తే తమకు ఎదురుగా సమాధానాలు చెబుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. తమ భూమికి సంబంధించి చట్టపరమైన ఆధారాలు, హైకోర్టు తీర్పు, తహసీల్దార్ ఇచ్చిన ఎండార్స్‌మెంట్లు తమ వద్ద ఉన్నాయని సుబ్బలక్ష్మి పేర్కొన్నారు. గతంలో 2012, 2014 సంవత్సరాల్లో కూడా ఎమ్మార్వో తమకే భూమికి సంబంధించిన ఎండార్స్‌మెంట్లు ఇచ్చారని తెలిపారు. ఎస్‌ఈజెడ్ అధికారులు కూడా భూమిని తిరిగి తమకే అప్పగించారని చెప్పారు. కోర్టు కూడా తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మట్ట శ్రీను మాట్లాడుతూ.. నాగళ్ల సుబ్బలక్ష్మికి చెందిన భూమి విషయంలో నాగళ్ల సూరిబాబు గూండాగిరికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎలాంటి పత్రాలు లేకపోయినా మీడియాను తప్పుదోవ పట్టించే విధంగా ప్రెస్‌మీట్లు నిర్వహిస్తూ తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. తమ వద్ద భూమికి సంబంధించిన అధికారిక ఎండార్స్‌మెంట్లు, కోర్టు తీర్పులు ఉన్నాయని తెలిపారు. తమ భూమిని పరిరక్షించడంతో పాటు తమకు ప్రాణ రక్షణ కల్పించి, భూకబ్జాకు ప్రయత్నిస్తున్న వారిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ విషయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని కన్నీటి పర్యంతమై విజ్ఞప్తి చేశారు.

# బి ఆ విద్యార్థుల ధర్నాతో ‘శ్యామ్’కు సంబంధం లేదు!

## బి మా సంస్థ ద్వారా పోలీసులను తయారు చేశాను గానీ నేరస్తులను కాదు

## బి ‘ శ్యామ్’ పై పోలీసు దాడుల పట్ల కన్నీటి ఆవేదన



**కాకినాడ, సెప్టెంబర్ 8: (ప్రజా జ్యోతి)** పోలీసు నియామకాల భర్తీ ప్రక్రియ చేపట్టాలని కోరుతూ నిర్వహించిన ధర్నాకు శ్యామ్ సంస్థకు విద్యార్థులు ఎటువంటి సంబంధం లేదని తాను తన శ్యామ్ ఇన్స్టిట్యూట్ అనే సంస్థ ద్వారా సమాజంలో ఉన్నత విలువలు కలిగిన పోలీసులను మాత్రమే తయారు చేయాలనుకుంటున్నానే గానీ నేరస్తులను తయారు చేయాలని ఉద్దేశం తనకు ఎటువంటి ఆలోచన లేదని శ్యామ్ అధినేత గుంటూరి తణుకులు (శ్యామ్) ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం తెల్లవారుజామున శ్యామ్ వసతి గృహంపై పోలీసులు దాడులు చేసి తనతో పాటు విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేయడం పట్ల ఆయన మీడియా ముందు కన్నీళ్ల పర్యంతమయ్యారు. మంగళవారం ఇన్స్టిట్యూట్లో శ్యామ్ సంస్థ డైరెక్టర్ శ్యామ్ పోలీసుల దాడులకు సంబంధించి విలేకరులకు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ మంగళవారం కాకినాడలో పోలీసు ఉద్యోగాలు భర్తీ చేయాలంటూ విద్యార్థులు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించారన్నారు. దానిపై తనను పోలీసులు సోమవారం మధ్యాహ్నం పిలిచి రాత్రి వరకు విచారణ చేపట్టి పంపారని చెప్పారు మంగళవారం ఉదయం తెల్లవారుజామునే వసతి గృహం పై పోలీసులు దాడులు చేసి విద్యను అభ్యసిస్తున్న వారిని భయభ్రాంతులకు గురి చేశారన్నారు. పోలీసులు తగల రీతిలో బదిలీచానని అయినా దాడులు చేయడం తింటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై ఏదో కుట్ర కోణం ఉందని చెప్పారు. తాను ఎవరికి తోను వైరం లేదని అందరితోని సన్నిహితంగా ఉంటానని పోలీసులు ఇలా దాడులు చేసి సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను తన భార్య ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగాలను వదులుకొని 26 సంవత్సరాల నుంచి సంస్థ అభివృద్ధి కోసం విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో దీనిని ఏర్పాటు చేశామన్నారు. తాను ఎన్నో సమస్యలు ఎదుర్కొని కూలి పని చేసుకుంటూ ఈ స్థితి చేరిన వాడినని ఈ సంస్థపై నమ్మకంతో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పోలీసు ఉద్యోగాల కోసం శిక్షణ నిమిత్తం చేరుతున్నారన్నారు. శిక్షణ పూర్తయిన అభ్యర్థులు చాలా కష్టాలు ఎదుర్కొంటున్నారని ఒకే గదిలో ఇద్దరు ముగ్గురు ఉంటూ తిండి లేక కష్టాలు పడుతున్న తీరుని చూసి తాను ఆవేదన చెందుతున్నట్లు చెప్పారు. అందులో భాగంగా సీఎం చంద్రబాబును కలిసి పోలీసు శాఖలో ఉద్యోగాలు పెంచాలని కోరుతూ ఒక వినతిపత్రం అందించినట్లు కూడా శ్యామ్ గుర్తు చేశారు. విద్యార్థుల పైన కేసులు పెట్టినట్లు పోలీసులు చెప్పారని వారిపై ఎత్తివేయాలని తనపై పెట్టిన కేసుపై న్యాయపోరాటం చేస్తానని చెప్పారు. తన సమయాన్ని విద్యార్థులకు కేటాయించి వారిని ఉన్నత స్థితిలో చేర్చేందుకే కేటాయిస్తానని చెప్పారు. తన సంస్థపై జరిగిన దాడులకు సంబంధించి వివరాలు తెలుసుకుంటున్నానని తెలిసిన వెంటనే బహిర్గతం చేస్తానని శ్యామ్ విలేకరులకు చెప్పారు. ఇప్పటివరకు తమ ఇన్స్టిట్యూట్ ద్వారా 25 వేల మంది పోలీసులు ఉద్యోగాలు పొందారని శ్యామ్ చెప్పారు.

# నీట్‌లో ప్రతిభ.. ఎంబీబీఎస్‌లో ఉచిత సీటు!

**వర్షిణి ప్రియను ఘనంగా సన్మానించిన ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్**




**ఎటపాక, సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి):** మారుమూల ఏజెన్సీ ప్రాంతం నుంచి జాతీయ స్థాయిలో సత్తా చాటి వైద్య విద్యలో ఉచిత సీటు సాధించింది ఎటపాక మండల విద్యార్థిని కాక వర్షిణి ప్రియ. మండలంలోని కృష్ణవరం గ్రామానికి చెందిన వర్షిణి ప్రియ జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్)లో విశేష ప్రతిభ కనబరిచి ఉత్తమ ర్యాంక్ సాధించారు. ఈ ప్రతిభతో ఆమె గుంటూరు జిల్లా మంగళగిరిలోని ప్రముఖ ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీలో ప్రభుత్వ కోటా కింద ఎంబీబీఎస్ ఉచిత సీటును దక్కించుకున్నారు. ఈ ఘనత సాధించిన సందర్భంగా ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఎటపాక మండల శాఖ ఆధ్వర్యంలో వర్షిణి ప్రియను ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ ప్రతినిధులు ఆమె నివాసానికి చేరుకుని పూలమాలలు, శాలువాలతో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఎటువంటి కార్పొరేట్ వసతులు లేని మారుమూల గిరిజన ప్రాంతం నుంచి వచ్చి, జాతీయ స్థాయి పోటీ పరీక్షలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం ఏజెన్సీ ప్రాంతానికే గర్వకారణమని కొనియాడారు. విద్యతోనే గిరిజన బిడ్డల భవిష్యత్తు మారుతుందని, వర్షిణి ప్రియ విజయం తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అలాగే, వర్షిణి ప్రియ ఉన్నత చదువులకు నిరంతరం ప్రోత్సాహం అందిస్తూ ఆమె వెన్నంటి నిలిచిన తల్లిదండ్రులు కాక రాజు, పూజిత దంపతులను ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. వర్షిణి ప్రియ భవిష్యత్తులో వైద్య విద్యను దిగ్విజయంగా పూర్తి చేసి, ఉన్నత స్థాయి వైద్యురాలిగా ఎదిగి పేదలు, ఏజెన్సీ గిరిజన ప్రజలకు నిస్వార్థ సేవలందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ నాయకులు, స్థానిక ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వై యస్ ఆర్ సీపీ కర్నూలు జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి



**నంద్యాల =సెప్టెంబర్=08 ప్రజాజ్యోతి** వై యస్ ఆర్ సీపీ అధినేత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు వై యస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కర్నూలు టౌన్ లోని ఎస్వీ కాంప్లెక్స్ నందు వై యస్ ఆర్ సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ. మోహన్ రెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించిన కర్నూలు జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని త్వరలో రాబోయే స్థానిక ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన సిద్ధంగా వుండాలని, వై యస్ ఆర్ సీపీ నీ విజయ పథంలో నడిపించడానికి అహర్నిశలు పాటుపడాలని కార్యకర్తలకు అభిమానులకు జిల్లా నాయకులు తెలియజేయడం జరిగింది.ఈ సమావేశంలో వై యస్ ఆర్ సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, వై యస్ ఆర్ సీపీ పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కంగటి శ్రీదేవి , వై యస్ ఆర్ సీపీ స్టేట్ మహిళ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ శ్రీమతి ఎస్వీ. విజయ మనోహరి వైఎస్ఆర్సిపి ఆదోని మాజీ ఎమ్మెల్యే వై. సాయి ప్రసాద్ రెడ్డి ఉమ్మడి జిల్లాల జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి , వై యస్ ఆర్ సీపీ కర్నూలు జిల్లా వివిధ నియోజకవర్గాల మాజీ యం యల్ ఎ లు, ఇంచార్జ్ లు, వివిధ నియోజకవర్గాల పరిశీలకులు, వివిధ అనుబంధ సంస్థల రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు వీరందరితో పాటు వైయస్ ఆర్ సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మరియు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి కూడా పాల్గొనడం జరిగింది.

## గిరిజన రైతులకు పట్టాల పంపిణీ.



**అనంతగిరి మండలం. సెప్టెంబర్ 8.ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండల పరిధిలోని కొత్తూరు పంచాయతీలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ చేసిన మండల అధికారి కె.వీరభద్ర చారి కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. కొత్తూరు పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం, తీగలమామిడి గ్రామాల్లో రీ-సర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో ప్రభుత్వ రాజముద్రతో ఉన్న కొత్త పాసు పుస్తకాలను తహసీల్దార్ వీరభద్రాచారి, ఎం.పీ.పీ తడాబారికి మేత్తుల, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి గాలి నరేంద్ర, ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులకు అందజేశారు.రీ-సర్వే అనంతరం ఖచ్చితమైన కొలతలతో, క్యూఆర్ కోడ్, భూమి మ్యాప్ తో కూడిన రాజముద్ర పాసు పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాలి నరేంద్ర మాట్లాడుతూ.. రైతుల భూములకు భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం రీ-సర్వే నిర్వహించి అధికారిక పత్రాలను అందిస్తోందన్నారు. ఈ పుస్తకాల వల్ల బ్యాంకు రుణాలు పొందడంలోభూ వివాదాల పరిష్కారంలో రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పాసు పుస్తకంలోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి భూ వివరాలు, ఖచ్చితమైన మ్యాప్ తెలుసుకోవచ్చున్నారు.రాజముద్ర పాసు పుస్తకాలు చేతికి రావడంతో లక్ష్మీపురం, తీగలమామిడి గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో ప్రశాంతి, టీడీపీ నాయకులు దుడ్డు ఈశ్వరమ్మ, భీమవరపు గంగులు, నాగేశ్వరరావు, గుజ్జెల రామ్ నాయుడు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గౌరవానికి భంగం కలిగిస్తే సహించం: భీమారావు

**అమర ప్రసాద్ పై ఫిర్యాదుకు సిద్ధం**

**దళిత సంఘాల ఆధ్వర్యంలో 10న పోడూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు**



**ప్రజాజ్యోతి (పోడూరు), సెప్టెంబర్ 8:** భారత రాజ్యాంగ నిర్మాత, దళితుల ఆశా జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భంగం కలిగిస్తే ఎంతటి వారైనా సహించబోమని మాల మహానాడు పోడూరు మండల గౌరవాధ్యక్షుడు బుడితి భీమారావు అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అగ్రవర్ణాలతో సమాన హక్కులు కల్పించి వారి జీవన విధానంను మెరుగుపరిచేందుకు రాజ్యాంగంలో రిజర్వేషన్లతో పాటు కొన్ని హక్కులను సాధించి చట్ట బద్ధం చేసిన మహనీయుడు బాబాసాహెబ్అంబేద్కర్ కల్పిత వ్యక్తి అని అంబేద్కర్ పేరును కించపరిచేలా తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి అమర ప్రసాద్ పుస్తకం రాయడం, ఈ నెల 18న ఆవిష్కరణ చేయడం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అసత్య ప్రచారం, ఆ మహనీయుని గౌరవానికి విషం చిమ్ముతున్నాడనే అభిప్రాయంతో దళిత సంఘాల ఆధ్వర్యంలో మాల మహానాడు నాయకత్వంలోన గురువారం 10 గంటలకు పోడూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసేందుకు దళిత సోదరులు సిద్ధం కావాలని మంగళవారం ఒక ప్రకటనలో బుడితి భీమారావు పిలుపునిచ్చారు. అంబేద్కర్ ను అవమానించే రీతిలో తక్కువ చేసి చూడాలని చూస్తే దళిత సంఘాలు నిరసన తెలియజేసిలా పోడూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసే కార్యక్రమానికి ప్రతి దళిత సోదరుడు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రజకుల సమస్య కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లిన రజక సంఘం నాయకులు మరియు బిజెపి నాయకులు

**సెప్టెంబర్ 8 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు** :-అనంతపురం జిల్లా సోమలదొడ్డి గ్రామంలో రజకుల దోబీఘాట్ ఆక్రమణకు గురవుతున్న విషయం భారతీయ జనతా పార్టీ దృష్టికి రజక కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు గారు తెలియజేయడం జరిగింది భారతీయ జనతా పార్టీ వెంటనే స్పందించడం జరిగింది.బిజెపి జిల్లా అధ్యక్షులు కొనగొండ్లరాజేష్ గారి ఆధ్వర్యంలో రజక కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు గారు మరియు రజక సంఘ నాయకులు జిల్లా కలెక్టర్ వా. ఆనంద్ గారిని కలిసి రజకుల దోబీఘాట్ సమస్యను వివరించడం జరిగింది. ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ గారు, స్థానిక అధికారులతో మాట్లాడి దోబీఘాట్ సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కనుగొండ్ల రాజేష్ గారు మాట్లాడుతూ, రజకుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని సోమలదొడ్డి గ్రామంలోని రజకుల దోబీఘాట్‌ను ఆక్రమించేందుకు ప్రయత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని రజక సోదరులకు హామీ ఇచ్చారు.అలాగే రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ వై. రామాంజనేయులు గారు మాట్లాడుతూ, రజకుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, రజకులకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ద్వారకానగర్ మండల బీజేపీ అధ్యక్షులు ఆనంద్ గారు, అనంతపురం జిల్లా రజక సంఘ నాయకులు, సోమలదొడ్డి గ్రామ రజక సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అక్రమ అరెస్టులు ఖండిస్తున్నాం

**రాజ్యాంగంలో నాలుగవ స్తంభమైన మీడియాను అనిచివేస్తే**

**పుట్టగతులు ఉండవు అనే విషయాన్ని గుర్తించుకోవాలి**

**నంద్యాలలో ఇద్దరి పాత్రికేయులను అర్ధరాత్రి అరెస్ట్ చేయడం బాధాకరం**

**మాల సంఘాల రాష్ట్ర జేఏసీ కన్వీనర్ దస్తగిరి**



**నంద్యాల :సెప్టెంబర్ =08 ప్రజాజ్యోతి** భారత రాజ్యాంగంలో నాలుగో స్తంభమైన పత్రిక స్వేచ్ఛను నిర్మూలించడం అరికట్టడం, అరెస్టులు చేయడం సిగ్గు చేటని మాల సంఘాల రాష్ట్ర జేఏసీ కన్వీనర్ దస్తగిరి అన్నారు. సోమవారం నంద్యాల జిల్లా కేంద్రంలోని మాల మహానాడు జిల్లా కార్యాలయంలో మాల మహానాడు జిల్లా అధ్యక్ష కార్యాలయం నుంచి ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ.. ఐ న్యూస్ టీవీకి చెందిన ఇద్దరు రిపోర్టులను అర్ధరాత్రి వారి ఇండ్లకు వెళ్లి అరెస్టు చేస్తే.. వారి కుటుంబ సభ్యులు వారి పిల్లలు ఎంత ఆవేదన చెందింటారో బాధపడ్డాను అన్నారు. వార్తలు విషయంలో కావచ్చు మరి ఏదైనా విషయంలో కావచ్చు మరి ఏదైనా ఉన్న వారి కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేయడం సరికాదన్నారు. దీనిపై వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి తెర లేపుతానన్నారు.

## క్రీడాకారుల విజయాలపై కలెక్టర్ అభినందన



**బాపట్ల సెప్టెంబరు 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** అమరావతి ఛాంపియన్‌షిప్,2026లో పతకాలు సాధించిన బాపట్ల జిల్లా క్రీడాకారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ మంగళవారం కలెక్టరేట్‌లో అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు చూపిన ప్రతిభ పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. తిరుపతిలో జరిగిన పోటీల్లో ఖో-ఖో అండర్,23, అండర్,17 బాలుర జట్లు విజేతలుగా నిలిచాయి. కబడ్డీ అండర్,23 బాలుర, వాలీబాల్ అండర్,23 మహిళల విభాగాల్లో ద్వితీయ స్థానాలు దక్కాయి. అథ్లెటిక్స్ 800 మీటర్లు, మహిళల జావెలిన్ త్రో, అండర్,17 బాలికల వెయిట్‌లిఫ్టింగ్‌లో ప్రథమ స్థానాలు, మహిళల లాంగ్‌జంప్‌లో ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడాకారులు తమ ప్రతిభకు మరింత పదును పెట్టుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. జిల్లాకు మంచి పేరు తీసుకొస్తున్న క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం అందించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి శ్రీనివాస్, కోచ్‌లు రాధాకృష్ణ, వెంకట్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భద్రతే లక్ష్యంగా శక్తి టీం అవగాహన

**పోక్సో సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచన**




**బాపట్ల సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** విద్యార్థులు పోక్సో చట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుని అప్రమత్తంగా ఉండాలని బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ సూచించారు. ఎస్పీ ఆదేశాల మేరకు బాపట్ల సబ్‌డివిజన్ శక్తి టీం మంగళవారం భీమవారి పాలెంలోని లిటిల్ ఏంజిల్స్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించింది. శక్తి టీం ఇన్‌చార్జి ఎస్.కె. నస్రీన్ మాట్లాడుతూ మత్తుపదార్థాలకు దూరంగా ఉంటూ లక్ష్యసాధనతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం పొందేందుకు శక్తి యాప్‌ను వినియోగించుకోవాలని తెలిపారు. 112, 181, 1930, 1972, 1098 టోల్‌ఫ్రీ నంబర్ల సేవలను వివరించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, కానిస్టేబుల్ కుటుంబరావు నాయక్, మహిళా కానిస్టేబుల్ నారాయణమ్మతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బలోపేతమే లక్ష్యం

**కార్మికుల రిలే నిరాహార దీక్ష**



**బాపట్ల సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**ప్రజా రవాణా వ్యవస్థను పరిరక్షించి ఆర్టీసీని మరింత బలోపేతం చేయాలని కోరుతూ బాపట్ల కొత్త బస్టాండ్ వద్ద మంగళవారం ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి బి.తిరుమలరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీని ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్లకుండా ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ పరిధిలోనే నడపడంతో పాటు ఖాళీ పోస్టులను భర్తీ చేసి సిబ్బంది కొరతను పరిష్కరించాలని కోరారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు తగినన్ని బస్సులు, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన సూచించారు. ఆర్టీసీ పరిరక్షణ కోసం జరుగుతున్న ఉద్యమానికి ప్రజలు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. దీక్షలో జిల్లా అధ్యక్షుడు నారాయణ, కోశాధికారి బి.శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శి ఎస్.యోగానంద్, సీఐటీయూ నాయకుడు కె.శరత్ తదితరులు పాల్గొన్నారు. సీఐటీయూ, జన విజ్ఞాన వేదిక, ఇతర కార్మిక సంఘాల నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. సాయంత్రం నిమ్మరసం అందించి దీక్షను విరమింపజేశారు.

## కరాటేల పోటీలో ప్రతిభ కనపరిచిన 4 ఏండ్ల చిన్నారి నివృతి



**బ్రహ్మంగారిమఠం -ప్రజా జ్యోతి సెప్టెంబర్ 8** జీవీఎస్ శర్వాణి మార్షల్ ఆర్ట్స్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ వారు ఈ నెల 6 వ తేదిన గుంటూరు జిల్లా,దాచేపల్లి నందు జరిగిన 2వ ఇన్విటేషన్ షోటోకాన్ కరాటే ఛాంపియన్ షిప్ -2026 నందు నిర్వహించిన కరాటే పోటీలలో కడప జిల్లా, బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని కొత్తూరు గ్రామానికి చెందిన నాలుగేళ్ల చిన్నారి నివృత్తి ప్రతిభ కనపరిచింది. ఎల్ కె పూనాకోషి- షాటోకాన్ కరాటే అసోసియేషన్ వారు తిరుమల ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో బ్రహ్మంగారిమఠం నుంచి తుర్రా నివృతి నీరా నరేష్ నాయుడు (4ఇయర్స్ పాప) పాల్గొని కాటా విభాగంలో బ్రాంజ్ మెడల్ గెలుపొందిది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు,( శేయభిలాషులు నివృత్తికి అభినందనలు తెలియజేసారు.

# పండూరులో ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన






### డ్రోన్ ద్వారా ద్రావణాల పిచికారీ

**పండూరు (ప్రజా జ్యోతి)** రసాయనిక పురుగు మందుల అధిక వినియోగం వల్ల సాగు ఖర్చులు పెరగడంతో పాటు భూసారం పూర్తిగా దెబ్బతింటుందని, కాబట్టి రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని నిపుణులు సూచించారు. పండూరు గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులకు ప్రకృతి సాగు వల్ల కలిగే బహుళ ప్రయోజనాలను వివరించారు. పంటల సాగులో విచక్షణారహితంగా రసాయనిక ఇన్‌పుట్లను ఉపయోగించడం వల్ల పెట్టుబడి వ్యయం పెరిగి రైతులు నష్టపోతున్నారని, పైగా భూమి ఆరోగ్యం కూడా క్షీణిస్తోందని నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేశారు. వీటికి ప్రత్యామ్నాయంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటిస్తే సాగు ఖర్చులు తగ్గడమే కాకుండా, దీర్ఘకాలంలో భూసారాన్ని కాపాడుకోవచ్చని రైతులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పంటలను ఆశించే నల్లి తెగులు నివారణకు ఉపయోగపడే 'దశపర్ణి ద్రావణం'తో పాటు, మొక్కల శీఘ్ర ఎదుగుదలకు తోడ్పడే 'గ్రోత్ ప్రమోటర్'ను రైతుల భాగస్వామ్యంతో స్థానికంగానే తయారు చేసి చూపించారు. అనంతరం ఈ సహజ ద్రావణాలను డ్రోన్ సాంకేతికత ద్వారా పంట పొలాలపై పిచికారీ చేయించి రైతులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. స్థానికంగా లభించే సహజ వనరులతోనే వీటిని తయారు చేసుకోవడం వల్ల రైతులకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. ఈ అవగాహన సదస్సుకు గ్రామంలోని రైతుల నుంచి విశేష స్పందన లభించింది. రసాయనిక మందుల వాడకాన్ని క్రమంగా తగ్గించి, తమ పొలాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అమలు చేయడానికి పలువురు రైతులు ఆసక్తి కనబరిచారు. రైతులు ప్రకృతి సాగు వైపు అడుగులు వేయడానికి ముందుకు రావడం పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ గరికిన పాపారత్నం, క్యాడర్ సభ్యులు దుర్గ ప్రసాద్, రాజు, చంద్రవతి, నాగరాణి మరియు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వక్షేన్‌కు జనసేన నాయకుల అభినందనలు

**- ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జిగా, విజయనగరం పార్లమెంట్ కోఆర్డినేటర్ సభ్యుడిగా నియామకం**



**జి.సిగడాం ,ప్రజాజ్యోతి న్యూస్ :**జనసేన పార్టీ ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్‌చార్జిగా, విజయనగరం పార్లమెంట్ కోఆర్డినేటర్ సభ్యుడిగా డాక్టర్ విశ్వక్షేన్ నియమితులైన సందర్భంగా జనసేన పార్టీ నాయకులు తూర్పు కాపు రాష్ట్ర అధ్యక్షులు మక్కా సాయిబాబు నాయుడు ఆయనను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అలాగే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నిర్వహించిన భారీ మోటార్ సైకిల్ ర్యాలీ విజయవంతం కావడంపై విశ్వక్షేన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ ఎన్నికల సపోర్ట్ టీం సభ్యుడిగా నియమితులైన కాకర్ల బాబాజీని కూడా నాయకులు శాలువాతో సత్కరించారు. పార్టీకి క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పొగిరి అప్పలనాయుడు, కొప్పు సింహాచలం, పైల శివ, గేదెల రామకృష్ణ, పైడిరాజు, పెద్ది సతీష్, పోతల చిరంజీవి, వజ్జిపార్తి సాయి తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని విశ్వక్షేన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ధర్మవరం గ్రామంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మురళిరాజు గారు పర్యటన



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** ఈరోజు ధర్మవరం గ్రామంలో గుబ్బల శ్రీ కన్య,కుమార్ గారి కుమారుడు పండు ను పలకరించిన రాష్ట్ర అధికార ప్రతినిధి మురళిరాజు ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో మాజీ పంచాయతీ వార్డ్ నెంబర్ గుబ్బల శ్రీ కన్య,కుమార్ గారి కుమారుడు పండు ఇటీవల కాలంలో వైరల్ ఫీవర్ కారణంగా బాధపడుతున్న పండు ను పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పి మెడికల్ ఖర్చులు నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు వైయస్సార్ కుటుంబ సభ్యులు మరియు నాయకులకు ఏ కష్టం వచ్చినా అండగా నేనుంటాను అని భరోసా కల్పిస్తు ప్రజల మనసులో ఒక సుస్థిరమైనటువంటి స్థానాన్ని సంపాదించుకున్న నాయకుడు ముదునూరి మురళి రాజు అని చెప్పొచ్చు ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు ,జువ్వల దొరబాబు ,వార్డ్ నెంబర్ యాళ్ల ఏసు వైఎస్ఆర్సిపి నాయకులు జువ్వల ముసలయ్య రాపా అప్పన్న కుడుముల శ్రీను ,బత్తిన సామ్యూల్ జువ్వల రాజు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత బిసి రాజారెడ్డి

**శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన బిసి రాజారెడ్డి**



**కోవెలకుంట్ల =సెప్టంబర్=08 ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల పట్టణం లో త్రైత సిద్ధాంతము వారి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ అరుణ భారతి సాహితీ సంస్థ అధ్యక్షులు బిసి రాజారెడ్డి అన్నారు. కోవెలకుంట్ల పట్టణంలోని స్టేట్ బ్యాంక్ రోడ్డు నందు త్రైత సిద్ధాంతము వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు బిసి రాజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా కోవెలకుంట్ల కు చేరుకున్న బిసి రాజారెడ్డికి ప్రబోధ సేవా సమితి వారు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బిసి రాజారెడ్డి శ్రీకృష్ణ పరమాత్మకు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు మహోత్సవంలో పాల్గొన్నారు. శ్రీకృష్ణుని పల్లకి మోసి ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈనెల 4వ తేదీ నుండి మంగళవారం వరకు ఎంతో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తున్న ప్రబోధ సేవా సమితి సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తనను ఆహ్వానించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రబోధ సేవా సమితి కోవెలకుంట్ల కమిటీ అధ్యక్షులు జనార్ధన్, ఉపాధ్యక్షులు రామ సుబ్బారెడ్డి, సభ్యులు సూర్యుడు సుబ్బరాయుడు, రవి కుమార్, మధుసూదన్ సర్వదారి సుబ్బారావు, సుధాకర్, చౌడయ్య, లీలావతి, సుశీల, సుగుణ, సులోచన పాల్గొన్నారు.

## నరసాపురంలో వైసీపీ విస్తృతస్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న మురళీకృష్ణంరాజు




**పశ్చిమగోదావరి జిల్లా సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** నరసాపురం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు ముదునూరి ప్రసాద్ రాజు అధ్యక్షతన విస్తృతస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి, నరసాపురం పార్లమెంట్ పరిశీలకుడు ముదునూరి మురళీకృష్ణం రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసాపురం మండలం,పట్టణ స్థాయిలో జగనన్న ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇన్ చార్జి గూడూరు ఉమాబాల, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పి.డి. రాజు, మున్సిపల్ చైర్మన్ బర్రె రమణ, రాష్ట్ర కార్యదర్శులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు



**ఎటపాక, సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు తెలంగాణ క్రీడా శాఖ మంత్రి వాకాటి శ్రీహరి, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అధికారిక నివాసంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్‌కు సంబంధించిన పలు అంశాలపై మంత్రులతో సభ్యులు చర్చించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ రామిరెడ్డి, జాతీయ స్థాయి పవర్ లిఫ్టర్ డీవీ శంకర్ రావు, వనం శ్రీనివాస్ తదితరులు మంత్రులను కలిశారు.

## ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమే ఈరోజు టీవీ స్టేషన్ దగ్గర చిన్నారి పాపకు మరియు వారి తండ్రికి యాక్సిడెంట్ జరగడానికి కారణం



గుత్తి రోడ్డు టీవీ స్టేషన్ దగ్గర రోడ్డు మరమత్తులో భాగంగా కొత్త రోడ్డు వేయడం జరిగింది అలాగే రోడ్డు కొద్దిగా వెడల్పు చేయడం జరిగింది. దీనిపై భారత రాజ్యాంగ అవగాహన వేదిక ప్రతినిధి జింకల వేణుగోపాల్ మాట్లాడుతూ రోడ్డుకు సంబంధించిన అధికారులు స్పీడ్ బ్రేకులు వేయడం మరిచారు టీవీ స్టేషన్ దగ్గర ఉన్న సర్కిల్ బిజీగానే ఉంటుంది అంతేకాకుండా జమ్మి మంకాలమ్మ దేవాలయం అక్కడే ఉంది అంబేద్కర్ ప్రైమరీ స్కూల్ అక్కడే ఉంది వారంలో మూడుసార్లు గొర్రెల సంత అక్కడే జరుగుతుంది వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని స్పీడ్ బ్రేకర్ తప్పనిసరిగా వేయాలి వాళ్లు వేయడం మరిచారు అయిన కూడా భారత రాజ్యాంగ అవగాహన వేదిక ఆధ్వర్యంలో గుంతకల్ మున్సిపాలిటీ కమిషనర్ దృష్టికి వినతిపత్రం సమర్పించాము రోడ్డుకు సంబంధించిన అధికారులకు ఈ విషయాన్ని తెలియజేసి ప్రాణా నష్టం కలగకుండా ముందు జాగ్రత్త తో స్పీడ్ బ్రేకర్లు వేయాలని తెలియజేశాం. అయితే నేటి వరకు ఎటువంటి స్పందన లేదు. ఈరోజు టీవీ స్టేషన్ దగ్గర ఒక చిన్న పాప తండ్రితో సహా వెళుతూ ఉంటే స్పీడ్ గా వచ్చిన లారీ వారిని గుద్ది ఆ పాప పరిస్థితి ఎలా ఉందో ఒకసారి మీరే చూడొచ్చు. ఇకనైనా అధికారులు స్పందించి చిత్తశుద్ధితో పని చేయాలని ప్రజలు ప్రభుత్వ అధికారులను అడిగే అంతవరకు పని చేయకుండా ఉండకూడదని, పని చేయించుకోవడం అంటే సామాన్య ప్రజలకు చాలా ఇబ్బందికరంగా మారింది ప్రభుత్వ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయడం లేదు ప్రభుత్వ అధికారుల దగ్గర పని చేయించుకోవడం అంటే డబ్బులు ఇచ్చి పని చేయించుకోవాలి లేకుంటే రాజకీయ నాయకుల దగ్గర నుంచి ఫోన్ చేయించి పని చేయించుకోవాలి అంతేగాని మేము ప్రజల కోసం పనిచేయాలి ప్రజల సొమ్ముతో టాక్స్ రూపంలో మేము జీతాలు తీసుకుంటున్నామని విషయాన్ని వాళ్ళు మరచి ప్రవర్తిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు ఇలా ప్రవర్తించడం మంచిది కాదని భారత రాజ్యాంగ అవగాహన వేదిక డిమాండ్ చేస్తూ ఉంది

# పబ్లిక్ పర్సెప్షన్ సర్వే లో ఎమ్మెల్యే కూన రవికుమార్ ఫస్ట్

- ప్రజల మధ్య నిలిచిన నాయకుడు.. పనితీరులో ముందున్న ఎమ్మెల్యే రవికుమార్
- శ్రీకాకుళం జిల్లా టీడీపీ ఎమ్మెల్యేల్లో ముందంజలో కూన
- ప్రజా సేవ, అభివృద్ధి కార్యక్రమాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే

**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** ప్రజల సమస్యలను తెలుసుకుని , వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ , అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంలో ముందుండే నాయకుడిగా ఆమదాలవలస ఎమ్మెల్యే, ఏపీ ప్రభుత్వ పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. ప్రజల మధ్య ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తూ ఆయన కొనసాగిస్తున్న కార్యక్రమాలకు మరో గుర్తింపు లభించింది. పబ్లిక్ పర్సెప్షన్ లో జిల్లా టీడీపీ ఎమ్మెల్యేలలో ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ మొదటి స్థానంలో నిలవగా గోండు శంకర్ ,అచ్చెన్న నాయుడు ద్వితీయ ,తృతీయ స్థానాల్లో నిలిచారు. లీడర్ షిప్ కాంప్లెక్స్ పేరుతో అమరావతిలో రెండు రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాల వారీగా ఎమ్మెల్యేల పబ్లిక్ పర్సెప్షన్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ప్రజల సమస్యలను విని, పరిష్కారానికి దిశానిర్దేశం చేయడం ,అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించడం ,అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకోవడం వంటి అంశాల్లో రవికుమార్ చురుకైన పాత్ర పోషించడమే నేడు ఆయనను ఈ స్థానంలో నిలబెట్టింది.

**ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యం :**
ప్రజల మధ్య ఉంటూ వారి కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం, సమస్యలకు సత్వర పరిష్కారం చూపేందుకు అధికారులతో సమన్వయం చేయడం తన బాధ్యతగా ఎమ్మెల్యే కూన రవికుమార్ భావిస్తారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు సక్ర మంగా అందేలా చూడటంపై ఆయన ప్రత్యేక దృష్టి వహిస్తారు.

**అభివృద్ధిలో వేగం.. పాలనలో సమన్వయం :**
అభివృద్ధి పనుల విషయంలో కేవలం హామీలకే పరిమితం కాకుండా వాటి అమలు తీరును పరిశీలిస్తూ ఎమ్మెల్యే రవికుమార్ ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ, ప్రజలకు మెరుగైన ఫలితాలు అందేలా కృషి చేయడం ఆయన నిబద్ధతకు నిదర్శనం .

**టీడీపీ శ్రేణుల్లో హర్షం :**
కూన రవికుమార్ పనితీరుకు గుర్తింపుగా పబ్లిక్ పర్సెప్షన్ లో జిల్లాలోనే మొదటి స్థానంలో నిలవడంపై ఆమదాలవలస నియోజకవర్గం నాలుగు మండలాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలే కేంద్రబిందువుగా ,అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ఎమ్మెల్యే ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఆమదాలవలస నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.



## పారా లీగల్ వాలంటీర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

- సేవా దృక్పథం ఉన్న వారికి అవకాశం
- ఈ నెల 15వ తేదీ లోగా దరఖాస్తులకు ఆఖరి తేదీ

**పొందూరు, ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండల న్యాయ సేవాధికార సంఘం ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటీర్ల నియామకానికి ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల న్యాయ సేవాధికార సంఘం అధ్యక్షులు, జూనియర్ సివిల్ జడ్జి బి. జ్యోత్స్న తెలిపారు.పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, వయోవృద్ధులు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్యులు, ఫిజీషియన్లు, విద్యార్థులు, న్యాయ విద్యార్థులు, రాజకీయేతర సభ్యులు, సేవాదృక్పథం కలిగిన ప్రభుత్వేతర సంఘాలు, క్లబ్ సభ్యులు, మైత్రి సంఘాలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఇతర వెనుకబడిన వర్గాల సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.దరఖాస్తుదారులు కనీసం పదో తరగతి ,మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణులై ఉండటంతో పాటు పొందూరు, జి.సిగడాం రెవెన్యూ మండలాల పరిధిలో నివాసితులై ఉండాలని పేర్కొన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు రెండు పాస్‌పోర్టు సైజు కలర్ ఫొటోలు, ఆధార్ కార్డు, విద్యార్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలతో పొందూరు కోర్టు సముదాయంలోని మండల న్యాయ సేవాధికార సంఘం కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించాలని సూచించారు. పూర్తి చేసిన దరఖాస్తులను సెప్టెంబరు 15, 2026లోగా సమర్పించాలని తెలిపారు.పారా లీగల్ వాలంటీర్లుగా నియమితులైన వారికి ఎటువంటి జీతభత్యాలు, పారితోషికాలు లేదా వేతనాలు చెల్లించబడవని జూనియర్ సివిల్ జడ్జి బి. జ్యోత్స్న స్పష్టం చేశారు.

## విజయసాయి రెడ్డి సమావేశానికి నాకు సంబంధం లేదు.

మండల వైకాపా అధ్యక్షుడు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి.



**ముత్తుకూరు, సెప్టెంబర్ 8( ప్రజా జ్యోతి)** మాజీ రాజ్యసభ సభ్యులు వేణుంబాక విజయ సాయి రెడ్డి మీడియా సమావేశానికి తనకు ఎలాంటి సంబంధం లేదని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడారు. విజయవాడలో నిర్వహించిన సమావేశంలో తాను పాల్గొన్నట్లు వచ్చిన ప్రచారం పూర్తిస్థాయిలో అసత్యం అన్నారు తాను ఆ సమావేశం వెళ్లలేదని మండల వైకాపా అధ్యక్షుడు పేర్కొన్నారు. ఆయన పెట్టే పార్టీలో ఉండాల్సిన అవసరం తనకు ఏమాత్రం లేదన్నారు. కొంతమంది రాజకీయంగా చెడు ప్రచారం చేశారని అన్నారు. రాజకీయాల్లో చివరి మజిలీ వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంటాను తప్ప మరో ఆలోచన లేదన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వెంట నడుస్తామని ఆయన తెలియజేశారు. అబద్ధం ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు

## చదువుపై ఆసక్తి పెంచేందుకు ఉపాధ్యాయురాలి వినూత్న ప్రోత్సాహం



**బాపట్ల సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** చదువులో విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో చెరువు జమ్ములపాలెం ఎన్. చర్చి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు, విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయురాలు జోగి శ్యామసుందరి ప్రతి ఏటా తన సొంత నిధులతో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందజేస్తూ ప్రోత్సహిస్తున్నారు.సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జి.సుజాత విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యాభ్యాసానికి వ్యక్తిగతంగా సహకరిస్తున్న శ్యామసుందరి సేవలను పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు అభినందించారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందించేందుకు మరింత మంది దాతలు ముందుకు రావాలని వారు కోరారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగవర్ధిని, కీర్తన, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డోన్ వినాయకుడుమండపాల నిర్వాహకులతో అధికారుల సమావేశం.



**డోన్ ( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 8,** నంద్యాల జిల్లా డోన్,పట్టణం నందుఈ నెల 11వ తేదీ శుక్రవారం సాయంత్రం 4:00 గంటలకు స్థానిక వెంకటాచల మినీ ఫంక్షన్ హాల్ నందు గణేష్ మండపాల నిర్వాహకులకు అన్ని శాఖల, ప్రభుత్వ అధికారులతో ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది అని గణేష్ మహోత్సవ కేంద్ర కమిటీ సమితి ప్రతినిధులుమంగళవారం నిర్వహించిన కమిటీ సమావేశంలో తెలిపారు గణేష్ మహోత్సవ కేంద్ర కమిటీ డోన్ పట్టణ అధ్యక్షుడు కోట్రికే వెంకట ఫణి రాజ్, ప్రధాన కార్యదర్శి సందు వెంకటరమణ, హనుమంతు రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలను పట్టణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించాలని సాంప్రదాయ పద్ధతులతో జరపాలని తెలిపారు, 11వ తేదీన జరిగే అధికారుల సమావేశంలో గణేష్ మండపాల ఏర్పాటు, నిబంధనలు, మండపాల కార్యనిర్వాహకులకు సహాయ సహకారాలు భద్రతా చర్యలతో పాటు మండపాల నిర్వహణ నుండి నిమజ్జనం పూర్తయ్యే వరకు నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు కీలక సూచనలు ఇస్తారని తెలిపారు డోన్ పట్టణంలోని గణేష్ మండపాల నిర్వాహకులు, కమిటీ సభ్యులు అందరూ తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరై, అధికారుల సూచనలను పాటించి శ్రీ గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయాలని గణేష్ ఉత్సవ కేంద్ర కమిటీ సభ్యులు, నిర్వాహకులు కోరారు,

## వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలి

సీఐ యుగందర్

:-మత సామరస్యాన్ని కాపాడుతూ పోలీసులకు సహకరించాలి



**కౌతాళం,సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి** మండల కేంద్రమైన కౌతాళంలో మంగళవారం రోజున సిఐ యుగందర్ పీస్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం అయన మాట్లాడుతూ పై అధికారుల ఆదేశాలు మేరకు వినాయకులను పెట్టేవారు కచ్చితంగా అనుమతి తీసుకోవాలని ఆయన తెలిపారు మరియు వినాయక చవితి పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు.పండుగ సందర్భంగా శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించేందుకు మంగళవారం పీస్ మీటింగ్ నిర్వహించారు. కౌతాళం పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ మతాలకు చెందిన పెద్దలు, ప్రజాప్రతినిధులు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు హాజరయ్యారు.వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యలు,ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాలపై కౌతాళం సీఐ యుగంధర్ అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ మత సామరస్యాన్ని కాపాడుతూ ప్రశాంతమైన, సురక్షిత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని సూచించారు. అదే విదంగా గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపన,ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అన్ని మతాల పెద్దలు, రాజకీయ నాయకులు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగవంశం కళ్యాణ మండప నిర్మాణానికి రూ.1.30 లక్షల విరాళం

- బోని సురేష్ కుమార్ ఔదార్యం ..నాగవంశం సామాజిక అభివృద్ధికి చేయూత
- నాగవంశం సామాజిక వర్గ అభివృద్దే ధ్యేయం
- కళ్యాణ మండపం నిర్మాణం భవిష్యత్ తరాలకు ఎంతగానో ఉపయోగకరం
- నాగవంశం సామాజిక వర్గ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి
- రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు



**విజయవాడ, ప్రజాజ్యోతి న్యూస్:**విజయవాడ డాక్టర్స్ కాలనీలో నిర్మాణంలో ఉన్న నాగవంశం కళ్యాణ మండప నిర్మాణానికి శ్రీరామ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ అధినేత బోని సురేష్ కుమార్ తన వంతు సహకారం అందించారు. కళ్యాణ మండప నిర్మాణానికి అవసరమైన సుమారు 2 టన్నుల ఐరన్ విలువకు సమానమైన రూ.1,30,000 నగదును చెక్కు రూపంలో విరాళంగా అందజేశారు.ఆంధ్ర రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు ఆధ్వర్యంలో నాగవంశం కమిటీ సభ్యులకు ఈ విరాళాన్ని బోని సురేష్ కుమార్ అందించారు. నాగవంశం జాతి సామాజిక అవసరాలకు ఉపయోగపడేలా నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి విరాళం అందించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ నాగవంశం సమాజానికి భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడే కళ్యాణ మండప నిర్మాణానికి తన వంతు సహకారంగా రూ.1.30 లక్షల విరాళాన్ని అందించిన బోని సురేష్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాజ అభివృద్ధి కోసం చేపడుతున్న ఇటువంటి కార్యక్రమాలకు దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు మరింతగా ముందుకు రావాలని ఆకాంక్షించారు. నాగవంశ సామాజిక వర్గ అభివృద్దే తన ధ్యేయమని అన్నారు. ఈ నాగవంశం కళ్యాణ మండపం నిర్మాణం భవిష్యత్ తరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు .కళ్యాణ మండప నిర్మాణం పూర్తయితే నాగవంశం కుటుంబాలకు వివాహాలు, శుభకార్యాలు, ఇతర సామాజిక కార్యక్రమాల నిర్వహణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా నాగవంశం అధ్యక్షుడు బెవర రాము, కార్పొరేషన్ డైరెక్టర్ మొకర ఆదిబాబు, కందుబోతు రామారావు, కాళ్ళ రమణ (భరత్), కాళ్ళ ఈశ్వరరావు, కొంకి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బదినేహాల్ గ్రామంలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు కార్యక్రమం






**కౌతాళం, సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి** మంగళవారం రోజున జాతీయ అక్షరాస్య దినోత్సవం పురస్కరించుకొని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు కార్యక్రమంను బదినేహాళ్ గ్రామంలో ఏర్పాటు చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో కోర్ట్ నామినేటెడ్ మెంబర్ లోకేష్ కుమార్ అలాగే న్యాయవాది సుబ్బన్న కోనేరు ఎన్జీవో సంఘం వీరన్న గ్రామ పెద్దలు చిన్న,రమేష్,మేరీ, కుసుమ కోర్టు ఉద్యోగులు సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.చట్టంలో ఎలాంటి అవకాశాలు ఉన్నాయి అన్న విషయాన్ని వారికీ వివరిస్తూ ఈ సమావేశానికి వచ్చిన ప్రజలకు మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ వారు ధన్యవాదాలు తెలియజేశారు.

# కోయిదా సచివాలయం ఖాళీ... పత్తా లేని కోయిదా సచివాలయ సిబ్బంది




**వేలేరుపాడు : 08 సెప్టెంబర్ వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** పింఛను దరఖాస్తులను స్వీకరించేవారేరి కూటమి ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ స్కీమ్ కి తూట్లు పొడుస్తున్న కోయిదా సచివాలయ సిబ్బంది పై అధికారులు అప్పుడే చర్యలు తీసుకుంటే ఇక్కడి వరకు వచ్చేదా అనుకుంటున్న మండల ప్రజలు వేలేరుపాడు మండలం కోయిదా గ్రామ సచివాలయంలో మొత్తం ఆరుగురు సిబ్బంది ఉండగా ఒక్కరు కూడా అందుబాటులో లేకపోవడం తీవ్ర కలకలం రేపుతుంది, ఒక్కరంటే ఒక్కరు కూడా ఈరోజు మొత్తం మీద అందబాటులో లేరు అంటే అతిశయోక్తి కాదు, గతంలో ఇదే సచివాలయ సిబ్బంది శ్రీరామనవమిని పురస్కరించుకొని ప్రభుత్వం సెలవు దినం ప్రకటిస్తే దాని తరువాత రోజుకు కూడా విధులకు హాజరు అయ్యాం అనే విధంగా ముందుగానే సంతకాలు చేసేసిన సంఘటన చోటు చేసుకుంది, కానీ అప్పుడే అధికారులు సరైన చర్యలు తీసుకుని ఉంటే ఇంత దూరం వచ్చి ఉండేది కాదేమో అని కోయిదా పంచాయతీ ప్రజలు అనుకుంటున్నారు, సచివాలయం ఎప్పుడూ ఖాళీగానే దర్శనం ఇస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు, సచివాలయ సిబ్బంది మాత్రం ఎవరూ మమ్మల్ని ఏమి అనరులే, మాకేంటి భయం అన్న చందంగా సచివాలయ సిబ్బంది వ్యవహారం ముదిరింది, కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పెన్షన్ దరఖాస్తులను రాష్ట్ర వ్యాప్తంగా వితంతువులు, వృద్ధులు, బధిరులు, వికలాంగుల నుండి స్వీకరించే బాధ్యతలను గ్రామ సచివాలయ సిబ్బందికి అప్పగిస్తే అధికారులు సచివాలయాల్లో ఒక్కరు కూడా లేకపోవడం చర్చానీయంశంగా మారింది, కోయిదా లో ముఖ్యంగా ప్రత్యేకంగా మూడు గ్రామాల ప్రజలకు రోడ్డు రవాణా ఉండదు టేకుపల్లి, కాకిసునూరు, పేరంటాల పల్లి గ్రామాల కొండరెడ్డి గిరిజన ప్రజలు ఎంతో వ్యయ ప్రయాసలు కోర్చి పడవ ప్రయాణం చేసి రావలసి ఉంటుంది, తీరా అన్నీ భాదలు పడి సచివాలయానికి వస్తే అధికారులు లేక వెను తిరగాల్సిన పరిస్థితి, ఆన్లైన్ కు కొన్ని రోజులే ఉండటం, అధికారులు సచివాలయాల్లో ఉండకపోవడం కోయిదా పంచాయతీ గ్రామ ప్రజలకు భయందోళనలు కలుగుతున్నాయి, అయితే సచివాలయ సిబ్బంది కి ఈ ఏరియా లో సిగ్నల్స్ లేని కారణంగా అధికారులు ఎవరు ఫోన్ చేసిన ఈ సిబ్బంది కి కలవక పోవడం వలన వీరు విధుల్లోనే ఉన్నారేమో అనుకునే పరిస్థితి కి వచ్చారని గ్రామస్తులు అనుకుంటున్నారు, ఫోన్ లు ఆఫ్ చేసుకుని కూడా ఉండొచ్చన్న ఆరోపణలు లేకపోలేదు,పాత భవనం శిదిల్ల?వవస్థలో ఉండగా, స్థానిక ప్రైమరీ పాఠశాల లో ఒక గది లో సచివాలయం న్ని తాత్కాలికంగా తీసుకున్నారు, ఎంపీడీఓ వివరణ కోయిదా, కట్కూరు రెండు సచివాలయాల్లో సిగ్నల్ ఉండదు కాబట్టి ఆ సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్లు స్థానిక ఎంపీడీఓ కార్యాలయం లోనే ఆ రెండు పంచాయతీల అన్నీ దరఖాస్తులను ఆన్లైన్ చేయడం జరుగుతుందన్నారు, వారికి ప్రత్యేకంగా గదిని కేటాయించామన్నారు,మిగతా సచివాలయ సిబ్బంది అందరూ కూడా కోయిదా, కట్కూరు గ్రామాల సచివాలయాల్లోనే ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉంటారని వివరణ ఇచ్చారు.

# గ్రామాల్లోనూ శక్తి సేవలు విస్తరించాలి



**బాపట్ల సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మహిళలు, బాలికలు, వృద్ధులకు పోలీస్ సేవలు మరింత చేరువయ్యేలా శక్తి బృందాలు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్ సూచించారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శక్తి బృందాల సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ శక్తి బృందాల కార్యకలాపాలను పట్టణాలకే పరిమితం చేయకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ విస్తృతంగా నిర్వహించాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో ఒంటరిగా నివసించే మహిళలు, వృద్ధులు ఎదుర్కొనే సమస్యలను గుర్తించి వారికి పోలీస్ శాఖ అందిస్తున్న సహాయ సేవలపై అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి అంశాలను సులభంగా అర్థమయ్యేలా వివరించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి శక్తి యాప్‌ను వినియోగించేలా అవగాహన కల్పించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించాలనే విషయాన్ని తెలియజేయాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు సహాయం కోరినప్పుడు శక్తి బృందాలు తక్షణమే స్పందించాలని డీఎస్పీ ఆదేశించారు. పోలీసుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంచే విధంగా సేవా దృక్పథంతో పనిచేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సైబర్ నేరాలపై అప్రమత్తత, హెల్మెట్ వినియోగం, మహిళలు,వృద్ధుల భద్రత వంటి అంశాలపై కూడా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో పనిచేస్తున్న నాలుగు శక్తి బృందాలకు ఎస్‌ఐ స్థాయి అధికారులను ఇన్‌చార్జీలుగా నియమించామని, వారి పనితీరును మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్. సుబ్బారావు పర్యవేక్షిస్తారని డీఎస్పీ వెల్లడించారు. సమావేశంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్. సుబ్బారావు, ఎస్‌ఐలు చెన్నకేశవులు, చంద్రావతి, శక్తి బృందాల సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఎం కార్యాలయంలో పెయింటర్ దాసరి శ్రీనివాసులు ఏడవ వర్ధంతి



**గుంతకల్లు సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని సిపిఎం కార్యాలయం నందు కామ్రేడ్, దళిత నాయకుడు స్వర్గీయ పెయింటర్ దాసరి శ్రీనివాసులు ఏడవ వర్ధంతిని, సిపిఎం పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవెల్ స్వామిదాస్ మాదిగ హాజరై మాట్లాడు తూ కామ్రేడ్ పెయింటర్ దాసరి శ్రీనివాసులు అణగారిన వర్గాల పట్ల నిమ్న జాతుల పట్ల ఎస్సీ ఎస్టీ వెనుకబడిన వర్గాల పట్ల నిరంతరం వారి హక్కుల కోసం వారి ఆత్మగౌరవం కోసం పల్లెల్లో అట్టడుగు వర్గాలైన మాల మాదిగల పట్ల కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి పట్ల అంటరానితనం నిర్మూ లన జరగాలని దళితులకు ఆలయ ప్రవేశాలు జరగాల ని పల్లెల్లో వివక్షతను ఎదుర్కొంటు న్న బడుగు బలహీన వర్గాల పట్ల నిరంతరం పోరాటం చేసిన నాయకులు కామ్రేడ్ పెయింటర్ దాసరి శ్రీనివాసులు అంతేకాకుండా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరిస్తూ ఆచరిస్తూ నిత్యం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలను కొనసాగించాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వర్ధంతి లను తన సొంత డబ్బుతో ఎంతో శ్రమపడి నిర్వహించిన నిర్వాహకులు కామ్రేడ్ పెయింటర్ దాసరి శ్రీనివాసులు అంటూ, ఆయన లేని లోటు కుటుంబానికి సమాజానికి సంఘానికి తీరనిది. ఆయన అనుసరించిన మార్గాన్ని స్మరిస్తూ ఆయన చేసిన సామాజిక పోరాటాలను స్మరిస్తూ గుర్తు చేసుకుంటూ, అమరహే కామ్రేడ్ పెయింటర్ దాసరి శ్రీనివాసులు అమరహే, జోహార్లు అంటూ, ఆయనకు ఘనమైన నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు భజంత్రీ శ్రీనివాసులు, ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు మహేంద్ర, కాటికాపర్ల సంఘం రాష్ట్ర నాయకులు జగ్గిలి రమేష్, సంచార జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై శ్రీనివాసులు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, లక్ష్మీనారా యణ, ఎల్ఐసి రిటైర్డ్ ఆఫీసర్ ఉలిగప్ప, మాల మహానాడు నాయకులు శంకర్, ఎమ్మార్పీఎస్ టౌన్ సెక్రెటరీ కాజీపురం రాంబాబు మాదిగ, రామచంద్ర మాదిగ, నరసప్ప మాదిగ, గుండాల గోపాల్ మాదిగ, చాకలి శ్రీనివాసులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యతో విజయం.. ఆత్మవిశ్వాసంతో అభివృద్ధి మహిళా విద్యార్థులే భవిష్యత్ శక్తి

**: గుంతకల్లు ఎంపీడీవో దేవదాస్**



**గుంతకల్లు సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి):** పట్టణంలో ని సాయి మహిళా డిగ్రీ కళాశాల నందు మంగళవారం గుంతకల్లు పట్టణంలోని శ్రీసాయి మహిళ డిగ్రీ కళాశాల యందు విద్యార్థినులకు వివిధ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గుంతకల్లు ఎంపీడీవో దేవదాస్ పాల్గొని మాట్లాడుతూ కేవలం డిగ్రీ సాధించడానికే పరిమితం కాకుండా, జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలకు ఎన్నో అవకాశా లు అందుబాటులో ఉన్నా యని, వాటిని సద్వినియో గం చేసుకోవడానికి విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. కమ్యూని కేషన్ స్కిల్స్, కంప్యూటర్ పరిజ్ఞానం, ఇంగ్లీష్ భాషపై పట్టు, డిజిటల్ టెక్నాలజీ, పోటీ పరీక్షలకు సంబంధించిన అవగాహన వంటి అంశాలపై విద్యార్థులు ప్రత్యేక దృష్టి పెట్టాలి అని. ప్రతి విద్యార్థినిలోనూ ఒక ప్రత్యేకమైన ప్రతిభ దాగి ఉంటుందని, ఆ ప్రతిభను గుర్తించి నిరంతరం సాధన చేస్తే ఏ రంగంలోనైనా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. అనంతరం ఎంపీడీవో ని సత్కరించడం జరిగింది. అలాగే విద్య ఆరోగ్య మహిళా సాధికారత మూఢనమ్మకాలు మానవ సంబంధాలు పై అవగాహన జరిగింది. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్ యాదవ్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్లు లేని కారణంగే పాపకు యాక్సిడెంట్

**స్పీడ్ బ్రేకర్లు వేయాలని కాలనీవాసులు ఆందోళన**

**టీవీ స్టేషన్ సర్కిల్ లోని 60 అడుగుల రోడ్లో గల స్కూలుకు వెళ్లే సిమెంటు దారిలో కూడా స్పీడ్ బ్రేకర్ వేయాలని**



**గుంతకల్లు సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని టివి టేషన్ సర్కిల్లో గతంలో అనేక యాక్సిడెంట్లు జరుగుతుండడంతో ప్రజల ప్రాణాలను కాపాడడం కోసం ఎస్టేట్ నుండి హనుమాన్ సర్కిల్ వరకు స్పీడ్ బ్రేకర్స్ వేసి యాక్సిడెంట్లను జరగకుండా చేశారు. కానీ ఈ మధ్య కాలంలో ఆ స్పీడ్ బ్రేకర్లను తొలగించి రోడ్డుపై తారు రోడ్డు వేసినారు. స్పీడ్ బ్రేకర్లు బ్రేకర్లు వెయ్యాలని ప్రజలు రూరల్ పోలీస్ వారికి మరియు భారత రాజ్యాంగ అవగాహన వేదిక ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు స్పీడ్ బ్రేకర్లు వెయ్యాలని సంబంధిత అధికారులకు తెలియజేయాలని వినతిపత్రం ఇచ్చారు. కానీ రూరల్ ఇటు పోలీసు వారు గాని, మున్సిపల్ కమిషనర్ గాని సంబంధిత అధికారులు గాని ఏమాత్రం పట్టించకపో వడంతో మంగళవారం సాయంకాలం స్కూలు నుంచి విద్యార్థిని తండ్రి తన బైక్లో పాపను ఇంటికి తీసుకు వెళుతుండగా టీవీ టేషన్ సర్కిల్లో ఒక లారీ స్పీడుగా వచ్చి బైకును ఢీ కొట్టి బైకును ఈడ్చుకు వెళ్లడంతో పాపకు కాలిపై లారీ చక్రం వెళ్లడంతో పాప కాలు చిదరం అయ్యింది. స్పీడు బ్రేకర్లు లేనందునే యాక్సిడెంట్ జరిగిందని, స్థానికులు రోడ్డుపై బేటాయించి ధర్నా నిర్వహించారు. తక్షణమే బ్రేకర్లు బ్రేకర్స్ వేయాలని డిమాండ్ చేశారు. స్పందించిన అధికారులు జెసిపి ద్వారా స్పీడ్ బ్రేకర్స్ వేసే చోట గుంతలు తవ్వించారు. అలాగే టీవీ స్టేషన్ సర్కిల్ లోని 60 అడుగుల రోడ్లో గల స్కూలుకు వెళ్లే సిమెంటు దారిలో కూడా స్పీడ్ బ్రేకర్ వేయాలని కోరారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని కలసిన ఇద్దరు మాజీ ఎంపీటీసీ దొడ్డికళ్లు రమేష్



**సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** ఉరవకొండ మాజీ శాసనసభ్యులు మరియు ఉరవకొండ ఇన్చార్జ్ రాష్ట్ర పీఏసీ నెంబర్ వై విశ్వేశ్వర్ రెడ్డి గారి మరియు ఉరవకొండ యువనేత ప్రణయ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఉరవకొండ నియోజకవర్గం కోడేరు మండలం పేరు గ్రామపంచాయతీ ఎంపీటీసీ మాజీ సభ్యుడు దొడ్డికళ్ళు రమేష్ తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్య మంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి గారిని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు వృత్తి పట్ల అంకితభావం తో పనిచేసి విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంచాలని ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారులు వీరశేఖర్, వల్లూరు బ్రహ్మయ్య కోరారు. ఒంటిమిట్టలోని స్థానిక ఎంఆర్సి లో మంగళవారం సాయంత్రం యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు హెడ్ మాస్టర్ గుడిమె అంబేద్కర్, ఉపాధ్యాయులు మామిల్ల వెంకటేశ్వర్లు, యు.భాగ్యలక్ష్మి లకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రైమరీ మరియు హై స్కూల్ ఉపాధ్యాయుల సమావేశంలో వీరు పాల్గొని మాట్లాడుతూ సకాలంలో సిలబస్ పూర్తి చేయాలని, సీ.మరియు డీ గ్రేడ్ విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపాలని, తరగతి గదిలో విరివిగా బోధనా అభ్యసన సామాగ్రి వినియోగించాలని టెన్త్ క్లాస్ లో వంద శాతం ఉత్తీర్ణత శాతం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కృష్ణా రెడ్డి, జిల్లా కార్యదర్శి జి.గోపినాథ్, సీనియర్ నాయకులు రౌఫ్ బాష, మస్తానయ్య, విశ్వనాథ్ మేరువ సుబ్బారావు,టీచర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థినికి న్యాయం చేయాలి విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్



**గుంతకల్లు సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని టీవీ స్టేషన్ మెయిన్ రోడ్డు వద్ద సాయిబాబా స్కూల్ లో 3వ తరగతి చదువుతున్న విద్యార్థినికి లారీ ప్రమాదం జరగడం అత్యంత బాధాకరశీ. ఈ ఘటనలో విద్యార్థిని తీవ్రంగా గాయపడిన నేపథ్యంలో బాధిత విద్యార్థినికి న్యాయం చేయాలని, మెరుగైన వైద్యం అందించాలని, వైద్య ఖర్చులను బాధ్యులు భరించాలని, తగిన నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ అనంతపురం జిల్లా కన్వీనర్ శివరాజ్, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు వంశీ, పిడిఎస్ యు కార్యదర్శి వినోద్, ఇతర విద్యార్థి సంఘాలు మరియు అక్కడి బాధిత విద్యార్థిని బంధుమిత్రులు ఆధ్వర్యంలో టీవీ స్టేషన్ సర్కిల్ మెయిన్ రోడ్డుపై ధర్నా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు. బాధిత చిన్నారికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం అని హెచ్చరించారు.

# అర్హులందరికీ పీఎం విశ్వకర్మ రుణాలు అందేలా చర్యలు పీఎం విశ్వకర్మ రుణాలపై ప్రత్యేక క్యాంపులు

## రిజెక్టెడ్ దరఖాస్తులపై లబ్ధిదారులతో సమీక్ష...




**శంఖవరం, సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి న్యూస్ ) పిఠాపురం/ తుని:** అర్హులందరికీ పిఎం విశ్వకర్మ రుణాలు అందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎం ఎస్ ఎం ఈ డిపార్ట్మెంట్ నోడల్ ఆఫీసర్ చంద్రమౌళి తెలిపారు. డీఎఫ్ఎస్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లాలో పీఎం విశ్వకర్మ పథకం కింద రుణ దరఖాస్తులు తిరస్కరణకు గురైన లబ్ధిదారుల సమస్యలను తెలుసుకునేందుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించారు. ఎంఎస్ఎంఈ డిపార్ట్మెంట్ నోడల్ ఆఫీసర్ చంద్రమౌళి, యూనియన్ బ్యాంక్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సిహెచ్ఎల్వీ ప్రసాద్ ఆధ్వర్యంలో పిఠాపురం, తుని ప్రాంతాల్లో ఈ క్యాంపులు నిర్వహించారు.పీఎం విశ్వకర్మ పథకం కింద దరఖాస్తు చేసుకున్నప్పటికీ పూర్తి స్థాయిలో రుణం పొందని వారు, రుణం పొందేందుకు ఆసక్తి చూపని లబ్ధిదారుల వివరాలను అధికారులు సేకరించారు. లబ్ధిదారులతో ముఖాముఖిగా మాట్లాడి రుణాలు మంజూరు కాకపోవడానికి గల కారణాలు, దరఖాస్తుల్లో ఉన్న సమస్యలు, బ్యాంకు పరంగా ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు.పిఠాపురం మండల అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించిన క్యాంపులో గొల్లప్రోలు, ఉప్పాడ కొత్తపల్లి, పిఠాపురం ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు పాల్గొన్నారు. తుని మండల అభివృద్ధి కార్యాలయంలో నిర్వహిం చిన క్యాంపులో కోటనందూరు, తొండంగి, రౌతులపూడి, తుని ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంఎస్ఎంఈ డిపార్ట్మెంట్ నోడల్ ఆఫీసర్ చంద్రమౌళి మాట్లాడుతూ, పీఎం విశ్వకర్మ లబ్ధిదారులు తాము చేస్తున్న సంప్రదాయ వృత్తికి సంబంధించిన రుణాలకు సక్రమంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, బ్యాంకు నిబంధనల ప్రకారం అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి రుణం మంజూరయ్యేలా బ్యాంకు మేనేజర్లకు సూచనలు చేసినట్లు తెలిపారు. అర్హత ఉన్న లబ్ధిదారులు రుణ ప్రయోజనాన్ని పొందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. యూనియన్ బ్యాంక్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సిహెచ్ఎల్వీ ప్రసాద్ మాట్లాడుతూ, పీఎం విశ్వకర్మకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ వారి అర్హతను బట్టి రుణాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రుణం పొందిన లబ్ధిదారులు ఆ మొత్తాన్ని తమ వృత్తి అభివృద్ధికి సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు.రుణాలను సకాలంలో చెల్లించడం ద్వారా మంచి రుణ చరిత్రను కొనసాగిస్తే భవిష్యత్తు లో మరింత ఎక్కువ రుణ సదుపాయం పొందే అవకాశం ఉంటుందని ప్రసాద్ తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకుని తమ సంప్రదాయ వృత్తులను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. చంద్రమౌళి, ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్యాంపుల ద్వారా రుణ దరఖాస్తుల తిరస్కరణకు గల కారణాలను లబ్ధి దారులకు వివరించడంతో పాటు, అర్హత ఉన్నవారికి రుణాలు అందేలా సంబంధిత బ్యాంకు అధికారులు చర్యలు చేపట్టారు.

# ఎన్టీఆర్ భరోసా కొత్త పింఛన్ల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియలో ఎటువంటి పురోగతి లేకపోవడంపై ఆకస్మిక తనిఖీ



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పురపాలక సంఘం పరిధిలో ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్ల ఆన్‌లైన్ నమోదు కార్యక్రమంలో జీరో ప్రోగ్రెస్ నమోదైన నేపథ్యంలో గాంధీనగర్ స్వర్ణ వార్డును మున్సిపల్ కమీషనర్ యం.కృష్ణ, మున్సిపల్ మేనేజర్ బి.హరినాథ్ గారు మంగళవారం సాయంత్రం 7 గంటలకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వార్డులో ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్ల కోసం ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తుల వివరాలను అధికారులు పరిశీలించారు. ఆన్‌లైన్ నమోదులో పురోగతి లేకపోవడంపై సంబంధిత సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేసి, విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని హెచ్చరించారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్హత కలిగిన అన్ని పెన్షన్ దరఖాస్తులను ఎటువంటి జాప్యం లేకుండా త్వరితగతిన ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సంబంధిత సిబ్బందికి మున్సిపల్ కమీషనర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే, పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని, జీరో ప్రోగ్రెస్ పరిస్థితి పునరావృతం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.ప్రజల నుంచి వచ్చే సంక్షేమ పథకాల దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ తెలిపారు.

# కేసీఆర్ రాజీనామా చుట్టూ రాజకీయాలు



**మెదక్ :** తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు మాజీ ముఖ్య మంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాజీనామా డిమాండ్ చుట్టూ భగ్గుమంటున్నాయి. అసెంబ్లీ సమావేశాలకు గైర్హాజరవుతున్న కేసీఆర్.. ఎమ్మెల్యే పదవిలో కొనసాగే నైతిక హక్కును కోల్పోయారని అధికార కాంగ్రెస్ ముప్పేట దాడి చేస్తుంటే, బీఆర్ఎస్ అంతే దీటుగా ప్రతిదాడికి దిగుతోంది. ఒకవైపు శాసనసభ సంప్రదాయాలు, నైతిక బాధ్యతల పేరిట కాంగ్రెస్ ఒత్తిడి పెంచుతుంటే, మరోవైపు దీనిని రాజకీయ ప్రతీకారంగా అభివర్ణిస్తూ బీఆర్ఎస్ సెంటిమెంట్ అస్త్రాన్ని ప్రయోగిస్తోంది. మొత్తంగా కేసీఆర్ హాజరు అంశం రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త రణరంగాన్ని సృష్టించింది. ప్రజాప్రతి నిధిగా ఎన్నికైన వ్యక్తి సభకు రాకుండా తప్పించుకోవడం ప్రజాస్వామ్యానికే అవమానమని కాంగ్రెస్ నేతలు వాదిస్తున్నా రు. ప్రజల సమస్యలను చట్టసభలో లేవనెత్తాల్సిన బాధ్యతను విస్మరిస్తూ, ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌కు ఎమ్మెల్యేగా కొనసాగే అర్హత లేదని అధికార పక్షం తేల్చి చెబుతోంది. అసెంబ్లీ గేటు తొక్కకుండా ప్రజాధనంతో వచ్చే జీతభత్యాలు, సదుపాయాలు అనుభవించడం సిగ్గుచేటని మంత్రులు నేరుగా విమర్శలు గుప్పిస్తున్నారు. పదేళ్లపాటు సీఎంగా పనిచేసిన వ్యక్తికి అసెంబ్లీలో కూర్చోవడానికి అహం అడ్డొస్తోందా అని కాంగ్రెస్ నిలదీస్తోంది. ప్రతిపక్ష నేత హోదా దక్కించుకుని కూడా సభలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో విఫలమయ్యా రని, ప్రజా సమస్యలపై మాట్లాడే దమ్ము లేకపోతే వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తోంది.కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా ఖండిస్తున్నాయి. కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడం వెనుక ఉన్న కారణాలను రాజకీయంగా, భావోద్వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాయి. సీఎం స్థాయి వ్యక్తి కేసీఆర్ చావును కోరుకుంటున్నారని, ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి మాట్లాడే వ్యక్తులు ఉన్న సభలోకి వెళ్లి మాటలు పడాల్సిన అవసరం కేసీఆర్‌కు లేదని గులాబీ నేతలు స్పష్టం చేస్తున్నారు. సభలో చర్చల కంటే వ్యక్తిగత దూషణలు, కక్షసాధింపులే లక్ష్యంగా మారినప్పుడు అక్కడకు వెళ్లడం ఆత్మగౌరవానికి భంగకరమని వాదిస్తున్నారు. కేసీఆర్ మళ్లీ సీఎంగానే అసెంబ్లీలో అడుగుపెడతారని బీఆర్ఎస్ నేతలు ఘంటాపథంగా చెబుతున్నారు. గతంలో తమిళనాడు రాజకీయాల్లో ఎంజీఆర్, కరుణానిధి, జయలలిత వంటి దిగ్గజాలు, ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు కూడా అధికార పక్షం వైఖరిని నిరసిస్తూ సభను బహిష్కరించిన సందర్భాలను బీఆర్ఎస్ గుర్తుచేస్తోంది. అప్పుడు ప్రజాక్షేత్రంలో తేల్చుకుని తిరిగి అధికారంలోకి వచ్చినట్లే, కేసీఆర్ కూడా ప్రజల వద్దకే వెళ్తారని స్పష్టం చేస్తోంది.ఈ వివాదం వెనుక ఉభయపక్షాల వ్యూహాత్మక రాజకీయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కేసీఆర్‌ను సభకు రప్పించడం ద్వారా ఆయన వైఫల్యాలను, గత పదేళ్ల పాలనను నేరుగా ఎండగట్టవచ్చని కాంగ్రెస్ భావిస్తోంది. ఒకవేళ ఆయన రాకపోతే పారిపోయారన్న ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ఎస్‌ను నైతికంగా బలహీనపరచాలని అధికార పార్టీ చూస్తోంది. గజ్వేల్‌లో ఉపఎన్నిక వస్తే కేసీఆర్‌ను రాజకీయంగా మరింత దెబ్బతీయవచ్చనే ఆలోచన కూడా కాంగ్రెస్ వ్యూహాల్లో భాగంగా కనిపిస్తోంది.మరోవైపు బీఆర్ఎస్, కేసీఆర్ భద్రత, కాంగ్రెస్ నేతల అనుచిత వ్యాఖ్యలను ప్రజల్లో ప్రధాన చర్చనీయాంశంగా మార్చాలని యోచిస్తోంది. సభకు వెళ్లకపోవడాన్ని ప్రజా ఆత్మగౌరవ పోరాటంగా చిత్రీకరిస్తూ తెలంగాణ సెంటిమెంట్‌ను మళ్లీ రగిల్చే ప్రయత్నం చేస్తోంది. కాంగ్రెస్ రాజీనామా డిమాండ్ ద్వారా తమ అధినేతను వేధిస్తోందన్న భావనను కేడర్‌లోకి బలంగా తీసుకెళ్లి, సానుభూతి కూడగట్టడమే లక్ష్యంగా గులాబీ దళం పావులు కదుపుతోంది.మొత్తంగా కేసీఆర్ అసెంబ్లీ హాజరు, రాజీనామా వ్యవహారం కేవలం ఒక నియమ నిబంధనల అంశం మాత్రమే కాదు. ఇది రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో పైచేయి సాధించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య జరుగుతున్న హైవోల్టేజ్ మైండ్ గేమ్‌గా మారింది.

## సబ్సిడీ పైన ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు పంపిణీ

**రైతు సేవా కేంద్రం పరిధిలో సబ్సిడీ విత్తనాలు పొందవచ్చు**

**- ఏవో అమర్ నాథ్ రెడ్డి**



**దువ్వూరు,సెప్టెంబర్08 ( ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని పెద్ద జొన్నవరం గ్రామంలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా ప్రత్యామ్నాయ పంటలు సాగుచేసుకునుటకై కేసి కెనాల్ ఆయకట్టు మరియు మెట్ట భూముల్లో మినుములు మరియు ఉలవలు సబ్సిడీ పైన పంపిణీ చేసుకొనుటకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది హైబ్రిడ్ జొన్న విత్తనాలు కూడా ప్రభుత్వ ప్రతిపాదనలో ఉందని అనుమతి వచ్చిన వెంటనే పంపిణీ చేస్తామని తెలియజేశారు.కావున రైతులు తమ రైతు సేవా కేంద్రం పరిధిలోకి వెళ్లి సబ్సిడీ విత్తనాలు పొందవచ్చని.ప్రస్తుత తీవ్ర వర్షాభావ పరిస్థితిలో బోర్ల కింద వరి సాగు చేయరాదని రైతులకు విజ్ఞప్తి చేస్తున్నామని.ప్రతి రైతు 11 అంకెల విశిష్ట సంఖ్య కలిగి ఉండవలెనని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు గుర్తించాలంటే తప్పకుండా ఈ రైతు విశిష్ట సంఖ్య ఉండాలని తెలియజేశారు ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలను పంట నమోదు అనగా ఈ క్రాప్ బుకింగ్ లో నమోదు చేసుకోవాల్సిందిగా రైతులందరికీ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామ వ్యవసాయ సహాయకుడు మనోజ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ప్రాంతాలను సందర్శించిన అధికారులు



**దువ్వూరు,సెప్టెంబర్08 ( ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని తెలుగు రిజర్వాయర్, కేసి కెనాల్ గణేష్ నిమజ్జన ప్రాంతాలను మంగళవారం మండల అధికారులు సందర్శించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్‌లను నిమజ్జనం చేయనున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టకు స్థానిక పోలీస్, రెవెన్యూ, విద్యుత్ శాఖల అధికారులు సందర్శించారు.నిమజ్జన ప్రదేశంలో లైట్లు, ర్యాంపులు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తగు ఏర్పాట్లు కోసం సందర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నాగ స్వరూప్, దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు,ఏఎస్ఐ వెంకట సుబ్బయ్య,వీఆర్వో బాష, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఎచ్చెర్లకు టిడిపి ఇంచార్జి శ్యామ్ రాక

**- టిడిపి నియోజకవర్గ ఇంచార్జిగా నియామకం తర్వాత నియోజకవర్గానికి చేరుకోనున్న శ్యామలరావు**

**- పార్టీ కేడర్ కదలి రావాలి**

**- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**- మండల నాయకులు పిలుపు**



**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జిగా లంక శ్యామల రావు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో నియామకం అనంతరం నియోజకవర్గానికి రానున్న లంక శ్యామలరావు కు ఘనంగా స్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం అయ్యారు. భోగాపురం విమానాశ్రయం చేరుకున్నాక అక్కడి నుండి మధ్యాహ్నం 3 గంటలకు పైడి భీమవరం రానున్న శ్యాం ను పైడి భీమవరం ముఖ ద్వారం వద్ద నుండి ఎచ్చెర్ల వెంకటేశ్వర స్వామి గుడి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నామని మండల పార్టీ నాయకులు తెలిపారు. వివిధ హోదాల్లో గల నాయకులు , కార్యకర్తలు , కేడర్ నాయకులు , నాలుగు మండలాలకు చెందిన కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి బైక్ ర్యాలీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం

బంజారాహిల్స్ లోని కళింగ కల్చరల్ సెంటర్ లో ఏర్పాటైన జాతీయ చేనేత, పట్టు వస్త్రప్రదర్శనను నగర సామాజికవేత్త సుషిల బొకాడియ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇక్కడి హాల్లో ఉన్న చేనేతకారులు వస్త్ర ఉత్పత్తులను తిలకిస్తూ, చేనేతకారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసు కున్నారు. నిర్వాహకులు జయేషుప్తా మాట్లాడుతూ..ఈ ప్రదర్శన దేశంలోని 14 రాష్ట్రాల నుంచి చేనేతకారులు, చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 74 వేల రకాల వస్త్రోత్పత్తులను అందుబాటులో ఉంచారన్నారు. ఈ నెల 13వ తేదీ వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందన్నారు.

## అంబేద్కర్ నగర్‌లో బీఆర్ఎస్ ముగింపు కార్యక్రమం

బి ర్ ఎస్ ఆఫీస్థానం ఇచ్చిన పిలుపు మేరకు ఎల్లారెడ్డి నగర్ డివిజన్ లోని అంబేద్కర్ నగర్ లొ ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగిందిమాజీ శాసనసభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ దేదీప్యా రావు సమారభేరి కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన 22జీ ఉనీ ను వెంటనే రద్దు చేయాలనీ. గత 7 రోజులుగా డివిజన్ లోని వివిధ బస్తిలలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.22o ఉనీ కు వ్యతిరేకం గా నిరసన కార్యక్రమం చేపట్టిన రిజిస్ట్రేషన్ లు ఆగిపోవడం వలన పేదలు ఎంతో నష్ట పోటీన్నారు. అభివృద్ధి కుంటూ పడుతుంది. వెంటనే ఉనీ ను రద్దు చేయక పోతే మా పోరాటం ఇంకా ఉధృతం చేస్తామని, పేదలకు న్యాయం జరిగే వరకు తాము పోరాటం చేస్తామని అన్నారు. నిన్న అసెంబ్లీ వద్ద ఎతీబ నాయకులపై జరిగిన దాడిని తీవ్రంగ ఖండిస్తున్నాము. ప్రతి పక్షాలు అడిగే ప్రశ్నలకు జవాబులు ప్రభుత్వం దగ్గర లేక పోవడం వల్ల ఇదంతా నాటకం అదిస్తున్న ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమం లో స్థానిక ఎతీబ నాయకులు విజయ్ మరియు సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాలుగోన్నారు.

## బిజినెస్

### రేపే యాపిల్ ఈవెంట్..
### ఫోల్డబుల్ ఐఫోన్, ఐఫోన్ 18 ప్రో విడుదల



యాపిల్ బ్రాండ్ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న యాపిల్ ఈవెంట్ సెప్టెంబర్ 9, బుధవారం జరగనుంది. అమెరికా (క్యాలిఫోర్నియా)లోని యాపిల్ పార్క్‌లో ఈవెంట్ జరగనుంది. యాపిల్ మోస్ట్ అవైటెడ్ ఫోల్డబుల్ ఫోన్ ఈ ఈవెంట్‌లోనే రిలీజ్ కానుంది. ఇప్పటికే సాంసంగ్, మోటా వంటి అనేక సంస్థలు ఫోల్డబుల్ ఫోన్లు రిలీజ్ చేశాయి. కానీ, టాప్ బ్రాండ్ యాపిల్ మాత్రం తన ఫోల్డబుల్ తీసుకురావడానికి ఇంతకాలం పట్టింది. దీంతో బుధవారం రిలీజ్ కానున్న యాపిల్ ఫోన్ ఎలా ఉంటుందా అనే అంచనాలు పెరిగిపోతున్నాయి. ఫోల్డబుల్ ఫోన్‌తోపాటు ఐఫోన్ 18ప్రో, ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్ ఫోన్లు కూడా బుధవారమే విడుదల కానున్నాయి. వీటితోపాటు యాపిల్ వాచ్ కూడా రిలీజవనుంది. యాపిల్ వాచ్ 12 పేరుతో ఈ స్మార్ట్‌వాచ్ రిలీజ్ కానుంది. అలాగే, ఎయిర్‌పాడ్స్ వెర్షన్ 5 కూడా రిలీజయ్యే ఛాన్స్ ఉంది. అయితే, వీటి విడుదలపై అధికారిక ప్రకటన మాత్రం లేదు. ఈవెంట్ తర్వాతే రిలీజవుతున్న డివైజెస్‌పై క్లారిటీ వస్తుంది. అందుకే, యాపిల్ లవర్స్ దీనికోసం ఎదురు చూస్తున్నారు. ఈ ఈవెంట్‌లో యాపిల్ నూతన సీఈవో జాన్ టెర్నస్ హాజరుకానున్నారు. ఆయన ఈవెంట్‌లో పాల్గొనడం ఇదే తొలిసారి. ప్రస్తుతం చిప్స్ ధరలు పెరిగిన నేపథ్యంలో ఈ ఫోన్లు, ఇతర డివైజెస్ రేట్లు అధికంగానే ఉండే ఛాన్స్ ఉంది. ఈ ఈవెంట్‌కు యాపిల్ మాజీ సీఈవో టిమ్ కుక్ కూడా హాజరయ్యే అవకాశాలున్నాయి. ఆయన ఈ నెల 1న సీఈవో నుంచి ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా మారిన సంగతి తెలిసిందే. దీంతో ఇద్దరిలో ఎవరు కొత్త ఫోన్స్ లాంచ్ చేస్తారో అనే ఉత్కంఠ నెలకొంది.

### కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్‌కు
### అదానీ, ఎన్‌టీపీసీ నుంచి దరఖాస్తులు

**ఇంటర్నెట్ డెస్క్:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్‌కు ఆదరణ లభించింది రూ.37,500 కోట్ల ప్రోత్సాహక ప్రాజెక్టుకు అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఎన్టీపీసీ తాల్చేర్ ఫెర్టిలైజర్స్ వంటి సంస్థలు దరఖాస్తు సమర్పించాయి. యూరియా తయారీ కోసం అదానీ ఎంటర్‌ప్రైజెస్ మూడు ప్రతిపాదనలు చేసినట్లు కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. మొత్తం 7 దరఖాస్తులు రాగా.. అందులో యూరియా ప్రాజెక్టుకు అదానీ గ్రూపు దరఖాస్తు చేసుకున్నట్లు కేంద్రం తెలిపింది. సింథటిక్ నేచరల్ గ్యాస్‌కు–ఎన్‌టీపీసీ, సింథసిస్ గ్యాస్‌కు శ్యామ్ సెల్ ఒ పవర్ వంటి కంపెనీలు దరఖాస్తులు సమర్పించాయి. మొదటి దరఖాస్తుల విండో సెప్టెంబర్ 7న ముగియగా.. సెప్టెంబర్ 8 నుంచి రెండో దశ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఇంధన అవసరాలకు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకునేందుకు, దేశీయ బొగ్గు నిల్వలను సమర్థవంతంగా వినియోగించాలని కోల్ గ్యాసిఫికేషన్ ప్రక్రియకు కేంద్రం సంకల్పించింది. రూ.37,500 కోట్ల ప్రోత్సాహక పథకానికి మే నెలలో ప్రధాని మోదీ నేతృత్వంలోని క్యాబినెట్ ఆమోద ముద్ర వేసిన విషయం తెలిసిందే.

# రిలయన్స్ భారీ ప్లాన్..
## మూడేళ్ల తర్వాత బాండ్ మార్కెట్‌లోకి!




ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ దాదాపు మూడేళ్ల తర్వాత.. మళ్లీ ఇండియా రూపీ బాండ్ మార్కెట్‌లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగానే.. కంపెనీ భారీ మొత్తంలో నిధులను సమీకరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఈ బాండ్ ఇష్యూ పూర్తయితే, 2023 నవంబర్ తర్వాత ఒక రేటెడ్ కంపెనీ చేపట్టే అతిపెద్ద సింగిల్-ట్రాంచ్ ఫండ్ రైజింగ్‌గా నిలిచే అవకాశం ఉంది.

**రూ.12,500 కోట్ల సమీకరణ**

రిలయన్స్ ఇండస్ట్రీస్ సుమారు రూ.12,500 కోట్లను సమీకరించాలని చూస్తోంది. ఇందుకోసం ఐదేళ్ల కాలపరిమితి ఉన్న బాండ్లను జారీ చేయనుంది. ఈ బాండ్లపై ఏడాదికి 7.47 శాతం వడ్డీ చెల్లించే అవకాశం ఉంది. ఇన్వెస్టర్ల నుంచి బిడ్లను సెప్టెంబర్ 18తో ముగిసే వారంలో ఆహ్వానించే అవకాశం ఉందని సమాచారం.

**2023 తర్వాత తొలిసారి**

రిలయన్స్ ఇండస్ట్రీస్ చివరిసారిగా 2023 నవంబర్‌లో దేశీయ రూపాయి బాండ్ మార్కెట్ ద్వారా నిధులు సమీకరించింది. అప్పుడు కంపెనీ ఏకంగా రూ.20,000 కోట్లను సమీకరించింది. దీంతో ఇది భారతదేశంలో నాన్-ఫైనాన్షియల్ కంపెనీ చేపట్టిన అతిపెద్ద లోకల్ కరెన్సీ డెట్ ఇష్యూగా నిలిచింది. ఇప్పుడు మరోసారి భారీ మొత్తంలో నిధులు సమీకరించేందుకు రిలయన్స్ సిద్ధమవుతుండటం మార్కెట్‌లో ఆసక్తిని పెంచుతోంది.

**రూపాయి బాండ్ల వైపు ఎందుకు?**

ప్రస్తుతం భారత్‌లో ఐదేళ్ల వరకు ఉన్న బాండ్లపై వడ్డీ రేట్లు గణనీయంగా తగ్గాయి. దీంతో డాలర్లలో రుణాలు తీసుకోవడం కంటే రూపాయిల్లో బాండ్లు జారీ చేసి నిధులు సమీకరించడం కంపెనీలకు చౌకగా మారింది. జూన్ ప్రారంభం నుంచి ఐదేళ్ల ప్రభుత్వ బాండ్ రాబడి దాదాపు 33 బేసిస్ పాయింట్లు తగ్గింది. దీనికి ప్రధాన కారణాల్లో ఒకటి దేశంలోకి వచ్చిన భారీ డాలర్ ప్రవాహాలు. అదే సమయంలో అమెరికా ట్రెజరీ బాండ్లపై వడ్డీ రేట్లు పెరగడంతో డాలర్లలో రుణాలు తీసుకోవడం భారతీయ కంపెనీలకు మరింత ఖరీదుగా మారింది. ఈ పరిస్థితి కూడా రిలయన్స్ వంటి సంస్థలను దేశీయ బాండ్ మార్కెట్ వైపు ఆకర్షిస్తోంది.

**10 ఏళ్ల బాండ్స్**

ఈ బాండ్ ఇష్యూకు కొన్ని పెద్ద ప్రైవేట్ బ్యాంకులు అరేంజర్లుగా వ్యవహరించనున్నాయి. అంతేకాకుండా.. ఈ బాండ్లలో కొంత భాగాన్ని ఆ బ్యాంకులే కొనుగోలు చేసే అవకాశం కూడా ఉందని సమాచారం. ఐదేళ్ల బాండ్లతో పాటు 10 ఏళ్ల కాలపరిమితి ఉన్న బాండ్లను కూడా జారీ చేయాలా అనే విషయంపై రిలయన్స్ ఆలోచిస్తోంది. ఇందుకోసం బ్యాంకర్లు, ఇన్వెస్టర్లతో కంపెనీ చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

## ఈవీ అమ్మకాల జోరు.. 2.98 లక్షల యూనిట్లు విక్రయం



ఇంటర్నెట్ డెస్క్: దేశంలో ఎలక్ట్రిక్ వాహన విక్రయాల జోరు పెరిగింది ఆగస్టులో మొత్తం 2.98 లక్షల ఈవీలు అమ్ముడయ్యాయి. గతేడాదితో పోలిస్తే 52.9 శాతం వృద్ధి నమోదు చేశాయి. మొత్తంగా మార్కెట్ వాటా 9.5 శాతం నుంచి 12.3 శాతానికి పెరిగిందని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ (ఫాడా) వెల్లడించింది.

ఎలక్ట్రిక్ టూవీలర్ సెగ్మెంట్‌లో 1,83,204 వాహనాలు విక్రయమయ్యాయి. గతేడాది నమోదైన 1,09,673 యూనిట్లతో పోలిస్తే 67.05 శాతం పెరిగాయి. కానీ జులైతో పోలిస్తే 10.37 శాతం తగ్గుముఖం పట్టాయి.

ఎలక్ట్రిక్ ప్యాసింజర్ రిటెయిల్ వాహనాలు గతేడాదితో పోలిస్తే 51.89 శాతం వృద్ధితో 30,696 యూనిట్లు సేల్ అయ్యాయి. జులైతో పోలిస్తే 6.78 శాతం తగ్గాయి.

త్రీ వీలర్ సెగ్మెంట్‌లో రిటైల్ విక్రయాలు 79,846 యూనిట్లకు చేరాయి. గతేడాదితో పోలిస్తే 25.28శాతం వృద్ధి చెందగా, జులైతో పోలిస్తే 8.28 శాతం తక్కువ.

ఎలక్ట్రిక్ కమర్షియల్ వాహనాల రిటైల్ విక్రయాలు దాదాపు మూడింతలు అయ్యాయి. గతేడాదితో పోలిస్తే 188.3 శాతం వృద్ధితో 4,702 యూనిట్లు అమ్ముడయ్యాయి. జులైతో పోలిస్తే 32.23 శాతం పెరుగుదల సాధించింది.

# తిలక్ అజేయ అర్ధశతకం..
# ఫైనల్లో ఎదురీదుతున్న సౌత్..!



దులీప్ ట్రోఫీ ఫైనల్లో ఈస్ట్ జోన్ పట్టుబిగించగా.. సౌత్ జోన్ ఎదురీదుతోంది. చిదంబరం స్టేడియంలో ఈస్ట్ బౌలర్ల ధాటికి ఓపెనర్లు తేలిపోగా దేవ్‌దత్ పడిక్కల్(62) అర్ధ శతకంతో మెరిశాడు. మహమ్మద్ షమీ(2-17), ముకేశ్ కుమార్(2-36)లు ఆరంభంలోనే దెబ్బకొట్టినా.. పడిక్కల్, కెప్టెన్ తిలక్ వర్మ(56 నాటౌట్) నిలబడడంతో ఈస్ట్ కాస్త కోలుకుంది. మూడో రోజు ఆట ముగిసే సరికి ఆరు వికెట్లు కోల్పోయిన సౌత్ 466 పరుగులు వెనకబడి ఉంది. ఈస్ట్ జోన్‌తో జరుగుతున్న దులీప్ ట్రోఫీ ఫైనల్లో సౌత్ జోన్ తడబడుతోంది. చిదంబరం స్టేడియంలో ఇషాన్ కిషన్(270) రికార్డు డబుల్ సెంచరీతో భారీ స్కోరందించగా.. ఈస్ట్ బౌలర్లు ముకేశ్ కుమార్(2-36), మహమ్మద్ షమీ(2-17)లు ఆదిలోనే సౌత్‌ను తీసి దెబ్బతీశారు. మూడో రోజు తొలి సెషన్‌లోనే రికీ భుయి(1)ని ముకేశ్ పెవిలియన్ పంపగా.. మరో ఓపెనర్ నారాయణ్ జగదీశన్(32)ను శిఖర్ మోహన్ ఔట్ చేశాడు. అంతే.. 70 పరుగులకే రెండు వికెట్లు పడ్డాయి. ఓపెనర్లు విఫలమైనా దేవదత్ పడిక్కల్ (62) అర్ధ శతకంతో మెరిశాడు.

**తిలక్ నిలబడ్డాడు..**

శ్రీలంక పర్యటనలో సెంచరీలతో చెలరేగిన ఈ లెఫ్ట్ హ్యాండర్ ఈస్ట్ బౌలర్లను ధీటుగా ఎదుర్కొని స్కోర్ బోర్డును నడిపించాడు. అయితే.. అతడిని ముకేశ్ వెనక్కి పంపి రెండో వికెట్ సాధించాడు. ఆపై షేక్ రషీద్(27), స్మరణ్ రవిచంద్రన్(23)లను షమీ బోల్తా కొట్టించాడు. అంతే.. 174కే ఈస్ట్ సగం వికెట్లు కోల్పోయింది. ఆ దశలో కెప్టెన్ తిలక్ వర్మ(56 నాటౌట్), శ్రేయాస్ గోపాల్(26)లు కీలక భాగస్వామ్యంతో ఆదుకున్నారు. టీ సెషన్‌లో నింపాదిగా ఆడిన వీరు ఆరో వికెట్‌కు 70కి పైగా రన్స్ జోడించారు. అయితే.. గోపాల్‌ను ఖరేషి ఔట్ చేసి సౌత్‌కు షాకిచ్చాడు. అయినా సరే తిలక్ మరో వికెట్ పడకుండా ఆచితూచి ఆడాడు. దాంతో, మూడో రోజు ఆట ముగిసే సరికి సౌత్ ఆరు వికెట్ల నష్టానికి 242 పరుగులు చేసింది. ఇంకా తొలి ఇన్నింగ్స్‌లో 466 పరుగులు వెనకబడి ఉంది. మరొక్క రోజే ఆట మిగిలి ఉండడంతో ఈస్ట్ జోన్ టైటిల్‌ను ముద్దాడడం లాంఛనమే.

### కాషాయం కథ ముగిసె..
### ఆసియాడ్‌లో నీలం జెర్సీతో టీమిండియా..!



భారత హాకీ జట్టు జెర్సీ రంగు మార్పుపై దుమారం రేపిన విషయం తెలిసిందే. ఎఫ్ఐహెచ్ హాకీ వరల్డ్‌కప్ ముందు నీలం రంగు స్థానంలో కాషాయంను ప్రవేశపెట్టడంపై విమర్శలు రాగా.. ఆ టోర్నీలో అదే జెర్సీతో ఆడిన టీమిండియా నిరాశపరిచింది. దాంతో.. రాబోయే టోర్నమెంట్లలో మునపటి బ్లూ కలర్‌నే కొనసాగించాలని భారత జట్టు నిర్ణయించుకుందని సమాచారం. త్వరలో జరుగనున్న 20వ ఆసియా క్రీడల్లో హర్మన్‌ప్రీత్ సింగ్, సలీమా టెటె సారథ్యంలోని జట్లు తమకు అచ్చొచ్చిన నీలంతోనే బరిలోకి దిగనుందని హాకీ ఇండియా వర్గాలు చెబుతున్నాయి. భారత హాకీలో కాషాయం కథ ముగిసింది. ఆగస్టులో జరిగిన ఎఫ్ఐహెచ్ పురుషుల, మహిళల హాకీ వరల్డ్‌కప్‌లో ఆరెంజ్ జెర్సీతో ఆడిన టీమిండియా.. ఈసారి సంప్రదాయ నీలం రంగుకే ఓటేయనుంది. జపాన్ ఆతిథ్యమిస్తున్న ఆసియా క్రీడల్లో నీలం రంగు జెర్సీతోనే భారత పురుషుల, మహిళల జట్లు బరిలోకి దిగనున్నాయని సమాచారం. ఈ మెగా ఈవెంట్‌లో తొలి ప్రధాన్య కిట్ రంగుగా నీలం ఉండనుందని హాకీ ఇండియా తెలిపింది. 'ఆసియా క్రీడల్లో భారత హాకీ జట్ల తొలి ప్రధాన్య కిట్‌గా దేన్ని ఎంచుకుంటారు? అని భారత ఒలిపింక్ సంఘం అడిగింది. అందుకు.. మేము నీలం అని చెప్పాం. రెండో ప్రధాన్య రంగుగా కాషాయాన్ని ఎంచుకున్నాం' అని స్పోర్ట్స్ స్టార్‌తో హాకీ ఇండియా మీడియా ప్రతినిధి శేఖర్ మనోహరన్ వెల్లడించాడు. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి ఆసియా క్రీడలు మొదలవ్వనున్నాయి. అక్టోబర్ 2న మహిళల హాకీ ఫైనల్, అక్టోబర్ 3న పురుషుల హాకీ ఫైనల్ మ్యాచ్‌లు నిర్వహించనున్నారు.

## స్పోర్ట్స్

### అఫ్గనిస్థాన్‌తో టీ20లకు సుందర్ ఫిట్..
### బుమ్రాపై నిర్ణయం ఆరోజే..!



శ్రీలంక పర్యటనకు దూరమైన భారత క్రికెటర్ వాషింగ్టన్ సుందర్ ఫిట్‌నెస్ సాధించాడు. స్వదేశంలో అఫ్గనిస్థాన్‌తో జరుగనున్న టీ20 సిరీస్‌కు ఎంపికైన ఈ స్పిన్ ఆల్‌రౌండర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫిట్‌నెస్ నిరూపించుకున్నాడు. దాంతో.. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో సుందర్ ఆడడం ఖాయమైంది. మరో నాలుగు రోజుల్లో తొలి మ్యాచ్ ఉన్నందున ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. ఈ స్పీడ్‌స్టర్ ఫిట్‌నెస్‌పై సెప్టెంబర్ 9వ తేదీ బుధవారం నాడు నిర్ణయం వెలువడనుంది. అఫ్గనిస్థాన్‌తో టీ20 సిరీస్‌కు మరో నాలుగు రోజులే ఉంది. స్వదేశంలో జరుగుతున్న ఈ సిరీస్‌కు ఎంపికైన ఆటగాళ్ల ఫిట్‌నెస్ కోసం నిరీక్షిస్తున్న భారత జట్టుకు గుడ్‌న్యూస్. స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ ఫిట్‌నెస్ నిరూపించుకున్నాడు. గాయంతో శ్రీలంక పర్యటనకు దూరమైన సుందర్ బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో నిర్వహించిన ఫిట్‌నెస్ పరీక్షలో గట్టెక్కాడు. అయితే.. ఇప్పటికీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లోనే ఉన్న జస్ప్రీత్ బుమ్రా, పేస్ ఆల్‌రౌండర్లు హర్షిత్ రానా, నితీశ్ కుమార్ రెడ్డిల ఫిట్‌నెస్‌పై స్పష్టత రాలేదు. ఈ ముగ్గురు ఫిట్‌గా ఉన్నారా? లేదా? అనే విషయంపై సెప్టెంబర్ 9న బీసీసీఐ ప్రకటన చేయనుంది. సెప్టెంబర్ 13వ తేదీన కాబూల్‌లో తొలి టీ20తో సిరీస్ మొదలవ్వనుంది. భారత స్క్వాడ్: శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, సంజూ శాంసన్(వికెట్ కీపర్), ఇషాన్ కిషన్(వికెట్ కీపర్), తిలక్ వర్మ(వైస్ కెప్టెన్), శివం దూబే, నితీశ్ రెడ్డి, అక్షర్ పటేల్, సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, బుమ్రా, అర్ష్‌దీప్, హర్షిత్ రానా.



## బ్రిటిష్ కాలం నాటి సాహస యాత్ర విజయ్ దేవరకొండ ‘రణబాలి’ టీజర్ అప్‌డేట్!

రౌడీ హీరో విజయ్ దేవరకొండ, ట్యాలెంటెడ్ డైరెక్టర్ రాహుల్ సంకృత్యాన్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ డ్రామా ‘రణబాలి’ సినిమాకు సంబంధించి మేకర్స్ ఒక క్రేజీ అప్‌డేట్‌ను ప్రకటించారు. సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చేలా రూపొందించిన ఈ చిత్ర టీజర్‌ను సెప్టెంబర్ 9వ తేదీ సాయంత్రం 4:05 నిమిషాలకు విడుదల చేయబోతున్నట్లు చిత్ర యూనిట్ సోషల్ మీడియా ద్వారా అధికారికంగా వెల్లడించింది. ది లెజెండ్ ఆఫ్ ది కర్సడ్ ల్యాండ్ రైజెస్ అనే క్యాప్షన్‌తో వస్తున్న ఈ అప్‌డేట్ ప్రస్తుతం నెట్టింట విశేషంగా వైరల్ అవుతోంది. 1854 నుంచి 1878 మధ్య బ్రిటిష్ కాలం నాటి వాస్తవిక చారిత్రక సంఘటనలు, అణచివేతకు వ్యతిరేకంగా సాగే పోరాటం నేపథ్యంలో ఈ సినిమాను అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. ఈ పాన్-ఇండియా చిత్రంలో విజయ్ దేవరకొండ సరసన రష్మిక మందన్న నటిస్తుండగా, ప్రముఖ హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి టి-సిరీస్ సమర్పిస్తుండగా, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్స్ అజయ్-అతుల్ అద్భుతమైన సంగీతం అందిస్తున్నారు. ఈ భారీ పీరియడ్ డ్రామాను దసరా కానుకగా అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ఖరారు చేశారు.

## చిరంజీవి ‘కాకా’లో అనస్వర రాజన్.. ఎంబీబీఎస్ స్టూడెంట్‌గా ఫస్ట్ లుక్ అదిరింది!



మలయాళం ఇండస్ట్రీలో తనదైన నటనతో గుర్తింపు తెచ్చుకున్న యువ కథానాయిక అనస్వర రాజన్ ఇప్పుడు తెలుగులో వరుస అవకాశాలతో బిజీగా మారుతోంది. ఇప్పటికే తెలుగు ప్రేక్షకులకు దగ్గరవుతున్న ఈ మలయాళీ బ్యూటీ.. తాజాగా మరో తెలుగు సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో టాలీవుడ్‌లో ఆమె జోరు మరింత పెరిగినట్లు కనిపిస్తోంది.ప్రస్తుతం అనస్వర రాజన్ చేతిలో ఉన్న ప్రాజెక్టుల్లో ‘కాకా’ మాత్రం ఆమె కెరీర్‌లోనే అత్యంత కీలకమైన చిత్రంగా నిలవనుంది. మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ఈ భారీ సినిమాలో అనస్వర ఓ కీలకమైన పాత్రలో కనిపించనుంది. ఈ సినిమాలో ఆమె పోషిస్తున్న పాత్రపై ఇప్పటికే ఆసక్తి నెలకొనగా.. తాజాగా ఆమె పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ మరింత క్యూరియాసిటీని పెంచింది. అనస్వర రాజన్ పుట్టినరోజు సందర్భంగా ‘కాకా’ చిత్రబృందం ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఇందులో అనస్వరను ఎంబీబీఎస్ విద్యార్థిని అమ్ములుగా పరిచయం చేశారు. చాలా సహజమైన, హోమ్లీ లుక్‌లో కనిపిస్తున్న ఆమె ఫస్ట్ లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. సాధారణ గ్లామర్ లుక్‌కు భిన్నంగా.. ఓ మెడికల్ స్టూడెంట్‌గా అనస్వరను చూపించడం ప్రత్యేకంగా నిలిచింది. ఆమె పాత్ర సినిమాకు కథాపరంగా ఎంత ముఖ్యమో పోస్టర్‌లోనే హింట్ ఇచ్చినట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా అనస్వర వెనుక భాగంలో నీడలా కనిపిస్తున్న చిరంజీవి పాత్ర.. ఈ సినిమాలో వీరిద్దరి మధ్య ఉన్న బంధంపై ఆసక్తిని పెంచుతోంది.‘కాకా’ సినిమాలో అనస్వర రాజన్ చిరంజీవి కూతురు ‘అమ్ములు’ పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. తండ్రి-కూతుళ్ల అనుబంధం సినిమాకు కీలకమైన ఎమోషనల్ పాయింట్‌గా ఉండే అవకాశం ఉందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

## యష్ ‘టాక్సిక్’కు ఓటీటీ షాక్.. రూ.150 కోట్ల ఆఫర్ నుంచి రూ.30 కోట్లకు పడిపోయిందా?



కన్నడ రాకింగ్ స్టార్ యష్ హీరోగా తెరకెక్కిన పాన్ ఇండియా మూవీ ‘టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్’ భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ‘కేజీఎఫ్ 2’ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత యష్ నటించిన సినిమా కావడంతో ఈ మూవీపై దేశవ్యాప్తంగా భారీ హైప్ ఏర్పడింది. అయితే థియేటర్లలో మాత్రం సినిమా ఆశించిన స్థాయిలో వసూళ్లు సాధించలేకపోయిందనే టాక్ వచ్చింది. ఇప్పుడు అదే ప్రభావం ‘టాక్సిక్’ డిజిటల్ రైట్స్‌పై పడినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. విడుదలకు ముందు భారీ మొత్తంలో ఓటీటీ సంస్థలు ఆఫర్లు ఇచ్చినప్పటికీ.. సినిమా ఫలితం తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయిందనే వార్తలు వినిపిస్తున్నాయి. ‘టాక్సిక్’పై విడుదలకు ముందు ఉన్న క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ఓ ప్రముఖ ఓటీటీ సంస్థ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కుల కోసం సుమారు రూ.150 కోట్ల ఆఫర్ చేసినట్లు సమాచారం. యష్ క్రేజ్‌తో పాటు సినిమాకు ఉన్న భారీ బజ్, టీజర్‌లో కనిపించిన బోల్డ్ కంటెంట్, స్టార్ హీరోయిన్ల గ్లామర్ వంటి అంశాలు ఈ ఆఫర్‌కు కారణమని అప్పట్లో ప్రచారం జరిగింది. అయితే ఆ సమయంలో ఈ ఆఫర్‌ను మేకర్స్ తిరస్కరించినట్లు తెలుస్తోంది. థియేటర్లలో సినిమా భారీ విజయం సాధిస్తే డిజిటల్ రైట్స్ విలువ మరింత పెరిగి రూ.200 కోట్ల వరకు వెళ్లే అవకాశం ఉందని భావించినట్లు టాక్. కానీ బాక్సాఫీస్ ఫలితం అంచనాలకు భిన్నంగా రావడంతో ఇప్పుడు లెక్కలు పూర్తిగా మారిపోయినట్లు తెలుస్తోంది. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం ‘టాక్సిక్’ డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్ కోసం జీ5 సుమారు రూ.30 కోట్ల ఆఫర్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. విడుదలకు ముందు వచ్చిన రూ.150 కోట్ల ఆఫర్‌తో పోలిస్తే ఇది చాలా తక్కువ మొత్తం. అంటే సినిమా విడుదలకు ముందు ఉన్న అంచనాలు, విడుదల తర్వాత వచ్చిన ఫలితం ఓటీటీ మార్కెట్‌పై ఎంత ప్రభావం చూపించాయో ఈ సంఖ్యలు చెబుతున్నాయని ట్రేడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే రూ.150 కోట్ల ఆఫర్, రూ.30 కోట్ల ప్రస్తుత ఆఫర్‌కు సంబంధించిన వివరాలపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అందువల్ల ఇవి ప్రస్తుతం మీడియా, ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారంగానే చూడాల్సి ఉంటుంది. పాన్ ఇండియా సినిమాలకు థియేట్రికల్, ఓటీటీతో పాటు శాటిలైట్ రైట్స్ కూడా కీలక ఆదాయ వనరుగా ఉంటాయి. అయితే ‘టాక్సిక్’ విషయంలో ‘ూా’ సర్టిఫికెట్ కంటెంట్ కారణంగా టెలివిజన్ ప్రసారానికి కొన్ని సమస్యలు ఎదురవుతున్నట్లు సమాచారం. టీవీలో ప్రసారం చేయాలంటే సినిమాలోని కొన్ని సన్నివేశాలను తొలగించి లేదా మార్చి కొత్త వెర్షన్‌ను సిద్ధం చేయాల్సి ఉంటుందని తెలుస్తోంది. అందుకే శాటిలైట్ హక్కుల కోసం ప్రత్యేకంగా ఎడిట్ చేసిన వెర్షన్‌ను రూపొందించే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అలాగే ఓటీటీ కోసం కూడా అవసరానికి అనుగుణంగా మరో వెర్షన్ సిద్ధం చేయాలనే ఆలోచన ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది.




## సెన్సార్ పూర్తి చేసుకున్న సుమంత్ ‘మహేంద్రగిరి వారాహి’.!

వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరించే హీరో సుమంత్ నటిస్తున్న తాజా చిత్రం ‘మహేంద్రగిరి వారాహి’ సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి ‘ఖ/ూా’ సర్టిఫికెట్‌ను జారీ చేసింది. ఈ చిత్రంలో సుమంత్ సరసన మీనాక్షి గోస్వామి, ఐశ్వర్య రాజేష్ మరియు మాళవికా నాయర్ నటిస్తుండగా, వెన్నెల కిషోర్ కీలక పాత్రలో కనిపించనున్నారు. అప్పా రూబెన్స్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను రాగమయూరి ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు బ్రిడ్జ్ ఫిలిప్స్ బ్యానర్లపై మధు కాలిపు నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 11, 2026న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,